ఆంధ్ర సచిత్ర వారపత్రిక



22-8-80


అమ్మా, మనబీరువాలలో కూడా ఓడోనిల్ ఎందుకు పెడుతున్నాం?
ఎందుకంటే ఓడోనిల్ పురుగుల్ని, బొద్దింకల్ని తరిమివేస్తుంది, పురుగులు కొట్టెయ్యకుండా బట్టల్ని తాజాగా, సువాసన చిందేలా చేస్తుంది.
జాగ్రత్త—
నకిలీవి
వస్తున్నాయి
odonil lavender
ODONIL
AIR PURIFIER
& ANTI-MOTH
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి
అధునాతన సాధనాలు
BALSARA బల్సారా అండ్ కంపెని (ప్రై.) లి.
43, నరీన్‌దాస్ మాస్టర్ రోడ్, ఫోర్ట్, బొంబాయి—400 023.
• కలరా ఉండలకన్న 30 రెట్లు శక్తివంతమైనది.
• ఇళ్ళల్లో, ముఖ్యంగా మరుగుదొడ్లలో గాలిని తాజాగా, దుర్వాసన లేకుండా చేస్తుంది.
CHAITRA-BLS-186 TEL







దిగుబడి ప్రతి పైరునుండి ప్రతి సారి పొందాలంటె మీ
ంలో సారం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

భూసారం అధిక స్థాయిలో ఉండేందుకు ఈ క్రింది పద్ధతులు అవలంభించండి.

సిఫార్సు ప్రకారం నత్రజని, భాస్వరం, పొటాసియంలను విజయ్ ఎరువుల ద్వారా
ండి.

ను (ఎకరాకు కిలోలలో)

	దుక్కిలో విజయ్ 17-17-17	పైరుమీద విజయ్ యూరియా
త్తి	120	60
	150	75
	150	75

ధిక దిగుబడులకు విజయ్ ఎరువులను
రిఅయిన సమయానికి సరిఅయిన
పద్ధతిలో వేయండి.

పశువుల పెంట, చెత్త వెదారాలను
ద్రపరచిపొలంలో కలియ దున్నండి.

వివరాలు కావలిస్తే
ంది చిరునామా నుండి పుస్తకాలు
ుకొని తెలుసుకొండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్.
హైదరాబాదు-500 028






నాణ్యమైన, నమ్మకమైన విజయ్
ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాస్ 600 068

MFL 2268

లోకంపోకడ * డేశిమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938–1972)
శుక్రవారం 22-8-'80
రౌద్రినామ సం. శ్రావణ శు.
సంపుటము 73 సం॥
సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

ముఖచిత్రాలను ఆకర్షణీయంగా ముద్రించటములో మీరు తీసుకుంటున్న శ్రద్ధకు నిదర్శనంగా ఉంది 1—8 80 నాటి అక్కినేని నాగేశ్వరరావు ముఖచిత్రం ఎక్సెలెంట్‌గా ఉన్నది.

వీరా కృష్ణారావు [సాలూరు]

కథలు


18—7—80తేదీన శ్రీదేవి ముఖ చిత్రంతో వెలువడిన మీ [మా] పత్రిక ఎంతో ఆకర్షణీయంగా వుంది. ముఖ్యంగా హేమగారు వ్రాసిన "దేశ దేశాల్లో తెలుగు వారు" అన్న వ్యాసం పత్రికకు హైలైట్. నిజంగా తెలుగు జాతి గర్వించతగ్గ వ్యాసం. ఇక కనకదుర్గగారి "బ్లాక్‌మేంబిల్ ఇండియన్ స్టైల్" సౌజన్యగారి "శిలలో స్పందన" కథలు బాగున్నాయి. కార్టూన్సు కాస్త ఎక్కువగా వెయ్యండి. ప్లీజ్!

పాక టి జగదీశ్వకుమార్ [రాయపూర్, మధ్య ప్రదేశ్]

సీరియల్

[1] 1—8—1980 మీరు ప్రచురించిన ఎ. ఎన్. ఆర్. ముఖ చిత్రం కడు రమ్యంగా ఉంది.

[2] కథలకు ఒక ప్రత్యేక స్థానమిచ్చే మీరు ఈసారి చాల మంచి కథలు వేశారు. "కాలం అడిగిన ప్రశ్నలు" ఇంకా బాగుంటే, రచయిత



కొత్త పంథాలో కథను సృష్టించి జీవం పోశారు.

[3] సీరియల్స్ విషయానికి వస్తే, రెంటికీ రెండేసాటి అంటూ పోటీ పడి ముందుకు సాగి పోతున్నాయి.

[4] కార్టూన్స్ అన్నిటికన్నా ముఖ్యంగా కాటూరి గారు వేసిన ఇస్త్రీను లేవయ్యా ముందుచెంబ్బు తీయి అనే కార్టూన్ కడుపుబ్బ నవ్వించడంలో అతిశయోక్తి లేదనుకుంటాను. పాఠకుల పల్స్ మీకు తెలుసు కాబట్టి ఇలాంటివి ఎన్నిక చేసి వేస్తారు. అందుకు నా సంపూర్ణ శుభాభినందనలు.

[5] కవితల సంగతి వేరే చెప్పాలా! ధర్మపథంతో "నాలుగు హెచ్చరికలు" మనిషి అజ్ఞానం నుంచి జ్ఞానంలోనికి వెళ్ళకువచ్చే కథ.

మధురశ్రీ వేణు గోపాలరావు [చిత్తూరు]

* * *

"మువ్వల మురళి" సీరియల్ మొదట్లోనే అపశ్రుతులు పలకడం మొదలెట్టింది. [1] కోల మండల్ ఎక్స్‌ప్రెస్ అనకాపల్లిలోగాని రాజమండ్రిలో కాని ఆగదు. [2] కూపే అంటే రెండే సీట్లు [బెర్తులు కూడా] ఉండేది. కథలో వ్రాసినట్లు నాలుగు బెర్తులు ఉండవు.

గాడేపల్లి సుబ్రహ్మణ్యం [విజయనగరం]

* * *

వరలక్ష్మీదేవిగారి జీవితగమ్యాలు, సంధ్యాదేవి గారి మువ్వల మురళి సీరియల్స్ పంథా, స్త్రీ కథాగమనం రచనలో పటుత్వం చూపిస్తుంటే, కవిత్వంలో వనితలు ఇంత ముందంజ వేశారా! అని గర్విస్తున్నాము.

ఎస్. మునిలక్ష్మి [చిత్తూరు]

* * *

కొత్త సీరియల్ మువ్వల మురళి సస్పెన్స్‌లో ముంచుతుంటే జీవిత గమ్యం లో విమలమ్మ కష్టాలకు గమ్యమెప్పుడో తెలీకుండా ఉంది.

కథల్లో పాడవేల రేడికా లో సుబ్బారావు పట్ల జాలి, సానుభూతి చూపించకుండా ఉండలేక పోయాను.

ఎస్. ఇందుముఖి [హైదరాబాద్]

(50 వ పేజీ చూడండి)

సారూప్యం



డా॥ సుజాతాదేవి

"మావయ్యేడి? చాలా రోజులైంది!". పెళ్ళికొడుకుతో ముచ్చట్లాడుతున్న శ్రీహరిని అడిగాడు మధు.

"రాలేదు" ముక్తసరిగా అన్నాడు శ్రీహరి.

"ఏందుకని? ఒంట్లో బావుండలేదా?" ఆత్రంగా అడిగాడు మధు. ఓసారి చిరాగ్గా మధువైపు చూసి మళ్ళా మాటల ధోరణిలో పడ్డాడు హరి.

మధు, శ్రీహరి ఒకవూరివాళ్ళే. ఉద్యోగాలూ ఒక వూళ్ళోనే వచ్చాయి. చిన్నతనమంతా పక్కపక్క ఇళ్ళల్లోనే పెరిగినా వాళ్ళమధ్యమాత్రం తప్పనిసరి పలకరింపులూ, పిలుపులూ తప్ప స్నేహం చివురించనే లేదు. ఆ తప్పనిసరి పిలుపులైనా మధుకీ శ్రీహరి తండ్రి నాగభూషణానికి వున్న అనుబంధం వల్లనే.

పెళ్ళి జరుగుతుండగా వచ్చాడు మధు. వచ్చిందగ్గర్నుంచీ వెతుకుతూనే వున్నాడు. ఆ జనంలో నాగభూషణంగారు ఏమూలనైనా కనబడతారేమోనని. శ్రీహరి భార్యా, పిల్లలు మాత్రం వచ్చారు. పెళ్ళివాళ్ళు వాళకు బాగ దగ్గరివాళ్ళే. ఏందుకు ఆయన రాలేదో! ఒకవేళ ఒంట్లో బావుండలేదేమో! అనుకున్నాడు. చివరకు వీలుచూసుకుని అడిగితే సరిగా సమాధానమే చెప్పలేదు శ్రీహరి. అది అలవాటైన ధోరణే కనుక చిన్న బుచ్చుకోలేదు మధు. 'భోజనాలయ్యాక ఓసారి వెళ్ళి చూడాలి. మళ్ళీ ఆయూరినుంచి ఈ మూలకు రావడం ఎప్పుడుపడుతుందో!' అనుకున్నాడు.

"ఏరా... నాన్నేడి?"

భోంచేస్తున్న శ్రీహరి దగ్గర కొచ్చి అడిగాడాయన.

"రాలేదు పెదనాన్నా..."

"ఏందుకు రాలేదురా? నువ్వు తీసుకు రాలేదు కాబోలు...అవునా?" క్రూర ఊతతో నిటారుగా నిలబడుతూ అడిగాడాయన మళ్ళీ.

"ఆ... ... కళ్ళు సరిగా కనబడవు. ఆరోగ్యమూ అంతంత మాత్రంగానే వుంది. రాత్రిపూట ఏం వస్తాళ్లే అని......" మాట పూర్తిచేయకుండా అన్నంముద్ద తుంచి నోట్లో పెట్టుకున్నాడు శ్రీహరి.

"నా కళ్ళు కనబడుతున్నాయ్రటా... ఇంక మా ఆరోగ్యాలింతే. వచ్చే వయసా! పోయే వయసా! నన్నూ వద్దన్నార్రా మీ పెద్దన్న. ఇదిగో! వడుంకూడా సరిగా లేవడంలేదు. నా క్రరుంది దేమన్నా! అంతగా కనబడకపోతే ఏ మనవడైనా కాస్త చేయి పట్టుకుంటాడనొచ్చేశా..."

"ఆయనలా రాదల స్వాతంత్ర్యం మాష్టారికెక్కడుంది?" అనుకున్నాడు ఆ దగ్గరలోనే కూర్చుని భోంచేస్తున్నమధు.

"ఇంతకూ మీనాన్నబాగున్నాడంట్రా?"

అప్పుడే పులుసు కలిపి నోట్లో పెట్టుకున్న శ్రీహరి తల నిలువుగా ఊపాడు.

"చానాళ్ళైంది చూసి. ఏప్పుడో చ్చ్రినా...... ఆ...... మీనాన్న ఒంగోలు హైస్కూల్లో హెడ్మాస్టర్గా చేస్తున్నపుడు వీరా పెద్దమ్మ మేనల్లుడు యాక్సి

దం బ్రాగాత సరికరింపులకొచ్చాం. ఆ పెద్ది తెచ్చి ఇయ్యాళ్ళే ను. అయిపోయిందీ'' గుర్తు తెచుకుంటూ అన్నాడాయన. తల పంకించి ఊరుకున్నాడు శ్రీహరి. నీవరో కుర్రాడు ఓ స్టూలు తెచ్చి శ్రీహరి ప్రక్కగా వేసి ''కూర్చో తాతయ్యా!'' అన్నాడు.

''మంచాడివి. నివరబ్బాయివిరా నువ్వు?'' అంటూ కూర్చున్నాడాయన.

''అన్నంతా నే మొన్నవచ్చినప్పుడు నువ్వు ఫిఫ్త్ ఏదో క్లాసింగు కెళ్ళావ్ కదూ! ఆ తర్వాతేగా నీకు ప్రమోషనొచ్చింది?''

''ఆ... మరే... పెద్దమ్మ బాపుందా? వచిందా? సుందరమున్నయ్య కొడుకేం చదువుతున్నాడు?''

అన్నంలో పెరుగు కలుపుకుంటూ మాట మార్చాడు శ్రీహరి.

''...... వాడా ... ... టెంతులో పడ్డాడొకసారి. ఇంకెప్పుడు పడిలేస్తాడో చూడాలి. అయినా ఇప్పుడు మాస్టర్లకు పొత్తిగా చిత్తశుద్ధి ఉండటంలేదురా ...... మీ నాన్న చెప్పేవాడనీ ...'' అయనాలో చన్నూ ఆగిపోయాడు.

''కుర్రాళ్ళల్లో మాత్రం పూర్వమున్న భయ భక్తు లుంటున్నాయా?'' అన్నాడా పక్కనే కూర్చున్న మరొకాయన.

''నేనొచ్చినప్పుడు మీ నాన్న మహా ఇబ్బందిలో ఉన్నాడు ... నువ్వేమో ఫిఫ్త్, నేనూ వాళ్ళా - మీ ఆవిడ రెండో పురుడు పోసు కుందప్పుడే. మీ పెద్దాడిక్కూడా నువ్వేగానే ఉంది. రాత్రి పదిమిదింటే వరకూ స్కూల్లో చెప్పేవాడు ఏదో హిందీస్కూల్లో వాయిదావిరొప్పకున్నాడు. అర్ధరాత్రి వరకూ ఆ పని చేసేవాడు. ఆ పద్దెనదు న్నాసెమెటుకు అదిగో ఇదిగో అని డబ్బు ఇవ్వలేదంట. ఆరోజే మీ నాన్న నేనూ వెళ్ళి ఆ అమ్మ మెళ్ళో గొలుసమ్ముకొచ్చాం, మీ ఆవిడ అపరేషను-ఖర్చులకని''

''చేయి కడుక్కోని ......''

తింటున్న పెరుగన్నం ఒదిలేసి లేచాడు శ్రీహరి.

పిల్లలు అదికావాలి ఇదికావాలి అని ఓ పక్కకు తోస్తున్నారు. విరబిమ్ముకుంటూ పప్పులన్నం చేత్తో కదుపుతూ కూర్చుండి పోయింది శ్రీహరి భార్య లత.

''ఈ మొగిలాళ్ళకెవ్వడెం మాట్లాడాలో తెలీదు''

మధు ప్రక్కన కూర్చుని అంతా వింటున్న ఒక యువకుడన్నాడు.

తలపంకించి చిన్నగా నవ్వి చేయికడుక్కోడానికి లేచాడు మధు

* * *

శ్రీహరితోపాటు వచ్చిన మధుని చూసి సంబరపడ్డాడు నాగభూషణం.

''ఏంరా... అసలు కనిపించడమే లేదు. కూర్చో. ఇంత రాత్రప్పుడొచ్చి దిన్నాడెళ్ళామని?'' అన్నాడు.

''ఎక్కడ మావయ్యా... ... పిలులను కూడా తీసుకునిరావాలనే అనుకుంటున్నా. కుదరడంలేదు. ఇవాళ పెళ్ళికి నువ్వు అన్న కుండా వస్తావనే అనుకున్నా. మీకు దగ్గర వాళ్ళేగదా?''

''ఆ...అబ్బాయి-పిల్లా వచ్చారుగా... తీసుకొనిరావొచ్చారా. మ బ్బాయి వచ్చాడా? ఇక్కడికొస్తానన్నాడా?'' ఆత్రంగా అడిగాడు.

తనకు తెలిసినంతవరకూ చెప్పాడుమధు.

ఇట్టర్లో ముగ్గురో లింతో ఆసక్తిగా ఆయన అడిగినా శ్రీహరి సరిగా చెప్పకుండా దాటవేశాడనే విషయంమాత్రం చెప్పలేదు.

''అన్నమెందుకు తినలేదు?''

విసురుగా గదిలోకొచ్చి అడిగింది లత.

''తిందామనుకుంటుండగానే కరెంటు పోయింది. గంటగ్గావీ రాలేదు. ఇదేటూ మీతొచ్చే స్తావెందికదా! ఇంతలో తొంద రెందుకులే అనుకున్నా. కాస్త తెచ్చి పెట్టమ్మా...'' అన్నాడు.

అసహనంగా చూస్తూ అక్కడినుంచి వెళ్ళిపోయింది లత.

''ఏంభోజనంటలేం చేశారా?'' ఆసక్తిగా అడిగాడు నాగభూషణం.

''చక్రపొంగలి, పులిహోర''

''చక్రపొంగలి తిని చాలారోజులైందిరా! మీ అత్తయ్యుండగా ఏ పండగొచ్చినా అదే చేసేది''

''అవును.అత్తయ్య చాలాబాగా చేసేది'' అన్నాడు మధు.

లత వచ్చింది. విసురుగా స్టూలు లాగి అన్నం పళ్ళెం పెట్టి వెళ్ళింది.


''చక్రపొంగల్లో పప్పుకర్పూరమేస్తే నాకు సయించదురా. యాలుకపొడి మరి కాస్త వెయ్యాలి. కూరలు బాగా లేదా? వెంకట్రామయ్య డబ్బు మహా చూడ బ్ర తాని...... కొడుకూ కోడలా పెత్తనంతో! పిల కొడుకూ, కోడలా......''

''ఏం. మిమ్మల్నికూర్చుకుంటున్నారా?'' అంటూ మధనిపి(?)స్తూ. పప్పునీళ్ళు పుచ్చుకువచ్చిన లత మండిపడింది.

''మన మాట కాదమ్మా!'' అన్నాడు నాగభూషణం. పళ్ళెంలో అన్నం పెట్టాపెట్టని పిరుకు కమ్ముకుంటున్నది.

''ఇప్పుడు పప్పెందుకమ్మా. ఆకలేదు. కాస్త చారు పోసి తీసుకురామ్మా'' అన్నాడు నాగభూషణం.

''లేదు. ఆకలేనప్పుడు పెండ్లాంతో తినా ల్సిందిగా? పప్పు పలుగురిలో అనిపించాలని రాకపోతే?''



సారూప్యం

"కాస్త పచ్చడేమైనా వెయ్యమ్మా…"

"ఒట్టి పచ్చడితో తినడమెందుకు? రేపు విరోచనాలు పట్టుకుంటే కోడలు పచ్చి పుద్ది పెట్టిందని నన్నాడిపోసుకోవడానికా? మజ్జిగ వేసుకోండి"

"రాత్రిపూట మజ్జిగపడటంలేదమ్మా"

"ఎప్పుడైనా మజ్జిగ లేకపోతే మజ్జిగ లేదా? అంటారు" అత్త విసుక్కుంటూ వెళ్ళింది.

"ఏమిటి నాన్నా? ఒక్కపూట సర్దుకోవడానికింత గొడవ? రోజూ శుభ్రంగా వండి పెట్టడంలేదా? ఇవాళ తీరట్లో లేదు కనుక……"

మాధవ ముందు ఇలా జరగడం శ్రీహరికి చిరాగ్గా వుంది.

"సరేలే…… రండి. ఎంత చూస్తే ఏముంది?"

అత్త మజ్జిగపోసి ఉప్పువేసి వెళ్ళిపోయింది.

ముఖం చిట్లించుకుని శ్రీహరి వెళ్ళిపోయాడు. కోడలు వచ్చినామైనా పెడుతుందేమోనని కాసేపు చూసి అన్నం కలుపుకున్నాడు నాగభూషణం.

"రాత్రిపూట మజ్జిగన్నం తింటే మాటి మాటికి బయటి కెళ్ళాల్సొస్తుందిరా. మెలకువ వచ్చిందంటే ఓ పట్టాన నిద్రపట్టి చావదు. కళ్ళు పొడారిపోతై. ఎప్పుడెప్పుడో సంగతులు జ్ఞాపకమొస్తాయి. కళ్ళుమూసుకు పడుకుంటే ఇదంతా కలేమో అనిపిస్తుంది. ఆ పక్క మీ అత్తయ్య ఉందేమో అనిపిస్తుంది. ఆ పక్కగదిలో ఎక్కడో శ్రీహరి, లతా మీరంతా చదువుకుంటున్నారేమో అనిపిస్తుంది. మళ్ళా ఒకసారి కళ్ళుతెరచి అటునుంచిటు తిరిగితే శ్రీహరి ఇల్లూ వాడి భార్యా పిల్లలూ, వ్యర్థప్రాణిలా నేనూ. ఆ జరిగిన రోజులు నిజమేనా? ఆ బ్రతికిన బతుకు నాదేనా? అనిపిస్తుంది. ఆ కుక్కపిల్ల ఇంటికి కాపలా. పూలమొక్క వాకిలికి అందం. కాని నేనేమిటో కాలు విరిగిన కుర్చీలా…"

"ఏమిటి నాన్నగారూ… మీరు మరీనూ. శ్రీహరి ఇంతవాడయ్యాడంటే అది మీ చలవేగా. అంత అందమైన పూలు పూచే తీగెకు వేళ్ళు భూమిలోనేగా ఉండేది. ఇప్పుడు మీరు విశ్రాంతి తీసుకునే

చరితార్థత

అర్ధరాత్రి జాతిలోన అనంత చేతన ఆవరించె
దివ్వె ఒకటి వెలిగింది; కాంతిరవ్వ విరిసింది.
జాతినంత జాగ్రుతపరచు మహోజ్జ్వల దీపకళికయింది.
చీకటి దొంగల వెదికే ప్రతినేతకి కరదీపికయింది.
దీపకాంతి మహోన్నత సమన్వితం; ఆసేతు హిమాద్రి ప్రసారితం
ఎవరిదైనను వెలిగించినా, ఎవరి నవ్వుల రవ్వను రువ్వినా
మనం మాత్రం భరతజాతి ప్రగతికొరకు, మంచి పెంచి పంచుదాం
ఆ దివ్వెకు, ఆ రవ్వకు నందనవని రూపొందగ చరితార్థత నందిద్దాం.

— "సుచంద్ర"

వయసేకాని కష్టపడేవాణ్ణి కాదు. మా జీవితాలకొక అర్థం కల్పించిన మీరిలా నిరర్థకంగా బతుకుతున్నానని అనుకోకండి."

ఆ గొంతులో చమరింపు నాగభూషణాన్ని కదిలించింది. ఆప్యాయంగా మధువైపు చూసి తల పంకిస్తూ నెమ్మదిగా ఒక్కొక్క ముద్దా నోట్లో పెట్టుకుంటున్నాడు. కాస్త అన్నమూ మజ్జిగా ఉండగానే చేయి కడుక్కొని పళ్ళెం మంచం క్రిందకు తోసి చేయి తుడుచుకుంటూ, "అమ్మెలా వుందిరా?" అన్నాడు.

"బాగానే ఉంది మామయ్యా" అన్నాడు మధు. విమలా, తల్లి తరుచూ ఏదో గొడవ పడటం, విమల విసుక్కోవడం, తల్లి సణుక్కోవడం గుర్తొచ్చి మధు ముఖం అప్రసన్నంగా అయింది.

"రానా, కృష్ణా అంటూ కూర్చుంటే వినదు. అన్నీ తనమీదే వేసుకుంటుంది. ఒద్దంటే కోపం. దుఃఖం." తనలో తననుకుంటున్నట్లు నెమ్మదిగా అన్నాడు మధు. తల ఊపుతూ విషాదంగా నవ్వాడు నాగభూషణం. అదే నవ్వుతో మధువైపు చూసి ఏదో చెప్పబోయి ఒకసారి దీర్ఘంగా నిశ్వసించి ఆగిపోయాడు.

ఆ చూపులో, తలవూపులో, అనవ్వులో, నిశ్వాసంలో ఆయన చెప్పబోయినదేమిటో, మానివేసిందెందుకో అర్థమైనట్లే అయింది మధుకు. అడగని ప్రశ్నలేవో నోటికి వెడుతుంటే, "చాలా రాత్రయింది. ఇంక పడుకో మామయ్యా" అని లేచాడు మధు.

"అమ్మనోసారి పంపించు" అన్నాడు నాగభూషణం.

"పంపిస్తాలే..." అంటూ గడప దాటాడు మధు.

* * *

"అమ్మ పడుకుందా?"

"పడుకునే ఉంటుంది. ఏం? లేపమంటారా?"

మామూలుగా చెప్పినట్లు ఉన్నా ఆ స్వరంలో వాడి మధు కర్థమవకపోలేదు.

"ఏంలేదు. పడుకోనీ..." అన్నాడు.

బట్టలు మార్చుకొని ముఖం, కాళ్ళు కడుక్కొని పక్కవేసి వంట గదివైపు తొంగి చూశాడు. తల్లి మెలకువగానే ఉందనిపించింది.

ఒకడుగు అటు వేయబోయాడు.

తిన్నెలో ఉంచి మూలబెట్టి ఉంచిన మల్లెపూలు తలలో పెట్టుకుంటూ అటు వచ్చిన విమల—

"రేపు మాట్లాడకూడదా? అంత అర్జంటా?" అసహనంగా అంది.

"ఆ... అర్జంటేముందిలే" అంటూ విమల వెనకే వెళ్ళాడు మధు.

"అమ్మ మెలకువగానే ఉండి ఉంటుందని పెళ్ళికెవరెవరొచ్చారో, వాళ్ళ విశేషాలేమిటో తను చెబుతాడని చూస్తూంటుంది..." ఆలోచిస్తూ కళ్ళమీద చేయి వేసుకుని పడుకున్న మధుపక్కన కూర్చుంటూ—

"ఏం? అలా పడుకున్నారే? అమ్మగారితోనేగాని నాతో చెప్పడానికేం లేదా?" అంది విమల.

"ముందు లైటు తీసెయ్. తలనొప్పిగా ఉంది" అన్నాడు మధు.

అతనికెందుకో నాగభూషణం మామయ్య ఏదో చెప్పబోయి నవ్వడం గుర్తొచ్చింది. ఆ చూపూ, తలవూపూ గుర్తొచ్చింది.

ఒలింపిక్ సైకిల్ పోటీ హెలికాప్టర్ పై నుండి టి.వి. ప్రసారం

మాస్కోలో, జులై 22న ఒలింపిక్ రోడ్డు టీము 100 కిలోమీటర్ల సైకిల్ పోటీలు ప్రారంభం కావడానికి ఒకటిన్నర గంట ముందుగా రెండు లైట్ ఎమ్. కె. ఐ-26 హెలికాప్టర్లు మాస్కోకు 23 కిలోమీటర్ల దూరంలో మాస్కో–మిన్స్క్ రహదారి ప్రక్కనేవున్న పొలంలో దిగాయి. ఇటువంటి హెలికాప్టర్ల నుండి సైకిల్ పోటీలను టెలికాస్ట్ చేయడం ఒలింపిక్ క్రీడల చరిత్రలోనే మొదటి పర్యాయం.

దీనికోసం హెలికాప్టర్ "పొట్ట" క్రింద టి. వి. కెమేరాను అమర్చారు. పైలెట్ ప్రక్కసీట్లో టి. వి. కెమేరామన్ కూర్చున్నాడు. మానిటరింగ్ యంత్రం, కెమేరా కంట్రోలు యంత్రాలు కెమేరామన్ ముందు పానెల్ పై అమర్చబడ్డాయి. మామూలుగా ఆదీ, అంతం తప్ప ప్రేక్షకులకు సరిగా కనిపించని ఈ పోటీలను హెలికాప్టర్ టెలికాస్ట్ ఫలితంగా ప్రేక్షకులు సవివరంగా చూసే అవకాశం కలిగింది. హెలికాప్టర్ టెలికాస్ట్ ఫలితంగా ప్రపంచంలోని నలుమూలలకూ ఈ పోటీలను ప్రసారం చేయడానికి వీలు కలిగింది.

22-8-1980 శుక్రవారం మొదలు
28-8-1980 గురువారం వరకు

వారఫలం

మేషం:— మానసికంగా హుషారుగా ఉండేవారం. లాభసాటి బేరాలుండగలవు. రావలసిన ద్రవ్యం సమయానికి అందగలదు. ముందు వెనుకలు ఆలోచించి చేసిన ప్రయత్నం వ్యాపారంలో అనుకూలం. ఉద్యోగస్థులకు చాలమందికి ప్రమోషన్ రావచ్చు. కృషి చేయండి. ఆదాయము అనేకమార్గాలలో లభ్యం. స్త్రీలకు: శుభకార్యాలోచనలుండుట, బంధువుల కొరకువ్యయం చేయుటం ఈ వార ఫలం.

వృషభం:— శుభ కార్యాలను గూర్చి, అనేక ప్రయత్నాలు చేయబోతారు. కొందరకు క్రీడా రంగంలో అనేకావకాశాలుండగలవు. చాలమందికి వ్యవసాయ రంగంలో చేసిన మార్పులు లాభదాయకం కాగలవు. ఉద్యోగస్థులకు, రైతులకు, కార్మికులకు, సకల విధాలాలాభదాయకం. స్త్రీలకు: అప్పులు ఋణాల్ని చేరటం, వారి కొరకు అధిక వ్యయం గావించటం, ఈ వార ఫలం.

మిథునం:— అన్ని విధాలా బాగుండే వారమే గాని, ద్రవ్యాదాయం గల వారమే గాని, చాల మందికి క్రీడారంగంలో అవకాశాలు చిక్కగల వారమే, గాని ఆర్థికంగా పెద్ద ఆదాయం చెప్ప వీలు కాదు. అంత మాత్రమే గాక, లగ్నానికి నాల్గింట గల 'శని' అర్థాష్టమశనిగా వ్యవహారం. అందువలన బాగా అనారోగ్యత చాలమందికి కనిపిస్తుంది. వృద్ధులు మరి మరీ జాగరూకత వహించాలి. స్త్రీలకు: ఆరోగ్యలోపం, ఆర్థికంగా బాగుండక పోవటం చెప్పదగిన సమయం.

కర్కాటకం:— మీకు ఆర్థిక లాభమున్నది. కళారంగ ఖ్యాతి అతిశయింప గలదు. నూతన వ్యవహారాలు బాగుండగలవు. ఒకానొక ముఖ్య విషయం, మధ్యవర్తుల ద్వారా పరిష్కారం కాగలదు. భూముల విషయంలో కొన్ని మార్పులు చెయ్యనున్నారు. సుఖ సంపదలకు లోటులేదు. స్త్రీలకు: కళారంగ ఖ్యాతి అతిశయించటం, ఆర్థికంగా మేలు జరుగుట, క్రీడారంగంలో కొందరు అవకాశాలుండుట గమనించ దగిన అంశాలు.

సింహం:— చాలమంది ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. అధికోష్ణత, అధిక రక్తపు పోటుతో బాధపడవలసిన అగత్యం పట్ట గలదు. కథకులకు, గ్రంథ విక్రేతలకు, పత్రికా రచయితలకు మేలైన వారం. రావలసిన ధనాన్ని గూర్చిన తాపత్రయముంటుంది. వాహన ప్రమాదం ఉంటుందేమో జాగ్రత్త. స్త్రీలకు: ఒక్క ఆరోగ్యం తప్ప మిగతా విషయాలలో తప్పు చెప్ప వీలులేదు.

కన్య:— ఉద్యోగ వృత్తులందున్నవారు, అధిక జాగ్రత్తగా ఉండదగిన వారం. పొరపాట్లు దొర్లకుండా చూసుకోవాలి. ఆర్థికంగా పెద్ద మేలు చెప్ప వీలు లేదు. శరీర దుర్బలత చెప్పదగిన వారం. మరి 'జాగ్రత్త' పడటం ఎంతైనా అవసరమే గదా!

స్త్రీలకు: ఇరుగు పొరుగు గొడవలుండ గలవు. కొందరి విషయంలో ఉద్యోగప్రయత్నాలు ఫలితానికి రాగల అవకాశామున్నది.

తుల:— అధిక వ్యయం, అనవసర వ్యయం, ఆడంబర వ్యయం, సూచించే గ్రహస్థితి గలదు. ఉత్తరాల మూలాన ముఖ్యవిషయాలు, కుటుంబ పరిస్థితులను గూర్చి తెలిసి కోగలరు. మీ ప్రయత్నాలన్నీ సుముఖంగా నెరవేరగలవని చెప్పటానికి వీలు లేదు. స్త్రీలకు: బంధు తాకిడి, సంతానాన్ని గూర్చిన సంతోష వార్తలు వినగలుగుతారు.

వృశ్చికం:— మీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకొనుట న్యాయం. ఒక వేళ ఉష్ణోద్రేకతతో బాధ పడవచ్చు. చాలమందికి ఔషధ సేవ కూడా ఉండగలదు. వ్యవహారాలుండే వారికి, సాంఘికంగా ఇబ్బందులుండే వారికి, మధ్యవర్తుల ద్వారా పరిష్కరింపబడగలవు. స్త్రీలకు: కళా రంగంలో, ఉద్యోగంలో అనుకూల పరిస్థితులుంటాయి. కృషి చేయండి.

ధనుస్సు:— మీ వ్యాపారంలో ఏలాటిలోపం సంభవించదు. మీ ఉద్యోగం ఆనందదాయకం. మీరేవో విలువగల వస్తువులు బేరం చేయగలరు. కొనగలరు. మీకు పరిచయమైన మిత్రులతో కొన్ని పనులు సాధించుకొనుటకు అనువైన వారం. చాల మందికి ఉద్యోగంలో అభివృద్ధి కనిపిస్తుంది. స్త్రీలకు: ఉన్నత విద్యావకాశాలు, వృత్తిలో అభివృద్ధి, కళారంగంలో అనుకూలత గలవారం.

మకరం:— మీ మాటకు విలువ పెరుగటం, మన్నన లభించటం, సభా గౌరవం సంభవించటం, పత్రికా ప్రకటనలో బాధ్యత పెరగటం, వైద్య వృత్తిలోని వారికి విశేషావకాశాలుండటం, వ్యాపారం సాఫీగా సాగటం, ఆర్థిక లాభం, గృహ విస్తరణ కార్యక్రమం కొనసాగటానికి బలం లభ్యం కావటం ఈ వార ఫలం. స్త్రీలకు: ఆర్థిక లాభం, ఉద్యోగంలో మార్పులు, లాభ సుఖదాయకాలు కావటం గమనింప దగిన అంశాలు.

కుంభం:— చాలకాలంగా ఎదురు చూస్తున్న విషయము, ఈ వారంలో ఉత్తరం మూలంగ తెలియగలదు. అందుకు కావలసిన హంగు ఏర్పడ గలదు. మీ పైగల బాధ్యతలను, ఒకదానివెంట ఒకటిగా నెరవేర్చుకొనగలరు. అందువ్వ తగి ఆర్థిక సౌలభ్యత కూడా సంభవించే వారం. స్త్రీలకు: నూతనావకాశాలు ఉద్యోగమందు లభించ గలవు.

మీనం:— చాల విధాల అనుకూల వారం. ఆర్థిక లాభం గల వారం. స్వల్ప విషయాలలో చికాకులు సంభవించ గలవు. పోటి వారితో మాట పట్టింపులుండ గలవు. అధిక తిరుగుడు మూలాన మతిమరుపు వలన వస్తువులు పోగొట్టుకుంటారేమో! జాగ్రత్త! స్త్రీలకు: గృహ కార్యభారం బంధువుల తాకిడి, అధికవ్యయం గలవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

జీవితములో చిన్న సరదాలకి యెట్లా పొదుపు చేయాలి



మీ బిడ్డ కళ్ళలో వెలుగు, మీ కుటుంబము ఎంతో కాలము నుండి అనుకుంటున్న విలాస యాత్రలు మొదలగు చిన్న సంతోషములు మీ జీవితానికి ఒక అర్థమును యిస్తాయి. వాటికోసము మీరు వయస్సులో వున్నప్పుడె కెనరా బ్యాంక్‌నందు **నిరంతర డిపాజిట్‌లో** పొదుపు చేయుటకు ప్రారంభించండి. ఎంత చిన్న మొత్తమునయినా ప్రతినెల సరిగాగాని, లేక పెద్ద మొత్తము ఒక్కసారిగాగాని పొందుపరిచిన భవిష్య జీవితము నకు అదనపు ఆదాయము. త్వరలోనే ప్రతి సంవత్సరము కెనరా బ్యాంకు మీకు సొమ్మును నిరంతరము తిరిగి నెలవారిగా చెల్లించును.

అధిక సుఖ సంతోషములకు, ఉద్యోగ విరమణ **అనంతరము** సుఖ జీవితమునకు డబ్బు తరగని **ఆధారము.** పైగా మీరు పొదుపు పరిచిన మొత్తము మీరు కోరినప్పుడు మీకు యివ్వ బడును. జీవితములో **అధిక** సుఖములను కోరు యువజనుల కొరకే దూరదృష్టితో కెనరా బ్యాంకు వారు **నిరంతర డిపాజిట్లును** యేర్పరిచిరి.

మీకు దగ్గరలో వున్న కెనరా బ్యాంకు శాఖకు వెళ్ళి వివరములను తెలుసుకొనండి.

మా ప్రత్యేక ప్రణాళికలు

కామధేను, విద్యానిధి, క్షేమనిధి

నిరంతర డిపాజిట్

కెనరా బ్యాంక్

GROWING TO SERVE · SERVING TO GROW · CANARA BANK

(జాతీయ బ్యాంక్)

1200 పైగా శాఖలు

దేశమంతటా కలవు

ధర్మపథం

నాగులకు విషం ఎలా వచ్చింది?

ప్రాకే ప్రాణులలో పాములు భయంకరమైనవి. అవి కాటువేస్తే విషం శరీరంలో వ్యాపించి మానవులు మరణిస్తారు. రెండు నాలుకలు వుండడం కూడా వాటిలో ఒక విశేషమే! తన తల్లిని దాస్యం నుండి విడుదల చెయ్యడానికి గరుడుడు అమృత కలశాన్ని అపహరించి దర్భగడ్డిమీద ఉంచినప్పుడు— ఆ దర్భకు అమృత బిందువులు అంటుకుని ఉంటాయని నాగులు నాలుకతో నాకాయిట! అప్పుడు నాలుక రెండుగా చీలిపోయిందట! పాపం! అమృతం మాత్రం అణువైనా దక్కలేదు.

అమృతం దక్కకపోయినా విషం మాత్రం వాటికి దక్కింది. దానిని గురించి విష్ణు పురాణంలో ఉన్నది—

దుర్వాసుని శాపం వల్ల దేవేంద్రుడి త్రైలోక్య సంపద సముద్రం పాలయింది. దానిని తిరిగి సంపాదించడానికి దేవతలు గొప్ప ప్రయత్నం చేశారు. వారు విష్ణు దేవుని సలహా ననుసరించి దానవులతో పొత్తు కలుపుకుని రెండు పక్షాల వారూ క్షీరసాగరాన్ని మథించడం జరిగింది. అలా చిలకడంవల్ల మొదట హాలాహలం వచ్చిందట! అది ముల్లోకాలనూ దహించగలిగినది. దేవతలు భయపడి, ప్రార్థించగా మహేశ్వరుడు ఆ విషాన్ని ఒక గుటకగా చేసి, నోటిలో వేసుకుని కంఠ ప్రదేశంలో ఉంచుకొని గరళ కంఠుడైనాడట! ఆ తర్వాత కామధేనూ కల్పవృక్షాదులతోపాటు అమృత కలశాన్ని పట్టుకొని ధన్వంతరి అందులోంచి ఆవిర్భవించాడు. ఇది సాధారణంగా అందరికీ తెలిసిన వృత్తాంతం.

విష్ణు పురాణంలో మరోక విధంగా ఉన్నది.

దేవదానవులు క్షీర సముద్రాన్ని మథించినప్పుడు మొదట కామధేనువు సముద్రం నుంచి వచ్చింది, తర్వాత వారుణీదేవి, ఆమెకు పిదప కల్పవృక్షం ఆవిర్భవించాయి. ఆ వెనుక అప్సరసలు, వారి తర్వాత చంద్రుడూ, తర్వాత హాలాహల విషం రావడం జరిగింది. చివరకు అమృతకలశాన్ని ధరించి శ్వేతవస్త్రధారియై ధన్వంతరి ఆవిర్భవించాడు. ధన్వంతరికి తర్వాత లక్ష్మీ దేవి పద్మంపై కూర్చుని సముద్రం నుండి బయట పడినదట!

ఈ వృత్తాంతం అందులో చాలా సంగ్రహంగానే ఉన్నది. విషం మొదట పుట్టినట్టు చెప్పలేదు. దానికి అంత ప్రాధాన్యమూ ఇవ్వలేదు. ఎవ్వరెవ్వరు వేటి వేటిని స్వీకరించారో వివరించేటప్పుడు—

"తతః శీతాంశు రభవత్
జగృహే తం మహేశ్వరః,
జగృహుశ్చ విషం నాగాః
క్షీరోదాబ్ధి సముత్థితమ్
... ...
దివ్యమాల్యాంబరధరా
దివ్యాభరణ భూషితా,
పశ్యతాం సర్వదేవానాం
యయౌ వక్షఃస్థలం హరేః"

అని ఉన్నది. క్షీరసముద్రంలో పుట్టిన చంద్రుణ్ని మహేశ్వరుడు తీసుకున్నాడని, విషాన్ని పాములు గ్రహించాయని, లక్ష్మీదేవిని విష్ణువు స్వీకరించాడని దీనివల్ల తెలుస్తున్నది. కాలకూటాన్ని శంకరుడు గ్రహించినట్లు లేదు. ఆ విషయం ఇతర గ్రంథాల్లో ఉన్నది. ఆ సమయంలో పుట్టిన విషాన్ని నాగులు గ్రహించినట్లు మాత్రమే విష్ణు పురాణం చెప్తూఉన్నది. నాగులకు విషం ఉండడానికి కారణం దీనివల్ల స్పష్టంగా తెలుస్తున్నది.

విశ్వయాత్రలోనూ నాగులను గరళ కంఠుడు ఆభరణాలుగా గ్రహించడం సముచితంగానే కానవస్తున్నది.

— బులుసు వేంకటరమణయ్య

సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

"అన్నా! తమ్ముడొక్కడి సంపాదన పైన ఇంతకుటుంబం ఆధారపడింది కదా ఈ పెనుకూడా మరింటికి రప్పించారు దేనికి?"

"మేము రప్పించడ మేమిటే, కోమలే వచ్చింది అక్కడ వదిన గయ్యాళి, అన్న బహూ సాత్వికుడు. అక్కడ బతుకు నీడ్వలేక ఇక్కడకు వచ్చింది. పెద్ద తండ్రి, పిన తండ్రి పిల్లలు ఒకళ్ళ నొకళ్ళు ఆదుకోక పోతే ఎలా చెప్పు? కోమలి మంచిపిల్ల."

"అది కాదమ్మా! స్వంత అన్న ఆమెను ఉద్ధరించలేకపోతే, పెద్ద తండ్రి కొడుకు ఉద్ధరిస్తాడా అని. ఇంతకీ ఏం పెట్టి తమ్ముడు దానికి పెండ్లి చేస్తాడు. ఏమైనా ఆస్తి పాస్తి కొచ్చిందా?"

"ఏమీలేదు! ఏదైనా సంబంధం కుదిరి భాస్కర్‌కి ఉత్తరం వ్రాస్తే వాడే ఏదో సర్దుబాటు చేస్తాడు."

"బాగుంది! 'ఇంట్లో తల్లిని అమ్మా అని పిలవడానికి నా మోషి గాని ఊరందర్ని అమ్మా అని పిలుస్తాడట' అలాగుంది తమ్ముడి వరస ఎందుకు చెప్పు ఈ గుదిబండ మన మెడకు. మన బ్రతుకులే అంతంత మాత్రం కదా?"

కోమలిపై అనురాగ మున్నప్పటికీ కూతురు లక్ష్మిని ఓదార్చే ఉద్దేశంతో రామలక్ష్మమ్మ అంది— "అది నిజమేగాని, ఇంటి కొచ్చిన పిల్లను ఎలా పొమ్మనగలం చెప్పు? దానికే ఏదైనా ఉద్యోగం దొరుకుతే పోతుంది."

"అది దొరకపోతే ఇబ్బందే! తమ్ముడెంతకని ఊర్లోవాళ్ళందర్ని పోషించగలడు చెప్పు."

పెరట్లో ఏదో పనిలో కోమలి ఉందను కుని తల్లి, కూతురు ఈ విధంగా మాట్లాడు కుంటున్నారు. కాని ఈ సంభాషణకు పూర్వమే కోమలి వచ్చి ఆ వెనుక గదిలో ఆరిన బట్టల్ని మడత పెడుతోంది. ఈ రెండు గదుల మధ్యన ఓ కిటికీ ఉంది. అందువల్ల వాళ్ళ మాటలు పూర్తిగ కోమలికి వినిపించాయి. కోమలి గాలి తీసేసిన బుంగలా ఆ మంచం మీద కూర్చుండిపోయింది. మనస్సంతట్నీ ఏదో వెలితి ఆవరించింది.

ఏదో ఇక్కడ మంచి ఆశ్రయం లభించిందని సంబరపడితే, లక్ష్మి రావడం రామలక్ష్మమ్మ ఇలాంటి ఉద్దేశం వెల్లబుచ్చటం కోమలికి చాల బాధ కల్గించింది. [illegible] ప్రభాకరం తనని ఆదరిస్తున్నప్పటికీ అతడి మనస్సులో ఇట్లాంటి భావ ముందో అన్న సందేహంలో పడింది కోమలి.

లక్ష్మికి మనస్సులో కొన్ని ఈర్ష్య ఉన్న ప్పటికీ పైకి మాత్రం కోమలితో సరదాగానే మాట్లాడేది. లక్ష్మి, కోమలి ఈ నాడు మధ్యాహ్నం సరదాగా కబుర్లు చెప్పు కుంటున్నారు. ఆ ఇంట్లో ఆ సమయంలో వాళ్ళిద్దరే వున్నారు. రామలక్ష్మమ్మ పొరుగు వారు అప్పడాలు చేస్తుంటే సహాయం చెయ్యడానికి వెళ్ళింది. రాజు విజయనగరంలో ఏవో ఉద్యోగాలున్నాయని విని వాటిని అన్వేషించడానికి ఆ వూరు వెళ్ళాడు. ప్రభాకరం స్కూలుకు పోయాడు.


"లక్ష్మక్కా! నువ్వు మరోలా అనుకోక పోతే నాకో విషయం తెల్సుకోవాలనుంది."

"అడుగవే! ఫరవాలేదు."

"ఈ కాలాంతర వివాహం వల్ల

జరిగినకథ 10 విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో చీఫ్ అకౌంటెంటుగా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసు కుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో 'లేచి'పోతూ ఉత్తరం వ్రాసి పెట్టి పోతుంది. ఓ యాక్సిడెంట్‌లో గోపాలం మరణిస్తాడు. అతనికి వెనకతను వ్రాసిచ్చిన నోటును అపహరిస్తాడు రాఘవరావు. విమలమ్మ ఇంట్లో తన కుటుంబంతో అద్దెకుంటున్న ధనంజయరావు ఆమెను బలాత్కారం చేయబోగా, అతనిని ఇంటినుండి గెంటివేస్తుంది. మొదట్నుంచి అనుకుంటున్నట్లుగా, తన కూతురు కోమలిని శేఖర్‌కిచ్చి మేనరికం చేస్తామని అడగ డానికి వచ్చిన విమలమ్మను రాఘవరావు అవమానిస్తాడు. తన మేనమామ విశ్వనాథం కూతురు సరోజని కాదని, తమ ప్రక్క వాటాలో అద్దెకుంటున్న జనార్దనస్వామి కూతురు శ్రీదేవిని ప్రేమించి పెండ్లి చేసుకొని ఆమె ద్వారా టాటా నగర్‌లో వచ్చిన ఉద్యోగంలో చేరాడు భాస్కర్. బలవంతం చేయబోయిన సత్యానికి తగినబుద్ధి చెబుతుంది కోమలి. తన పెద్దకొడుకు ఇంజనీరు శేఖర్ విషయంలో రాఘవరావు పెంచుకున్న ఆశలు అణగారిపోతాయి. అతను పైసాకట్నం తీసుకోకుండా ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ ఈశ్వరయ్య కూతురు జానకిని ప్రేమించి పెండ్లి చేసుకొంటాడు. ఆమె తన భర్త తరపు వాళ్ళనిగాని, చివరకు అత్తమామలను గూడా ఆదరించి ఇంట్లో ఉండ నిచ్చేదికాదు. రామచంద్రయ్య కొడుకు కృష్ణమూర్తితో కోమలి పెండ్లి నిశ్చయమైన తరువాత, కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ సంబంధం చెడిపోతుంది. ఆ తరువాత కృష్ణమూర్తితో సరోజ పెండ్లి జరుగుతుంది. కూతురు పెళ్ళి ఆగిపోయిందనే దిగులుతో విమలమ్మ చనిపోగా కోమలిని భాస్కర్ తనతో తీసుకువెళ్తాడు. అక్కడ శ్రీదేవి కోమలిని నానాబాధలూ పెడుతూ వుంటుంది. శ్రీదేవి చెప్పే ఇంటి పనులు చెయ్యలేక ఆమెను ఎదురించి, ఆ ఇంటినివదిలి తన పెదనాన్న బలరాం కొడుకు ప్రభాకరం ఇంటికి చేరుకుంటుంది కోమలి.

జీవితగమ్యం



ఇట్లాంటి ఇబ్బందులు ఉంటాయి. మీ సంసారం ఏలాంటి ఒడుదుడుకులు లేకుండా సాగిపోతోందా? ఈ ప్రేమ వివాహాలలో ఏమైనా కష్టాలున్నాయా?''

"ఏమే కోమలీ! ఎవర్నయినా లవ్ చేస్తున్నావేమిటి? ఏ జాతివాడు?''

"ఛీ ఫో! ఊరకే అడుగుతున్నా, అంతే!''

"అలాగా! అయితే ఫర్వాలేదు— వ్యక్తిగతంగా నాకు అతనివల్లగాని, తనకి నావల్లగాని ఏట్టి ఇబ్బందిలేదు. ఒచ్చిన చిక్కంతా ఈ బంధువులతోను, స్నేహితులతోను. అందరు కులాంతర వివాహాలను ప్రోత్సహించే వారేగాని, అట్లాంటి జంటలు సన్నిహితులయే సరికి వాళ్ల నిజ స్వరూపాలు బైట పడ్డాయి. మా వివాహమే తీసుకో! మా డబ్బు అయిపోయి, ఉద్యోగం, అతనికిగాని నాకుగాని దొరకక చాల ఇబ్బందులు పడ్డాం కొన్నాళ్లు. అప్పుడు మాకు చేయూతనివ్వ బంధువులు కాని, స్నేహితులు కాని, మరే పెద్దమనుష్యులుకాని ముందుకు రాలేదు. ఏ సంఘ సంస్కర్తలు మాకోదారి చూపలేదు.

అట్లాంటి పరిస్థితుల్లో కూడ రాము ఎప్పుడు నన్ను నిందించలేదు. ఈ వివాహం తొందరపడి చేసుకున్నాడని తిట్టుకోలేదు. ఆఖరికి ఏలాగో అతడి తండ్రి మనస్సు మార్చుకుని ఇతనికి ఇవ్వయి వేలు యివ్వబట్టి మా బ్రతుకు ఓ తీరుకు వచ్చింది. ఇన్నాళ్లయి నా ఎందుకో రాము తల్లిదండ్రులకు నా మీద విపరీత ద్వేషం. మనం బ్రాహ్మణులం, మన కులమే చాల ఘనమైందని విర్రవీగుతాం! గాని ఇతర కులాల వాళ్లను వాళ్ల కులమందు వాళ్లకున్న గొప్పతనం, గర్వం చూస్తే మనమెక్కడ — ప్రతికులం వాళ్లు వాళ్లకులమే చాల అధికమని, వాళ్ల ఆచార వ్యవహారాలే చాల ఘనమని అహంతో ఉన్నారు. ఈ అహం పోతేగాని ఈ కులాల కలయిక సాఫీగా జరుగదు.

మనబంధువులెవ్వరు నా గడప త్రొక్కనందుకు, నాకు చాల బాధగ ఉంటుంది. నేను ఒంటరిదాన్నయిపోయేనని ఒక్కొక్కప్పుడు ఏడుస్తుంటాను కూడ. అది నా బలహీనతే కావచ్చు—మరేంచెయ్యను చెప్పు.''

ఆ సమయంలో ప్రభాకరం ఇంటికి వచ్చాడు. అతడ్నిచూసి లక్ష్మి, కోమలి ఆ సంభాషణను అక్కడితో ఆపేసారు. ప్రభాకరం అనుమానంగ పిల్లిద్దరివైపు చూసాడు. తరువాత కోమలి విడిగ ఎదురుపడితే అడిగాడు—

"ఏం కోమలి! లక్ష్మక్క తన గ్రేట్ లవ్ మారేజి గురించి ఘనంగ చెప్తుంటోందా?''

"అదేంకాదు అన్నయ్యా. మేమేదో ఆడవాళ్లకు సంబంధించిన విషయాలు మాట్లాడుకుంటున్నాం. అంతే!''

"అలాగైతే ఫరవాలేదుగాని, ఇట్లాంటి మారేజస్ గురించి ఒంటబట్టించుకోకు. జాగ్రత్త!'' అని హెచ్చరించాడు. ఎందుకో ప్రభాకరం మాటలు కోమలికి అసహ్యంగా తోచాయి. లక్ష్మి రెండురోజుల తరువాత రాజమండ్రికి వెళ్లిపోయింది.

ఒకనాడు ఇన్స్టిట్యూట్ నుంచి వస్తున్నప్పుడు, తనతోటే షార్ట్‌హేండ్ నేర్చుకుంటున్న రాధ, యాకూబ్, నర్సారెడ్డి కలిసి ఏవేవో కబుర్లాడుకుంటూ మధ్య మధ్యన నవ్వుకుంటున్నారు. మార్కెట్ దగ్గరకు వచ్చేసరికి రాధ, రెడ్డి మార్కెట్టులో ఏవో పండ్లు కొనుక్కుందుకు లోనికి వెళ్లేరు. మార్కెట్టు బయట కోమలి, యాకూబ్ నించున్నారు. యాకూబ్ విలాసంగ సిగిరెట్టు కాలుస్తూ ఏదో చెప్తున్నాడు. కోమలి నవ్వుతూంది. కోమలి వెనుకనుండి ఎవరో త్రోసుకుంటూ మార్కెట్టులోనికి పోయేరు. ఆ త్రోపుకు

(40వ పేజీ చూడండి)

మువ్వల మురళి



సీరియల్ — ఆర్. సంధ్యాదేవి

14

ఆ రోజు ఉదయం మల్లిఖార్జునరావు ఇంకా ఆఫీసుకి వెళ్ళలేదు. హరిత ఆ రోజు ఎవ్వరితో మాట్లాడలేదు. కాఫీ, టిఫిన్‌కూడా తీసుకోలేదు. అలిగి కూర్చుంది, వాళ్ళ ఇంటికి వెళ్తున్నట్టు ఎందుకు చెప్పలేదని.

విశాలి ముసిముసిగా నవ్వుకుంది చాటున. వదిన అలా నవ్వుతుంటే ఆమెకు కోపం ఇంకా ముంచుకు వచ్చేస్తోంది. తల్లి గోవిందమ్మ కూతుర్ని కోప్పడింది కాఫీ తీసుకోమంటూ. ఆమె వినలేదు. అలాగే కూర్చుంది. మేనల్లుడు దగ్గరకు రాబోతే కసిరి పారేసింది. వాడు హడలిపోయి నాన్నమ్మ దగ్గరకు పారిపోయాడు.

మల్లిఖార్జునరావు చెల్లెలితో అన్నాడు —

"వాళ్ళ యింటికి వెళ్తే తప్పు ఏమిటి చెప్పు! నా ఉద్దేశం చెప్పాలంటే అతనికి ఇంకా పెళ్ళి కాలేదని తెలిసింది. నిన్ను అతనికి ఇచ్చి పెళ్ళి చెయ్యాలని ఉంది. నీకూ ఇష్టమే అను కుంటున్నాను, కాదనడానికి కారణం ఏం కనిపించదు. అందం, చదువు, డబ్బు, గుణం అన్నీ ఒకే మనిషిలో ఉండవు. అతనుగాని ఒప్పు కుంటే నువ్వు చాలా అదృష్టవంతురాలివి. నీకా సంబంధమే అవ్వాలని మేము అంతా కోరు కుంటున్నాం."

అన్నగారి మాటలతో హరిత క్రింద పెదవిని పంటితో నొక్కిపట్టి బొమ్మలా అలా ఉండి పోయింది, మౌనంగా.

అతను చెల్లెల్ని కాఫీ, టిఫిన్ తీసుకోమని మరీ మరీ చెప్పటంతో ఇక తప్పనిసరిగా కాఫీ, టిఫిన్ తీసుకుంది.

ఆతను ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

హరిత పుస్తకం పట్టుకుని కూర్చుంది.

విశాలి నవ్వుతూ అంది, "ఏమ్మా! మరదల పిల్లా! నీకు ఇప్పటికి అయినా తెలిసిందా! నన్ను ఏమైనా అంటే మా అన్నయ్య వచ్చి నిన్ను చెవి పట్టుకుని లాక్కువెళ్తాడని."

వదిన మాటలకి హరిత వదనం కెంపువర్ణం దాల్చింది.

"ఇంటికి వెళ్ళావు కదా, ఏమన్నారు!"

తనని కానట్టు పుస్తకం చదువుకోసాగింది.

"కళ్ళతో ఇద్దరూ ఏమైనా ప్రేమ కబుర్లు చెప్పుకున్నారా!' ఆశ్చర్యం నటిస్తూ, వస్తున్న నవ్వుని ఆపుకుంటూ అడిగింది.

ఆ మాటలతో హరిత ఉడికిపోయి, కోపం పట్టలేక లేచి గబగబ వచ్చి వదిన బుజంపై ...ళ్ళతో గట్టిగా కరిచింది, మాటలతో వదినగారితో కొనలేక.

(గత సంచిక తరువాయి)

ఆడపడుచు అలా కరిచినా ఆమె లెక్కచెయ్య లేదు. తనేం బెదరనట్టు ఆమెను ఇంకా ఉడికించ సాగింది.

"మా అన్నయ్యని కూడా ఇలాగే కరిచేవంటే నిన్ను చూస్తూనే జడిసిపోయి పారిపోతాడు."

"హుం!" అంటూ ఆమెను వదిలి దూరంగా వెళ్ళిపోయింది.

విశాలి నవ్వుకుంది.

అందరి ఇంట్లోలాగ వాళ్ళు అస్తమానూ దెబ్బలాడుకోరు. గోవిందమ్మ కోడల్ని, కూతుర్ని సమానంగానే చూస్తుంది. చాటుగా కోడలిమీద ఇరుగుపొరుగువాళ్ళతో చాడీలు చెప్పదు. ఇద్దరూ ఒక్క మాటమీదే ఉంటారు. అలాగే విశాలి కూడా అత్తగార్ని చాలా గౌరవంగా చూస్తుంది. హరితకు కూడా వదిన అంటే ఇష్టమే! ఇలా ఉడికిస్తే మాత్రం ఆమెకు కోపం వస్తుంది. ఆమెకూడా ఆడపడుచుని ప్రేమగానే చూస్తుంది.

అత్తా, ఆడపడుచు, కోడలూ ముగ్గురూ కలిసి ఒక యింట్లో ఉన్నా మల్లిఖార్జునరావుకి సమస్యలు ఏమీ తల ఎత్తలేదు. అందరూ ఒక్క మాటమీద ఉంటారు. 'యిల్లు అంటే అదీ యిల్లు! సంసారం అంటే అలా ఉండాలి' అని ఆ వీధిలో వాళ్ళు, తెలిసిన బంధువులు అనుకుంటుంటారు.

* * *

మల్లిఖార్జునరావు ఒకరోజు యింటికి వస్తూనే ఒకతన్ని వెంటబెట్టుకువచ్చాడు. అతను లాయర్ కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి. అతనికయితే వాళ్ళ యింటి వివరాలు, కృష్ణసుమంత్ ఉద్దేశాలు తెలుస్తాయని.

మల్లిఖార్జునరావు మెల్లగా అసలు విషయం చెప్పాడు అతనికి, తన చెల్లెల్ని కృష్ణసుమంత్‌కి ఇచ్చి చెయ్యాలని వుందని.

అంతా విన్న శాస్త్రి త్వరగా సమాధానం ఇవ్వలేదు. కొద్దిసేపు ఆలోచించి అన్నాడు —

"అతనికి ఇప్పట్లో పెళ్ళి చేసుకునే ఉద్దేశం లేదేమోనని అనుకుంటున్నాను."

"కారణం?"

అతనికి రోజా విషయం గుర్తు వచ్చినా, పైకి ఆ మాట ఏం ఎత్తలేదు.

"ఏమో! నాకూ సరిగ్గా తెలియదు."

"మీరు ఈ సంగతి అతని దగ్గర కదుపుతారా! అడిగి చూస్తే మంచిది కదా!"

శాస్త్రి క్షణంసేపు ఊరుకుని అన్నాడు —

"మీకు మీ చెల్లెల్ని అతనికి ఇచ్చి చెయ్యాలని అంత పట్టుదలగా ఉందా!"

"ఉంది. మరి అతను ఒప్పుకోవాలిగా!" నవ్వాడు.

"అతను ఈ సంబంధానికి ఒప్పుకోవాలంటే అందుకు ఒకటే మార్గం" తాపీగా చెప్పాడు.

మల్లిఖార్జునరావు ఆత్రుతగా చూశాడు అతనివైపు, ఆ విషయం ఏదో త్వరగా చెప్పి పుణ్యం కట్టుకోమన్నట్టు. అతనికి ఎలా అయినా ఆ సంబంధం చెల్లెలికి అవ్వాలని గట్టి పట్టుదల మీద ఉన్నాడు.

"ఉండండి చెప్తాను, కంగారు ఎందుకు" అన్నట్టు తాపీగా సిగరెట్ వెలిగించుకుని చెప్పటం మొదలుపెట్టాడు --

"అతనికి ఇప్పట్లో పెళ్ళి చేసుకునే ఉద్దేశం లేకపోయినా, వాళ్ళ అమ్మా నాన్నగారికి మాత్రం కొడుక్కి ఈ సంవత్సరం ఎలా అయినా పెళ్ళి చేసేయాలని పట్టుదలగా గట్టి ప్రయత్నం చేస్తున్నారు, అందమైన అమ్మాయి కోసం వెతుకుతూ."

'ఇప్పుడు నన్నేం చెయ్యమంటారు' అన్నట్టు చూశాడు.

'నే చెప్పేది పూర్తిగా వినవయ్యా బాబూ!' అన్నట్టు కళ్ళతోనే చెప్పి అసలు విషయానికి వచ్చాడు.

"మీకు ఈ పూళ్ళోనే ఉండి పని అయిపోవా

జరిగిన కథ — 4 : పి. యు. సి. పాసయిన మల్లిఖార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయ మేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మా, బలభద్రరావుగార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లిఖార్జునరావు. అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లిఖార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు.

లంటే కుదరదు. నేను అడ్రసు ఇస్తాను, మీరు త్వరగా మద్రాస్ వెళ్ళి కృష్ణహనుమంత్ నాన్న బలభద్రరావుగార్ని కలుసుకుని ఆయనతో ఈ విషయాలన్నీ మాట్లాడితే వాళ్ళు వెంటనే అమ్మాయిని చూడడానికి వస్తారు. వాళ్ళకి ఇష్టమైతే వెంటనే సంబంధం నిశ్చయం చేసుకుంటారు. నేను చెప్పిన సలహా మీకు నచ్చితే అడ్రసు ఇస్తాను." 'ఏమంటారు' అన్నట్టు చూశాడు.

మల్లికార్జునరావు కళ్ళు సంతోషంతో వెలిగిపోయాయి.

"అలాగే! మీరు చెప్పినట్టు చేస్తాను. నేను మద్రాసు వెళ్ళి, ఆయన్ని కలుసుకుంటాను. అడ్రసు ఇవ్వండి."

శాస్త్రి తల ఊపి 'ఇంటిదగ్గర పుస్తకంలో ఉంది, చూసి రేపు తెచ్చి ఇస్తాను' అని చెప్పాడు.

మల్లికార్జునరావు 'అలాగే' అన్నట్టు తల ఊపాడు.



నాలుగు రోజులు తరువాత మల్లికార్జునరావు శాస్త్రి ఇచ్చిన అడ్రసు పట్టుకుని మెడ్రాస్ ప్రయాణం అయ్యాడు. హరితకు ఈ విషయాలన్నీ తెలిసినా మౌనంగా వూరుకుంది.

అతను మెడ్రాస్ వెళ్ళి, అయిదవ రోజున తిరిగి వచ్చాడు. అతను బంధువుల ఇంట్లో దిగలేదు, 'ఎందుకు? ఏమిటి' అని ఆరా వస్తుందని. హోటల్‌లో దిగాడు. వెళ్ళిన పని పూర్తి అవగానే ఇంటికి వచ్చేశాడు.

"కాయా ! పండా !" నవ్వుతూ ప్రశ్నించింది విశాల.

ఆతృతగా చూసింది హరిత !

కొడుకు చెప్పేమాట త్వరగా వినాలన్నట్టు, గోవిందమ్మ మనమడ్ని ఎత్తుకుని అక్కడికి వచ్చింది.

విజయగర్వంతో చూశాడు అందరివైపు.

"అనుకున్న పని సాధించకుండా వస్తానా !" అంటూ నవ్వాడు అక్కడ కుర్చీలో కూర్చుంటూ.

అక్కడ అందరి మొఖాలు ఆ మాట వినటంతోనే దీప్తివంతమయ్యాయి.

"బలభద్రరావుగారు వాళ్ళంతా మామయ్య కూతురుపెళ్ళికి వచ్చారటగా ! అక్కడ మన హరితను చూశారట."

గోవిందమ్మ వాళ్ళయింటిపేరు అన్నీ వివరంగా అడిగి, అవును సుమా వచ్చినట్టున్నారు. కుమార్ భార్యకు దగ్గరవాళ్ళు అనుకుంటా !

అవునంటూ తల ఊపాడు.

"అమ్మాయిని చూశాం, మాకు ఇష్టమే ! మేము మంచిరోజు చూసుకుని విశాఖపట్నం బయలుదేరివస్తాం. అబ్బాయికి కూడా ఇష్టం అయితే సంబంధం నిశ్చయించుకుంటాం అని చెప్పారు" అన్నాడు.

ఆ మాట వినటంతోనే హరిత లోపలకు పారిపోయింది. మెడ్రాస్ పెళ్ళికి వెళ్ళినప్పుడు కుమార్ భార్య కృష్ణసుమంత్ వాళ్ళ యింటికి తీసుకువెళ్ళటం గుర్తుకువచ్చింది. అతని తల్లి విజయమ్మ తనని ఎంతో ఆప్యాయంగా పలకరించటం, అతను లైబ్రరీ రూమ్‌లో ఉంటే తను వెళ్ళటం అన్నీ గుర్తువచ్చి సిగ్గు ముంచుకు వచ్చింది.

తనంటే అతనికి ఇష్టమా ! కాదా !!

ఇష్టమే ! అని ఆ మెరిసే కళ్ళే చెపుతున్నాయి. ఇంకా సందేహమా ! ఆమాత్రం గ్రహించుకోలేదూ తను !

అతని సుందర మంగళ రూపాన్ని తలుచుకుంటూ పడుకుంది. కన్నె సహజమయిన మధుర ఊహలలో తేలిపోతూ ఆశల సౌధంలో ప్రవేశించి, కోటి కోరికలతో, సంతోషంతో, ఆ సౌధంలో విహరించసాగింది. స్వర్ణస్వప్నాలతో ఆమె మనసు ఉయ్యాల్లా ఊగిపోసాగింది.

15

కృష్ణసుమంత్ నాలుగు ఖరీదయిన చీరలు, జాకెట్లు కొని రోజా యింటికి తీసుకువెళ్ళాడు. హరితను చూశాకగాని అతనికి తెలియలేదు, రోజా బట్టల సంగతి. రోజా ఎంత తక్కువ ఖరీదు గల చీరలు కట్టుకుంటుందో తెలిశాక, అతని మనసు విలవిల్లాడినట్టు అయింది. వెలిసిపోయిన చీరలు కట్టుకోవడానికి రోజాకు ఏం తక్కువని !

ఆమె ఎప్పుడూ ఖరీదయిన బట్టలతో, వస్తువులతో కళకళలాడుతూ, నవ్వుతూ, సంతోషంగా ఉండాలి. అదే తను కోరుకునేది.

అతను ఆలోచిస్తూ కారు డ్రైవ్ చెయ్య సాగాడు.

యింటిదగ్గర కారు ఆపి ప్యాకెట్లతో లోపలకు వెళ్ళాడు. చేతిలో ప్యాకెట్లు రోజా చేతికి ఇస్తూ, "నీకు నచ్చాయా ! చూడు" అన్నాడు.

ఆమె నవ్వుతూ ప్యాకెట్లు అందుకుని "ఏమిటి ?" అడిగింది.

"తీసిచూస్తే తెలుస్తుంది."

రోజా ఆ ప్యాకెట్లు విప్పిచూసింది. ఖరీదయిన చీరలు, వాటికి మ్యాచింగ్ అయిన బ్లౌజ్‌లు కుట్టించేసి ఉన్నాయి.

ఆశ్చర్యంగా చూసింది 'ఎవరికి' అన్నట్టు !

"ఏమిటి ! అలా చూస్తున్నావ్ ! నీ కోసమే తీసుకువచ్చాను" నవ్వుతూ చెప్పాడు.

"నా కోసం ఇంత ఖరీదయిన చీరలా ! నేను ఎప్పుడూ ఇంత ఖరీదయిన చీరలు కట్టలేదు" అంది ముఖం అదోలా పెడుతూ.

ఆమె మాటలకి అతని ముఖం గంభీరంగా మారిపోయింది. ఒక్కక్షణం మౌనం వహించి, స్థిరనిశ్చయంతో అన్నాడు –

"ఇక నుంచీ నవ్వు ఎప్పుడూ ఖరీదయిన చీరలూ, వస్తువులూ ధరిస్తూ వుండాలి. ఇక నువ్వు రాజభోగాలతో ఉండాలి. నీకు ఇక ఏ కష్టం, విచారం అంటూ ఉండకూడదు. నవ్వుతూ, సంతోషంగా ఉండాలి. నేను ఎప్పుడూ నీకు తోడుగా వుంటానని నువ్వు మరిచిపోకూడదు."

మనసులో సంతోషం పొంగిపొర్లుతుంటే, కృతజ్ఞతగా చూసింది అతనివైపు.

"ఏదీ, నువ్వు ఈ చీరకట్టుకో" అంటూ వాటిలో ఒక చీరతీసి ఇచ్చాడు.

"ఇప్పుడా !"

"ఊఁ ! ఇప్పుడే ! మనం అలా తిరిగి వద్దాం కాసేపు."

రోజా తల్లివైపు చూసింది 'వెళ్ళమంటావా' అన్నట్టు.

ఆవిడ కళ్ళతోనే వెళ్ళమన్నట్టు చెప్పింది కూతురికి.

రోజా చీరతీసుకుని లోపలకు వెళ్ళింది.

అతను ఆవిడకు ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.

సీతమ్మ కొద్దిసేపు ఆలోచించి, ఇదే సమయమని నిశ్చయించుకుని, మెల్లగా అన్నది –

"బాబూ !"

"ఏమిటమ్మా ! ఏం కావాలి !" ఎంతో మృదువుగా అడిగేడు.

"నీతో ఒక విషయం చెప్పాలని చాలా రోజులుగా అనుకుంటున్నాను – బాబూ ! కాని నే చెప్పిన తరువాత ఏమనుకుంటావో అని భయంగా వుంది మనసులో."

"నేను ఏమైనా అనుకుంటానా !" అంటూ చిన్నగా నవ్వాడు.

"మీరు ఇంకా నన్ను అర్థం చేసుకోలేదా ! మీరు ఏం చెప్పినా వింటాను. మీ మాట కాదంటే అప్పుడు అడగండి."


ఆవిడ అతని మాటలు వింటూనే గాఢంగా నిట్టూర్చింది.

"చెప్పండి ఏమిటో !"

"బాబూ ! నాకు రోజా పెళ్ళి విషయంలో చాలా బెంగగా వుంటోంది. నా కళ్ళతో దాని పెళ్ళి చూస్తానా! అనిపిస్తుంది." అంది బాధపడుతూ.

అతను ఏం మాట్లాడలేదు. మౌనంగా ఆవిడ మాటలు వింటూ కూర్చున్నాడు.

"బాబూ ! దానికి పెళ్ళి చెయ్యడానికి నా దగ్గర డబ్బులేదు. నేను చనిపోతే రోజా దిక్కులేనిది అయిపోతుంది. దానికి ఏదో ఒక సంబంధం చూసి నీ చేతులమీదగా పెళ్ళి చేసేస్తే ఆ పుణ్యం నీకే దక్కుతుంది. బాబూ ! నా ఈ ఒక్క



కోరికా తీర్చవా !'' అంటూ ప్రాధేయపడుతూ అడిగింది.

రోజా పెళ్ళిమాట ఆవిడ చెప్తుంటే అతని ముఖం గంభీరంగా మారిపోయింది. అతనికి ఏం చెప్పాలో తోచలేదు. ప్రతీ తల్లికీ పిల్లల విషయంలో ఆలోచన ఉంటుంది. కాని, తను ఇప్పుడప్పుడే ఏం చెప్పలేడు. ముందు రోజా మనసులో ఏముందో తెలుసుకోవాలి! అప్పుడు తను ఒక నిర్ణయానికి వచ్చి, అప్పుడు తల్లిదండ్రులకి చెప్పాలి. అంతవరకూ ఈ మాట ఎక్కడా తను చెప్పకూడదు. తీరా తను తల్లిదండ్రులకి చెప్పిన తరువాత వాళ్ళు ఇష్టపడకపోతే! అప్పుడు తను ఏమిటి చెయ్యటం !

''బాబూ!'' ఆవిడ ఆశగా, జాలిగా చూసింది.

''అమ్మా !'' అంటూ ఆవిడ రెండుచేతులూ పట్టుకున్నాడు.

''మీరు ఈ విషయంలో నిశ్చింతగా ఉండండి. రోజాకి త్వరలోనే పెళ్ళి జరుగుతుంది. ఆమె పెళ్ళి విషయం, ఆ బాధ్యతలు అన్నీ నావి. మీరు ఈ విషయంలో బెంగపడి మనసు పాడుచేసుకోకండి'' అంటూ చెప్పాడు.

''బాబూ ! నిజమా ! రోజా పెళ్ళి త్వరలో జరుగుతుందా !'' సంతోషాన్ని దాచుకోలేనట్లు అడిగింది.

''నిజం ! నా మాట నమ్మండి. ఇకనుంచీ రోజా బాధ్యత నాది'' అంటూ నమ్మకంగా చెపుతున్న అతని కంఠస్వరం దృఢంగా పలికింది.

''చాలు బాబూ! నీవన్న ఈ ఒక్క మాటతో నా కడుపు నిండిపోయినట్టుగా ఉంది. నే చనిపోతే రోజా ఎక్కడ దిక్కులేనిది అయిపోతుందో అని బెంగపడిన నాకు, నీ మాటలు కొండంత ధైర్యాన్ని ఇచ్చాయి. ఇక నాకు ఏ బెంగా లేదు. నీవు ఆ బాధ్యత తీసుకుంటానంటే, నేను హాయిగా, నిశ్చింతంగా కళ్ళు మూసుకుంటాను.''

కృష్ణసుమంత్ మౌనం వహించాడు.

అంతలో రోజా కొత్తచీర కట్టుకుని ఇవతలకి వచ్చింది. కొత్తచీరలో అందంగా, బొమ్మలా ఉన్న రోజాని క్షణం రెప్పవాల్చకుండా చూశాడు.

సీతమ్మ కూడా కూతురివైపు ఆనందంగా చూసింది. అంత ఖరీదయిన చీరలో తన కూతురు కళకళలాడుతూ కనిపిస్తుంటే ఆ మాతృ హృదయం పొంగిపోయింది.

వాళ్ళిద్దరూ తనవైపే చూడటంతో కాస్త సిగ్గుపడినట్టు అయి తల వంచేసింది.

ఆవిడతో చెప్పి బయలుదేరారు ఇద్దరూ !

సీతమ్మ దగ్గర పనిమనిషి కాపలా ఉంది. ఈమధ్య ఏదైనా అవసరం వుంటుందని, పనిమనిషిని ఎప్పుడూ ఇంట్లో వుండేటట్టుగా ఏర్పాటు చేశాడు కృష్ణసుమంత్.

కారు స్టార్ట్ చేస్తూ అడిగాడు —

''ఎక్కడికి వెళ్దాం ! సినిమాకా ! బీచ్‌కా ! పార్కుకా !''

రోజా క్షణం ఆలోచించి అంది —

''పార్కుకి వెళ్దాం'' అని.

మువ్వల మురళి

సరే! అంటూ కారుని డైమండ్ పార్క్ వైపు పోనిచ్చాడు. కారు ఆపి ఇద్దరూ పార్క్‌లోకి వెళ్ళారు. వైజాగ్‌లో అది చాలా చిన్నపార్క్ ! ఆ చుట్టుపక్కల ఉన్నవాళ్ళంతా అక్కడికే వస్తారు.

ఇద్దరూ వెళ్ళి ఓ సిమెంటు బెంచీమీద కూర్చున్నారు. పార్క్‌లో పిల్లలు ఆడుకుంటున్నారు అతను మౌనంగా కూర్చుని పిల్లలు ఆడుకుంటుంటే తిలకిస్తున్నాడు.

రోజా రెండు మూడుసార్లు అతనివైపు చూసింది. రోజాలాగ అతను సరదాగా కబుర్లు చెప్పటం లేదు. దృష్టి పిల్లలమీద ఉన్నా, మనసు మాత్రం ఏదో ఆలోచిస్తూంది అని గ్రహించడానికి ఆమెకు ఎంతోసేపు పట్టలేదు.

అతని బుజంమీద చెయ్యి వేసింది మౌనంగా !

తలతిప్పి ఆమెవైపు చూశాడు.

మీ మౌనానికి కారణం ఏమిటో తెలుసుకో

జాగృతి

సమాజంలో దొంగలు
సామ్రాజ్యంలో కొంగలు
ఏమిటి యీ దుస్థితి
ఎందుకీ విషాదం
ఏమైంది పౌరుల్లో
మునుపటి ధైర్యం
సామ్రాజ్య వాదవృక్షాన్ని
సమూలంగా పెకలించిన శౌర్యం
ఎక్కడకు పోయింది
జాతి పిత
జాగృతం చేసిన ప్రజ ?

— తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి

వచ్చా! అన్నట్టు ఉన్నాయి ఆమె చూపులు.

ఆ చూపులకి అర్థం వెంటనే గ్రహించుకున్నట్టుగా చిరునవ్వు నవ్వి ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు.

''ఎంతయినా నేను పరాయిదాన్నే ! మీరు ఎందుకు అలావున్నారో నేనెలా అడిగితెలుసుకోగలను'' అన్నట్టు దీనంగా చూసింది.

'నీవు పరాయి దానివి ఎన్నటికీ కాదు. నువ్వు నా ప్రాణానివి' అన్నట్టుగా క్షణంసేపు ఆమె కళ్ళల్లోకి చూసి చిరునవ్వు నవ్వాడు. తేలికయిన మనసుతో అంది —

''మీకు ఈ రోజు తీరికేనా !''

''తీరిక అంటే ! నేను ఈ రోజు ఎవ్వరితో ఏం మాట్లాడను. నాకు పనివుంది ఎవరైనా వస్తే ఆ విషయం చెప్పి పంపివేయమని గుమస్తాతో చెప్పి వచ్చేశాను'' అంటూ నవ్వాడు.

''అలా చెప్పండి. అందుకే ఇంత తీరిగ్గా కూర్చున్నారు'' నవ్వింది.

''ఇంకేమిటి విశేషాలు ?''

''ఏవున్నాయి ! మీరే చెప్పాలి.''

''అమ్మ నీ పెళ్ళి విషయంలో కలవరిస్తూంది. నువ్వు ఏం ఆలోచించుకున్నావు ?'' సూటిగా అడిగాడు.

అతని మాటలకి వెంటనే జవాబు చెప్పలేక క్షణం తటపటాయించింది.

''ఏమిటి ఆలోచిస్తున్నావు ?'' శాంతంగా ప్రశ్నించాడు.

''ఆ ఏంలేదు'' అంటూ నవ్వడానికి ప్రయత్నించింది.

''నువ్వు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదా!''

'లేదు' అన్నట్టు తల తిప్పింది.

అతను నవ్వుతూ అన్నాడు, ''ఇంకా ఆలోచిస్తున్నావా ! ఎన్నాళ్ళు ఆలోచిస్తావు ' ఆలశ్యం అనేది ఎప్పుడూ మంచిది కాదు, ఏ విషయంలో నైనా ! త్వరగా ఒక నిర్ణయానికి రావాలి. ఆ సంగతి గుర్తు ఉంచుకో !''

రోజా తల వంచుకుని మౌనంగా విన్నది.

''రోజా ! నువ్వు నాకు ఎప్పుడు చెపుతావు ! అమ్మ అడుగుతుంటే నాకు ఏం చెప్పాలో తోచటం లేదు. నీ మనసులో వుద్దేశం తెలుసుకునే ఆవిడకు నా నిర్ణయం, నా వుద్దేశం చెప్పాలి.''

అతని మాటలకి చటుక్కున తల ఎత్తి చూసింది.

కృష్ణసుమంత్ చిరునవ్వు నవ్వాడు.

అతని కళ్ళలోకి సంతృప్తిగా చూసింది, తన అనుమానాలు అన్నీ మాయమయినట్టు. కళ్ళల్లో వింత కాంతి చోటుచేసుకుంది.

''రేపు యింటికి వస్తారు కదా !'' మెల్లగా ప్రశ్నించింది.

''వస్తాను. ఏమైనా పనివుందా !''

''రేపు చెప్తాను' తల వంచుకుని మెల్లగా చెప్పింది.

అతను మాట్లాడలేదు.

మరో పావుగంట కూర్చుని, ఆమెను యింటి దగ్గర దింపేసి అతను వెళ్ళిపోయాడు.

16

ఆరోజు హరిత ఫ్రెండ్ యింటికి వెళ్ళింది. మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్ళి ఫ్రెండ్‌చేత జాకెట్ కుట్టించుకుని, కాస్సేపు బాతాఖానీ వేసి తిరిగి బస్‌స్టాండ్‌కు వచ్చింది. బస్‌స్టాండ్‌లో ఎంతసేపు నిలబడినా ఒక్క బస్సు రాలేదు. 'ఏమిటీవేళ' అనుకుని ఆశ్చర్యపోయింది.

ఆ బస్‌స్టాండ్‌లో నిలబడిన వాళ్ళందరి పనీ అలాగే వుంది. ఆటోలో వెళ్ళిపోదాం అంటే, ఆటోలు కనిపించలేదు, రిక్షాలు కనిపించలేదు.

''ఏమైంది ఈ రోజు ! యింటికి ఎలా వెళ్ళటం!'' హరితకు దుఃఖం ముంచుకు వచ్చింది.

'ఈ రోజు వేరకపోయి బయలుదేరాను' అనుకుంది మనసులో. ఆమెకు ఏం పాలుపోవటం లేదు.

అంతలో ఓ రెడ్ చెవర్‌లెట్ ఆమె ముందు ఆగింది.

హరిత ఉలిక్కిపడి అటు చూసింది.

కృష్ణసుమంత్ చిరునవ్వుతో చూశాడు.

''బస్సు కోసం వెయిట్ చేస్తున్నారా ?''

తల ఊపింది, అవునంటూ ! అతని ముఖంలోకి సరిగ్గా చూడలేకపోతూంది.

పూవులా వికసించిన గులాబీలా జయప్రద...
పూవులా మృదుత్వం చిందించే లక్స్



జయప్రద రూపం పూవులా సొగసులు విరజిమ్మే రూపం. ఆ సౌందర్యం కోసం, ఆ పూవులాంటి మృదుత్వంకోసం ఆమెవాడేది లక్స్.
''నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా రూపొందించేది లక్స్'' అంటుంది ఆమె.

R. Jaya Prada



శుద్ధమైన, సౌమ్యమైన లక్స్–
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు.

HLL-5756

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

"బస్సులు ఆపేశారు, రిక్షావాళ్ళకి పోలీసులకి గొడవలు వచ్చాయి ఒకగంట అయింది ఆగిపోయి."

బస్‌స్టాండ్‌లో ఒకళ్ళు ఇద్దరూ అనుకుంటుంటే విన్నది. ఏమో! తనని ఏడిపించడానికి అలా అంటున్నారేమో అనుకుని పట్టించుకోలేదు. నిజమే అన్నమాట !

'ఇప్పుడెలా నేను యింటికి వెళ్ళటం' అన్నట్టు చూసింది.

"రండి. నా కారులో డ్రాప్ చేస్తాను."

ఇబ్బందిగా చూసింది 'వెళ్ళాలా మానాలా' అన్నట్టు.

అతను ఆమె సంశయించటం చూసి నవ్వాడు.

"మీరు తప్పనిసరిగా నా కారులో రావలసిందే! బస్సులుగాని, రిక్షాలుగాని, ఆటోలుగాని ఏంలేవు" అన్నట్టువుంది ఆ నవ్వుకు అర్థం. అతనితో కారులో వెళ్ళటమే మంచిది అన్నట్టు ఆమె మనసు మెత్తబడింది.

రండి, అని అతను కారు డోర్ తెరిచాడు.

సందేహించకుండా వెళ్ళి కారులో అతని పక్కని కూర్చుంది. అతని డ్రస్సునిబట్టి కోర్టు నుండి అప్పుడే వస్తున్నాడని గ్రహించింది.

"మీరు ఫ్రెండ్ ఇంటనుండి వస్తున్నారా !" మామూలుగా అడిగాడు.

'అవునని' చెప్పింది అతనివైపు ఓరగా చూస్తూ !

కృష్ణసుమంత్ చూపులు మాత్రం ఎదుటికే కేంద్రీకరింపబడి వున్నాయి. నిదానంగా కారు డ్రైవ్ చేస్తున్నాడు. ఆమెవైపు అసలు తల తిప్పి చూడలేదు.

'అన్నయ్య మద్రాసు వెళ్ళినట్టు ఈయనకి తెలుసా !' అనుకుంది మనసులో.

ఇద్దరికీ ఏం మాట్లాడాలో తోచలేదు. మౌనంగా ఉండిపోయారు. ఎవరికివారే !

ఆమె మనసులో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి.

అతన్ని అడిగితే ? 'మీకు నన్ను చేసుకోవటం ఇష్టమేనా' అని !

మువ్వల మురళి

అలా అడిగితే అతని దృష్టిలో తను చులకన అయిపోదూ !

అంతలో రెడ్ లైట్ వెలగటంతో కారు ఆగిపోయింది.

కృష్ణసుమంత్ కళ్ళు తిప్పి ఆమెను పరీక్షగా చూశాడు క్షణంసేపు.

ఉన్నట్టువుండి ఆమె అడిగింది, ఇక ఉండబట్టలేక– "మా అన్నయ్య ఈమధ్య మద్రాస్ వెళ్ళాడు, మీకు తెలుసా ?"

ఆమె మాటలకి ఆశ్చర్యంగా చూశాడు.

"అరే నాకు తెలీదే !"

"నిజంగా మీకు తెలీదా !" వస్తున్న నవ్వుని పెదవులమధ్య దాచేసుకుంటూ అడిగింది.

"నిజంగా ! ఏమిటి పనివుండి వెళ్ళారా !"

తల ఊపింది.

ఏమిటా పని అని అతను అడగలేదు. అడిగితే చెప్పేద్దామనుకుంది. అతని మౌనం చూసి ఆమెకు ఒళ్ళుమండింది.

'హం ఏం మనిషి'బడదీ దీ'లో సురేంద్రలా, మళ్ళీ ఆ సినిమా తీస్తే ఆ వేషానికి ఇతను సరిగ్గా సరిపోతాడు" అని ఊహిస్తూ తనలో తను నవ్వుకుంది.

"ఏమిటి! మీలో మీరే నవ్వేసుకుంటున్నారు?"

అతని మాటలతో చటుక్కున తలఎత్తి చూసింది క్షణంసేపు ఇద్దరి చూపులు అనురాగంతో పెనవేసుకుపోయాయి. అది సభ్యత కాదని చూపులు మరోవైపుకి మళ్ళించేడు. అంతలో రెడ్‌లైట్ కాస్త ఎల్లోగా మారి, అది కాస్త గ్రీన్‌గా మారిపోయింది. కారు మళ్ళీ బయలుదేరింది.

కారు తిన్నగా మల్లికార్జునరావు ఇంటి ముందు ఆగింది. ఆమె డోర్ తెరుచుకుని దిగి అతన్ని లోపలకు రమ్మని ఆహ్వానించింది.

"ఇప్పుడు కాదు, మరోసారి వస్తా" నని చెప్పి కారు స్టార్ట్‌చేసి వెళ్ళిపోయాడు.

కారు వెళ్ళిపోయినా అలాగే చూస్తూ నిలబడిపోయింది. కారు ఆగిన శబ్దం అయి, మగవాళ్ళ మాటలు వినిపిస్తుంటే విశాలి వీధిలోకి తొంగి చూసింది. ఎవరు వచ్చారా ! అనుకుంటూ.

అప్పుడే కృష్ణసుమంత్ కారులో వెళ్ళిపోవటం కనిపించింది. హరిత ఇంకా అలాగే నిలబడి అటే చూడటం గమనించి నవ్వు ఆపుకుంటూ అంది,

"అమ్మాయ్ ! కారు వెళ్ళి గంట అయిపోయింది. ఇంకా ఎంతసేపు నిలబడతావు అక్కడ. లోపలకు రా."

వదిన మాటలకి ఉలిక్కిపడి ఇటు తిరిగింది.

"అయ్యో రామా ! పిలిచినా వినబడటం లేదా ! ఇంకా అక్కడే నిలబడతావా ఏం !" అంటూ చెంపకు చెయ్యి చేర్చుకుని ఆశ్చర్యంగా అడిగింది.

హరిత ఆమెకు సమాధానం ఏం చెప్పకుండా లోపలకు దారితీసింది.

ఆమె వెనక విశాలి వెళ్తూ, "ఫ్రెండ్ యింటికి వెళ్తానని చెప్పి కోర్టుకు వెళ్ళావా ఏం !" అంది. ఆమెకూ తెలుసు దారిలో ఎక్కడో కనిపించి కారులో ఇంటి దగ్గర దించేశాడని. పైకి ఏమీ తెలియనట్టు హాస్యానికి ఆడపడుచుని ఉడికించ సాగింది.

హరిత మాట్లాడలేదు. రోజూలా వదిన మాటలకి కోపం రావటంలేదు. ఆమెకు ఆ మాటలు చెవుల్లో అమృతం పోసినట్టు వినిపించసాగాయి. అతన్ని, తనని కట్టి బంధిస్తున్నట్టుగా తోచాయి ఆ మాటలు.

"కారులో ఇద్దరూ ఏంమాట్లాడుకున్నారు!" మాటకు మాటా సాగదీస్తున్నట్టుగా అడిగింది.

"అంత రహస్యం అయితే దాచుకోమ్మా ! చెప్పొద్దు."

హరితకు మధురమైన ఊహలూ పరంపరగా ఆమెను చుట్టేసి ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే, మౌనంగా తన గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకుంది.

విశాలి నవ్వుకుంది, అతను అంటే ఆడపడుచుకు కూడా ఇష్టమే అని గ్రహించి.

మల్లికార్జునరావు ఇంటికి వచ్చిన తరువాత ఆ రాత్రి తల్లిద్వారా అసలు విషయం తెలుసుకుని, తనలో తను నవ్వుకున్నాడు.

"మీ చెల్లెలు ఎంతో అమాయకురాలు అనుకున్నారు పాపం !" అంది విశాలి భర్త భోజనం చేస్తుంటే.

మల్లికార్జునరావు నవ్వాడు చెల్లెలివైపు చూస్తూ !


"చూపుల సంకెళ్ళు వేసి అంత మనిషిని బంధించేసింది మీ చెల్లెలు. అబ్బో ! ఇకనేం" అంది నవ్వుతూ.

హరిత చెంపలు కెంపులయ్యాయి. వంచిన తల పైకి ఎత్తలేకపోయింది. ఆ రోజు అంతా నవ్వులతో, హాస్యాలతో త్వరగా పడుకోలేదు ఎవ్వరూ !

/సమాప్తం/



మనిషి



దేస్రాజి

"ఒక్కసారి అద్దాలు తుడవటం ఆపి పాపకి పాలు పడతావురా గోపీ!" లలితమ్మగారి కంఠం గోపాల్ చెవికి కంచు గంటలా వినిపించింది.

గోపాల్ పళ్ళు నూరుకుంటూ కోపాన్ని అణగదొక్కి "అలాగేనండి" అంటూ పాప దగ్గరకు నడిచాడు.

గోపాల్ వారాలు చేసుకొని చదువుకుంటున్నాడు. తల్లీ, తండ్రీ చనిపోగా ఒక్కడే మిగిలిపోయాడు ఈ ఏకైక సంతానాన్ని బంధువులు కొన్నాళ్ళు పోషించి "నేనెందుకు పోషించాలంటే, నేనెందుకు పోషించాలని" తగవులాడుకొని వదిలేసారు. పొట్ట గడవక కొన్నాళ్ళు బస్సుల్లోనూ, లారీల్లోనూ క్లీనర్‌గా పనిచేసాడు. కాని గోపాల్‌కి చదువంటే ఉన్న విపరీతమైన ఆసక్తివల్ల ఆ పనుల్లో యిమడలేక ఎలాగైనా చదువు కొనసాగిద్దామని పట్టుదలగా ఇల్లిల్లు తిరిగి, అభిమానాన్ని చంపుకొని కొందరి ఇళ్ళలో వారాలకు కుదిరాడు. అలా వారాలు చేసుకుంటూ ఇంటర్‌లోకి వచ్చాడు.

"ఏమిట్రా ఆ పరధ్యానం? పాప గుక్కపెట్టి ఏడుస్తోంది. పని వాళ్ళంతా పనుల్లో వచ్చారు. వారానికో రోజు ఠంచనుగా తిండికొస్తావ్. కాస్త పని సాయం చెయ్యమంటే కదలవు. నేనలా గుడి కెళ్ళొస్తా, పాపను ఆడిస్తూ ఉండూ." అంటూ లలితమ్మ పట్టుచీర గరగర లాడించుకుంటూ వెళ్ళిపోయింది.

గోపాల్‌కి మండిపోయింది. ఇంట్లో ఇద్దరు నౌకర్లున్నారు, తనకే పని చెప్పాలా? ఉట్టినే తిండిపెట్టడమే నన్న దుగ్ధ. లలితమ్మ భర్తకి ఏ మూలో కొంచెం జాలి ఉండటంవల్ల వారానికో రోజు తన తిండికి ఒప్పుకున్నాడుగాని, ఈ లలితమ్మ అయితే వీధిలోంచే బయటకు గెంటేది.

గోపాల్ భోజనం చేసే మరో ఇల్లు ఎకౌంటెంట్ రాఘవయ్యది. ఆయన గోపాల్‌కి ఆదివారం ఏర్పాటు చేసాడు. దానికి కారణం ఉంది. రాఘవయ్య ఆఫీసులో చేయగా మిగిలిన వర్క్ ఆదివారం ఇంటికి తెచ్చుకుంటాడు. గోపాల్‌కి ఆదివారం శెలవు. ఉదయాన్నే రప్పించి కొన్ని కూడికలు, తీసివేతల్లాంటి లెక్కలు అప్పగించి రాఘవయ్య భార్యతో సినిమాకో, షికారుకో వెళ్ళేవాడు. ఆ విధంగా తిండిపెట్టిన దానికి సరైన పని చేయించుకుంటాడు రాఘవయ్య.

గోపాల్ వారాలు చేసుకునే మరో ఇల్లు ఒక భూస్వామిది. ఆయనకు పల్లెలో చాలా మాగాణి భూములున్నాయి. కాని పట్నంమీద మోజుతో భూముల్ని కౌలుకిచ్చి పట్నంలో ఇల్లు కొనుక్కుని స్థిరపడ్డాడు. భూస్వామి భార్య పల్లెటూరి నుంచి రావటంవల్ల కాబోలు గోపాల్‌కి ఎంతో శ్రద్ధగా వడ్డించేది. అప్పుడప్పుడు పిండివంటలు కూడా వడ్డించేది. భూములవల్ల వాళ్ళకి బాగా ఆదాయం వచ్చేది. ఆవిడకు కంట కాసులపేరు, వడ్డాణం లాంటి పాత నగలు చాలా ఉన్నాయి. పండగల్లో అవి వేసుకొనేప్పుడు గోపాల్ చూసేవాడు. "ఇవన్నీ పేదవాళ్ళకు భూములు పంచకపోవటంవల్ల అనుభవిస్తున్న సంపదే కదా!" అని లోలోన అనుకొనేవాడు. తమ హక్కులను మరొకళ్ళు అనుభవిస్తున్నట్టు అనిపించేది గోపాల్‌కి.

గోపాల్ వారాలు చేసుకొనే మరో ఇల్లు తన క్లాస్‌మేట్ రమణది. రమణ తండ్రి ఏదో ఆఫీసులో ప్యూన్. బాగా చితికిపోయిన కుటుంబం. అయినా, రమణ తండ్రి గోపాల్‌కి తన ఇంట్లోనే బస ఏర్పాటు చేసాడు. గోపాల్, రమణలు క్లాస్‌మేట్సే కాకుండా రూమ్‌మేట్సు కూడా అయ్యారు. రమణ తండ్రికి గోపాల్‌లో నచ్చిన గుణం, వారాల ఇళ్ళల్లో పనులుచేసి అలసిపోయి వచ్చినా, అర్ధరాత్రి వరకూ శ్రద్ధగా కూర్చొని చదివేవాడు. అందుకే ఫస్టుమార్కులన్ని గోపాల్‌వే. కాని, రమణ ఎక్కువ సినిమాలని, షికార్లని తిరిగేవాడు. ఫలితంగా పరీక్షల్లో తప్పి గోపాల్ కంటె వెనకబడిపోయాడు. రమణ తండ్రి గోపాల్ తెలివితేటలు, శ్రద్ధా చూసి ముచ్చటపడి అప్పుడప్పుడు బట్టలు కుట్టించేవాడు. రమణ సరిగ్గా చదువుకొనేలా చూడమని గోపాల్‌తో ఎప్పుడూ అనేవాడు. కాని గోపాల్ మాట రమణ వింటేగా!

మరో ఇల్లు ఒక పెద్ద ఆఫీసర్‌ది. ఆ ఇంట్లో అంతా నిశ్శబ్దంగా వుంటుంది. వంటవాడే గోపాల్‌కి వడ్డించేవాడు. కాని ఎప్పుడు వెళ్ళినా ఆ ఆఫీసర్‌గాని, భార్యగాని సరిగ్గా పలకరించేవారు కారు. గోపాల్ అహం దెబ్బతినేది. "డబ్బుందని వాళ్ళకెంత అహంకారం? పేదవాళ్ళతో మాట్లాడితే వాళ్ళ హోదా తగ్గిపోతుంది కాబోలు. ఈ అంతరాలు సమసిపోయే రోజు రావాలి." గోపాల్ ఆవేశపడేవాడు.

మరో ఇల్లు ఒక "బిగ్‌షాట్"ది. ఏదో ఫిలిమ్ డిస్ట్రిబ్యూషన్ కంపెని వుంది. మూడు కార్లు, రెండు బంగళాలు ఉన్నాయి. అతను నెలకు పది రోజులు మద్రాసులోనే ఉంటాడు గోపాల్‌కి "ఔట్‌హౌస్"లో వడ్డించేవారు. అది అవమానంగా అనిపించింది. వాళ్ళింటికి రోజూ పదిమందైనా అతిథులు వస్తూంటారు. అందరికి ఆ పెద్ద హాల్లో డైనింగ్ టేబుల్‌మీద వడ్డిస్తారు. తనకు ఒక్క రోజైనా పెట్టకూడదా? ఈ కార్లు, డబ్బు శాశ్వతమా? అసలు ఈ సంపదంతా

తనలాంటి బీదవాళ్ళ పొట్టలు కొట్టడంవల్ల సంపాదించినదే కదా. ఏదో ఎంగిలిచేత్తో కాకికి విదిలించినట్లు విదిలిస్తున్నారేతప్ప బీదవాళ్ళను ఆదరించటం తమ నైతిక బాధ్యత అనుకోవటం లేదు. ఈ ధనవంతుల పొగరు అణిగే రోజు వస్తుంది పేదవాళ్ళంతా తిరగబడి వాళ్ళ ఆస్తుల్ని స్వంతం చేసుకొని మరో ప్రపంచం స్థాపించే రోజు వస్తుంది. గోపాల్ ఆలోచనలు రాబోయే విప్లవాన్ని ఊహించుకుంటూ, అందులో తన పాత్ర గురించి ఆలోచిస్తూ సాగేవి.

* * *

అది ఈమధ్యనే కలెక్టర్‌గా ఎపాయింట్ అయిన మదన్‌గారి బంగళా. సబ్ కలెక్టర్‌గా విపరీతమైన ప్రభుత్వ సేవ చేసినందుకు ప్రభుత్వం మెచ్చి కొద్ది నెలల క్రిందటే మదన్‌ని జిల్లా కలెక్టర్‌గా వేసింది. బంగళా ఎప్పుడూ ఆశ్రిత జనం రాకపోకలతో ఎప్పుడూ సందడిగా ఉంటుంది. లైసన్స్‌ల కోసం, పర్మిట్ల కోసం, రికమండేషన్స్ కోసం, ప్రారంభోత్సవాల కోసం ఒకటేమిటి శ్రీవారి అనుమతి లేనిదే జిల్లాలో ఏ కార్యక్రమం ప్రారంభం కాదు. తమకు ఉపయోగపడని మనిషిని పురుగుల్ని విదిలించినట్లు విదిలించేస్తారు. తన పదవికి ముప్పు రాకుండా వారానికోసారైనా రాజధాని వెళ్ళి మంత్రుల దర్శనం చేసుకొని తనకొచ్చిన "దక్షిణ పళ్ళెం"లోని చిల్లరను కొంచెం వారికి సమర్పిస్తారు. తీర్థ ప్రసాదాలను సేవించి తిరిగి జిల్లాకొచ్చి క్రింది ఉద్యోగుల్లో ఎవరికైతే ట్రాన్స్‌ఫర్ కావాలో వాళ్ళను తొక్కిపెట్టి, అక్కర్లేనివారికి ట్రాన్స్‌ఫర్ చేయిస్తారు. ఇక వారూ, వీరూ శ్రీవారి బంగళా చుట్టూ ప్రదక్షిణలు ప్రారంభిస్తారు దక్షిణలతో.

సామాన్యుల సంగతి సరేసరి. ఏ లేబర్ యూనియన్ లీడర్ అయినా తనను కలుసుకోవటానికొస్తే మూడురోజుల ప్రదక్షిణ అనంతరం కేవలం ఐదు నిముషాలు ఇంటర్వ్యూ ఇచ్చి వాళ్ళు చెప్పేది అలవోకగా విని పంపేస్తారు.

శ్రీవారికి ఐదేళ్ళ క్రిందట వివాహం అయింది. భార్య ఒక పెద్ద ఇండస్ట్రియలిస్టు కుమార్తె.

ఓ చల్లని సాయంత్రం శ్రీవారు తన ఏ.సి. రిసెప్షన్ రూమ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్యూన్ వచ్చి ఎవరో ఆశ్రితులు వచ్చినట్లు చెప్పాడు. ఒక్కొక్కరినే లోపలికి పంపమన్నారు.

మొదట వచ్చిన వ్యక్తి దాదాపు అరవై ఏళ్ళుంటాయి. సామాన్యమైన దుస్తులు, అవీ మాసున్నాయి. శ్రీవారి ముఖంలో కళ తప్పింది. ఇటువంటి వారినెందుకు పంపుతావని ప్యూన్‌మీద కసురుకోబోయి ఎందుకో నిగ్రహించుకొన్నారు. "ఓహో రామయ్యా ... నువ్వా ... ఏమిటి మళ్ళీ వచ్చావ్ ?" అనడిగారు.

"అదే బాబా! తమరికి పూర్వమే విన్నవించుకొన్నాను. నేను రిటైర్ అయిపోయాను. అబ్బాయి రోడ్ యాక్సిడెంటులో పోయాడని చెప్పాను. అయిదుగురు మనుమలు. ఇంకా ఎవరూ చేతికి అందిరాలేదు. నేనేదో కూలిచేస్తూ సంపా

మ నిషి

దిస్తున్నాను. అయినా ఈ రోజుల్లో ఎక్కడ సరిపోతుంది బాబూ ? ఏదో పెద్దమనువడు అందొచ్చే వరకూ తమ ఆఫీసులోగాని, ప్రయివేటు కంపెనీలోగాని చిన్న జాబ్ ఇప్పించగలరని ... " వృద్ధుని కళ్ళ నుంచి నీరు ఉబికింది. గొంతు వణికింది.

"రామయ్యా! ఇదివరకే చెప్పాను, ఏజ్ దాటిపోవటం వల్లనే నిన్ను రిటైర్ చేసారు. మరి నేనైనా ఎలా ఇప్పించగలను ?" అన్నారు కలెక్టర్‌గారు.

"పోనీ తమ ఇంట్లో కొన్నాళ్ళపాటు నౌకరుగా ... " వృద్ధుని మాటలు పూర్తికాలేదు.

"అదెలా వీలవుతుంది రామయ్యా? ఆఫీసులో ప్యూన్లే ఇంటికొచ్చి పని చేస్తున్నారు. ఇంట్లోనూ అవసరం లేదు. ఏదో నీ తృప్తికొద్ది మళ్ళీ రమ్మన్నానుగాని ఇక నన్ను విసిగించక, పిల్లల్ని ఉచిత భోజనం పెట్టే హాస్టల్లో చేర్పించు. నువ్వూ, కోడలు కూలి చేసుకోండి. కష్టపడాలి రామయ్యా ... కష్టపడందే మనిషి పైకి రాలేడు ... " శ్రీవారి ఉపన్యాసం వినే ఓపికలేక కాబోలు సంభాషణ సగంలోనే శలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

తరువాత వీరాస్వామి అనే వృద్ధుడు లోపలికి వచ్చాడు. శ్రీవారి ముఖం చికాకుతో మరింత ముడివడింది. వృద్ధునికి జుత్తుపండిపోయి కళ్ళు కూడా సరిగ్గా ఆనడంలేదు. తడుముకుంటూ ప్యూన్ చూపించిన చోట వచ్చి కూర్చున్నాడు. పలకరింపుల తర్వాత ప్రారంభించాడు, "తమరికి మనవి చేసాను. ల్యాండ్ సీలింగ్‌లో భూములు చాలామటుకు పోయాయి. కొడుకులు పెద్ద చదువులు చదివినా ఉద్యోగాలు రాక, వ్యవసాయం చేతకాక, మిగతా భూములు కరిగిపోయాయి. ఇప్పుడిద్దరు కొడుకులు నిరుద్యోగులు బాబు. పెద్దకొడుకు ఏదో పుస్తకాల షాపులో పని చేస్తున్నాడు. ఆ రెండోవాడి గురించే నా బెంగ. జిల్లాలో "రేషన్" వస్తోందని తెలిసి తను డిపో పెడతానని ఆశపడుతున్నాడు బాబు. తమరు కరుణించి లైసెన్స్ ఇప్పిస్తే ఇక నాకు బెంగ తీరిపోతాది." వీరాస్వామి పై పంచతో ముఖం తుడుచుకొని ఆశగా చూసాడు. శ్రీవారు క్షణం ఆలోచించారు. "అప్పుడే లైసెన్స్‌లు అందరికీ ఇచ్చేసాం వీరాస్వామీ! ఇప్పుడిక లాభంలేదనుకుంటాను" అన్నారు. వీరాస్వామిలో ఆశ చావలేదు.

"ఏదో తమతో ఉన్న పూర్వ పరిచయంవల్ల అడుగుతున్నాను. మరోలా అనుకోకండి. తమరు తలుచుకుంటే ఏదైనా జరుగుతుంది..." నసిగాడు వీరాస్వామి.

"అబ్బే! అటువంటి ఆశలు పెట్టుకోకు. నేను కలుగజేసుకుంటే బాగోదు. అది డి. ఎస్. ఓ కి డి. ఆర్. ఓ కి సంబంధించిన విషయం. మరోసారి ఎప్పుడైనా కనిపించు." వీరాస్వామి నిరాశనిండిన, బరువైన గుండెతో లేచాడు. ఇంతలో బైట కారు ఆగిన చప్పుడు వినిపించింది. ప్యూన్ కంగారుగా లోపలికొచ్చి, "సార్! సేఠ్ చమన్‌లాల్ వస్తున్నారు." వార్త అందించాడు. శ్రీవారు చిరునవ్వు నవ్వి, "సరే, ఆయన్ని మర్యాదగా లోపలికి తీసుకురా. మిగతావార్ని పంపేయ్. ఇవాళ ఇంకెవర్నీ చూడను" అని ఆర్డర్ జారీ చేసారు.

చమన్‌లాల్ నూటాయాభై కిలోల భారీ శరీరాన్ని ప్రయాసతో మోసుకుంటూ లోపలికి వచ్చాడు. శ్రీవారు సీటులోనుంచి లేచి "అయియే సేఠ్‌జీ ... ఏమిటి ఫోన్ చేయకుండా తమరే వచ్చారు ? ఫోన్‌లో చెబితే మీ పని చేసిపెట్టేవాడ్నిగా" అన్నారు ప్రసన్న వదనంతో.

చమన్‌లాల్ తన భారీ శరీరాన్ని సోఫాలోకి చేరవేసి, ప్యూన్ తెచ్చిన కూల్‌డ్రింక్ త్రాగి ఆయాసం తీర్చుకున్నాడు.

"మీ బీబీ క్షేమంగా ఉన్నారా? మీ బేటా ఆడుకుంటున్నాడా ? కనిపించడేమిటి ? మీది ఎక్కువ వక్త్ (సమయం) తీసుకోను. మా దామాద్ (అల్లుడు) రేషన్ డిపో గురించి రాక తప్పలేదు. మేము ఫోన్ చేస్తే ఏమి బాగుంటాది? మీది 'దర్శన్' చేసినట్లు అవుతుందని వచ్చాను" అన్నాడు సేఠ్.

"ఎంతమాట ' రేషన్ డిపో గురించేనా, ఇప్పుడే సెటిల్ చేస్తాను. మీ తరువాతే ఎవరికైనా... మీ రక్తపోటు ఎలావుంది ... ?" కుశల ప్రశ్నలు వేసాడు.

"ఏం తగ్గటం సార్ ... ప్రాణం పోతావుంది. మా దూరపు బంధువు ఈ మధ్యనే రిటైర్ అయ్యాడు. ఇంట్లో ఏమి తోచక కూర్చున్నాడు. కాలక్షేపానికి ఏదైనా ఉద్యోగం వేయించమని నన్ను చంపుతున్నాడు. వాడికి ఏదైనా ... " అర్థోక్తిగా ఆగాడు.


"మీరు అడగటం నేను కాదనటమూనా !" అని శ్రీవారు ఫోన్ ఎత్తి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు క్షణాల్లో తాకీదులు అందించారు.

"అచ్ఛా సాబ్ ... తమరి పలుకుబడి కళ్ళారా చూస్తిని. చాలా ఖుషీ అయింది. మీ బీబీజీకి ఈ చిన్న బహుమతి ఇవ్వండి." అంటూ సేఠ్ ఒక చిన్న నగపెట్టెను కలెక్టర్‌గారి టేబుల్‌మీద ఉంచాడు. శ్రీవారు విప్పిచూసారు. తళతళ మెరుస్తోంది నెక్లెస్. "అన్నీ వజ్రాలు సాబ్" సేఠ్ ఆనందంగా అన్నాడు. శ్రీవారు మైమరచిపోయారు. "సేఠ్‌జీ ఎందుకింత శ్రమ తీసుకున్నారు ?"

"ఎంతమాట. మీ బీబీజీకి ఇది నా బహుమతి అంతే!" అంటూ, శలవు తీసుకొని గుమ్మంవైపు కదిలారు సేఠ్.

పేదవర్గం ప్రతినిధి గోపాల్, ధనికవర్గం ప్రతినిధి మదన్. చిత్రమేమిటంటే గోపాల్ పెరిగి పెద్దవాడై మదన్‌గా కలెక్టర్ పొజిషన్‌కొచ్చాడని, అతని అసలు పేరు మదన్‌గోపాల్ అని, తనకు ఉద్యోగం ఇప్పించమని వచ్చిన రామయ్యే పూర్వాశ్రమంలో మిత్రుడు రమణ తండ్రి అని, వీరాస్వామే పూర్వం మదన్‌గోపాల్‌కి వారాలు ఏర్పాటు చేసిన భూస్వామి అని తెలిస్తే మానవ స్వభావం ఎంత చిత్రమైనదో, వర్గ స్వభావం మరెంత విచిత్రమైనదో అని ఆశ్చర్యం కలుగకమానదు.

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



అందితే జుట్టు - అందకపోతే కాళ్ళు

లారీ క్లీనర్ గవర్రాజు (రాళ్ళపల్లి) లల్లాయి పాడుకుంటూ, సినిమా హీరో మోహన్ ఇంట్లోకి తిన్నగా వెళ్లబోయాడు అతని స్పీడుకి గేటువద్ద బీడీ కాలుస్తూ కునికిపాట్లు పడుతున్న గూర్ఖా చివాలున లేచి అడ్డుపడి, "కౌన్ రే తుమ్?" అన్నాడు.

గవర్రాజు ఎంతో తాపీగా "అబ్బ! నేనిప్పుడు తుమ్మలేనయ్యా. చిరాగ్గుంది. ఇప్పుడు అట్టాటి పని పెట్టమాక," అని తప్పుకొని ముందుకు పోబోయాడు.

"అరే శైరో! సాబ్ అందర్ నహీహై," అంటూ గవర్రాజును ఓ తోపు తోశాడు గూర్ఖా.

"నీ సాబ్ ఎవడిక్కావాలిరా గొట్టం? వన్నే తోస్తావురా నాయాలా? అది కాదురా, సన్నాసీ! మా నాగరాజుని మీ ఓళ్ళు కారెక్కించి తీసుకొచ్చారని పోలీసోళ్ళు చెప్పారు. పోలీసోళ్ళు అబద్ధం చెప్తారేమిటీ?" అని గూర్ఖా ప్రసన్నం అయ్యాడో — లేదోనని ఆగి చూశాక "మా నాగరాజుతో చెప్పి, నీకో కప్పు టీ తాగిస్తా. మరి వస్తా," అంటూ దర్జాగా లోపలికి వెళ్లబోయాడు గవర్రాజు. గూర్ఖా చేతికర్రతో ఒకటిచ్చాడు. "అయ్యబాబోయ్! ప్రాణం జల్‌మనిపోయింది గదరా నా కొడకా! ఆ మొకం సూడు—గాడిగేదెలా మొకం నువ్వూనూ," అన్నాడు. గూర్ఖాకి భాష అర్థంకాక ఒళ్ళుమండి, కాలితో ఓ తన్ను తన్నాడు. గవర్రాజు ప్రాణం గిలగిల్లాడింది. వాడు తలచుకుంటే తన ఎముకలు పులుసులోకి మిగలవని తెలిసిపోయింది. ఇక కాళ్ళబేరమే శరణ్యమని, "ఇయ్యాల ఎందుకో నీమీద కోపం రాడంలేదురా! అందుకే బతికిపోతున్నావు. లేకపోతే, నిన్ను క్తైమా చేసుకొని తినుండేవాడ్ని. నీ మోకాలు పొయ్యిలో పెట్టి ఉండేవాడ్ని. రానీరా మా నాగుల్ని. ఆడిలో సెప్పి, నీ ఉద్యోగం పీకింసెయ్యకపోతే నేను వర్రాలాజు కొడుకు గవర్రాజుని కాదు," అన్నాడు. అతన్ని గూర్ఖా గేటుకు అల్లంతదూరంలో పారేశాడు. కిందపడ్డా మట్టి దులుపుకోకుండా "ఇక్కడ కూసుంటా్రనా! గేటు దాటి రారా! నీకు దమ్ములుంటే ఇవతలి పక్కకి రారా! రారా!" అన్నాడు గవర్రాజు. ఇక అతని సవాల్ పట్టించుకోకుండా లోపలికి వెళ్లిపోయాడు గూర్ఖా.

గవర్రాజు దర్జాగా మీసం మెలివేశాడు.

'నాగమల్లి'లో మల్లిక

దేవదాస్ కనకాల దర్శకత్వంలో డి. భాస్కరవర్మ నిర్మించిన వి. ఆర్. ఇంటర్నేషనల్ వారి "నాగమల్లి" చిత్రం ఆగస్టు 22న విడుదలవుతుంది. చంద్రమోహన్ (ద్విపాత్రలు), సరికొత్త తార మల్లిక, దీప, రాళ్ళపల్లి, వంకాయల, సాక్షి రంగారావు, పద్మ, అల్లు రామలింగయ్య, రంజిత్, రాజేశ్వరి, పి. ఎల్ నారాయణ, దేవదాస్ పాల్గొన్నారు. కె. శ్రీనివా కథకు జంధ్యాల మాటలు రాశారు. వేటూ గీతాలకు రాజన్ – నాగేంద్ర బాణీలు కూర్చారు కె. సూర్యనారాయణరాజు నిర్వహణ, ఆర్. ఎం భల్లా ఛాయ, తోట తరణి శిల్పం, కె. రవీంద్ర బాబు కూర్పు ఇతర హంగులు.

పంపిణీదారులు నిర్మించే ద్విభాషా చిత్రం

కర్నాటక ప్రాంతంలో తెలుగు చిత్రాల ఎక్కువగా పంపిణీచేసే ప్రముఖ సంస్థ అజంత మూవీస్. దీని అధినేత ఎ. ఆర్. రాజు కన్నడంలో నిర్మించిన "సహోదరర సవాల్" ఆధారంగా తెలుగులో "అన్నదమ్ముల సవాల్" చిత్ర తయారైంది. ఎ. ఆర్. రాజు ఫిబ్రవరిలో ఓ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో ప్రారంభించబోతున్నారు. మార్చి నెలకే షూటింగ్ పూర్తవుతుంది. సత్యం సంగీత దర్శకుడు. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. ఎ. రామకృష్ణరాజు, ఎ. ఎల్. శ్రీనివాసమూర్తి సహ నిర్మాతలు. అజంతా కంబైన్స్ పతాకంలో నిర్మాణం. చిరంజీవి హీరో.

సినిమా

—జి. వి. జి



కృష్ణ, జయప్రద

గందరగోళంలో సరికొత్త తార

"మా హీరోయిన్ ఈ సంవత్సరం బి.ఎస్‌సి ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది," అన్నారు నిర్మాత ఎం. కె. మావుళ్ళయ్య. ఈయన సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నిర్మించే "గందరగోళం" చిత్రం హీరోయిన్ అసలు పేరు ఝాన్సీ. కాని, ఆ పేరు గల నటి మరొకరున్నందువ ఈ హీరోయిన్ పేరును శిల్పగా మార్చినట్లు చెప్పారు మావుళ్ళయ్య. శిల్ప స్విమ్మింగ్, భరతనాట్యం నేర్చుకుంటోంది.

వంశవృక్షం

"జూలై 17 నుంచి 31 వరకు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ, ఐ. ఎల్. టి. డి. క్వార్టర్స్‌లో జరిగే షూటింగ్‌తో పూర్తయినట్లే," అన్నారు బాపు దర్శకత్వంలో వంశీకృష్ణ మూవీస్ పై చిత్రాన్ని నిర్మించే జి. హరిశ్చంద్రారెడ్డి, ఎ. రాఘవరెడ్డి. ఒకే షెడ్యూల్‌లో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న ఈ చిత్రానికి సాహిత్య అకాడమీ బహుమతి పొందిన డాక్టర్ ఎస్. ఎల్. బైరప్ప కన్నడ నవల ఆధారం. కన్నడ చిత్రం ఇదివరకే తయారైంది. "శంకరాభరణం" తర్వాత జె. వి. సోమయాజులు మరో మరపురాని భూమికలో కనిపిస్తారీ చిత్రంలో. అనిల్‌కుమార్ అనే హీరో కూడా పరిచయం గావింపబడుతున్నాడు. జ్యోతి నాయిక. కాంతారావు, ముక్కామల, ఝాన్సి, ధనశ్రీ, జానకి, జిత్‌మోహన్ మిత్రులతో పాటు వంశీకృష్ణ అనే నాలుగేళ్ళ పాప నటన ప్రత్యేకాకర్షణ అని నిర్వాహణ బాధ్యతలు వహించే బాలకృష్ణారెడ్డి చెప్పారు. ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలకర్త. సి. నారాయణరెడ్డి గీతాలకు మహదేవన్ బాణీలు కూర్చారు. బాబా ఆజ్మీ ఛాయాగ్రాహకుడు. కె. వి. రావు సహకార దర్శకుడు. అక్టోబర్ 16న విజయదశమికి విడుదలవుతుంది.


'వంశ వృక్షం'లో అనిల్‌కుమార్, జ్యోతి



గోదారి బుల్లోడు

దర్శకుడు గిరిధర్ తమ్ముడు గెద్దాడ ఆనందబాబు తొలిసారిగా కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం నిర్వహించే గోదావరి సినీ ఎంటర్‌ప్రైసెస్‌వారి పై తొలి చిత్రంలో నూతన్‌ప్రసాద్ ప్రధాన పాత్రధారి. శ్రీధర్, కె. వి. చలం, సారథి, హేమసుందర్, అనంతబాబు, ఎర్రంనేని చంద్రమౌళి, టైగర్ దాదా, రవిబాబు, శశిధర్, గౌతమ్‌కుమార్, ప్రేమ్‌దాస్, కృష్ణారెడ్డి, ప్రభ, అమరావతి, చిన్ని, పొన్ని ముఖ్య పాత్రలు ధరిస్తారు. జాలాది రాసిన తొలి పాట జూలై 25న రికార్డ్ చేయబడింది. సత్యం సంగీతం, సుబ్రహ్మణ్యం ఛాయ, రాజు నృత్యాలకు దర్శకత్వం వహిస్తున్నారు. "ఆగస్ట్ 22న తూర్పు గోదావరిజిల్లా గంగవరంలో షూటింగ్ మొదలెడుతున్నాం. కపిలేశ్వరం, కోటిపల్లి పరిసరప్రాంతాలలోనూ జరుగుతుంది," అని వివరించారు నిర్మాతలు జి. సుజాతానాయుడు, కె. సుగుణారామిరెడ్డి.




స్త్రీ మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో!
అందులో విమల్ ఒకటి.
100% పాలియెస్టర్ చీరలు.

సినిమా



'రామాయణంలో పిడకలవేట'లో దీప, సావిత్రి

ప్రేమ సింహాసనం

ఎన్. టి. ఆర్,తో బీరం మస్తాన్‌రావు కథ, దర్శకత్వంలో కె. విద్యాసాగర్, ఎం.కామ్ నిర్మించే తిరుపతి ఇంటర్నేషనల్‌వారి "ప్రేమ సింహాసనం" చిత్రనికి జూలై 10న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. ఎన్. టి. ఆర్, సరసన కె. ఆర్. విజయ, రతి నటిస్తారు. మంజుభార్గవి, సత్యనారాయణ, మోహన్‌బాబు, నాగభూషణం, నూతన్‌ప్రసాద్, పి. యల్. నారాయణ ఇతర పాత్రధారులు. జంధ్యాల, చక్రవర్తి, పి. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, నరసింహారావు, వై. నాగేశ్వరరావు, ప్రసాద్ ప్రభృత సాంకేతిక వర్గంతో కె. ప్రభాకరరావు సమర్పిస్తారు.

గజదొంగ

ఎన్. టి. ఆర్‌తో విజయదుర్గా ఆర్ట్ పిక్చర్స్ వారి పై చిత్రాన్ని కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో చలసాని గోపి, కె. నాగేశ్వరరావు నిర్మిస్తున్నారు. జూలై 20న ప్రారంభోత్సవం జరిగింది. జయసుధ, శ్రీదేవి, గుమ్మడి, సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, కాంతారావు, పి. ఎల్. నారాయణ, పండరీబాయి, పుష్పలత, జయమాలిని వగైరా నటవర్గం. సత్యానంద్, చక్రవర్తి, వేటూరి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, నరసింహారావు, నాగేశ్వరరావు, వి. సత్యనారాయణరెడ్డి ప్రభృత సాంకేతికవర్గంతో జి. వి. కృష్ణారావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, జి. వెంకటరత్నం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



'సుశీల'లో రతీదేవి, కృష్ణప్రియ

కూర్మావతారం కూనిరాగాలు

స్కూలుకు పిల్లల్ని ఆలస్యంగా తీసుకొచ్చింది ఆయా' తాయారు (రమాప్రభ). హెడ్మాస్టర్ కూర్మావతారం (నాగభూషణం) దారికి అడ్డంగా నిలుచున్నాడు.

"దణ్ణాలు, అయ్యగారూ! పిల్లలొచ్చారు. వారి తప్పుకోండి," అంది తాయారు.

"తప్పుకోనుగాక తప్పుకోనని చెప్పి నిబ్బరంగా నివ్వవించుకుంటున్నాను. పాఠశాలకి రావలసిన సమయం ఏమిటని చెప్పాలని ప్రశ్నిస్తున్నాను. ఆలస్యంగా వచ్చిన వీళ్ళను పాఠశాలలో అడుగు పెట్టనివ్వనని చెప్పేసని నొక్కి వక్కాణిస్తున్నాను. ఇళ్ళకు పొమ్మను వెధవాయిల్ని," అన్నాడు కూర్మావతారం.

"బోల్డు జీతాలుగట్టి పిల్లల్ని పంపించేది స్కూల్లో కూకోబెట్టడానికేనండీ. మళ్ళీ ఇంటికి పంపించటానికి కాదు. ఇంతకీ, లోపలికి రానిస్తారా — లేదా?"

"రానివ్వనని చెప్పేసని ఉద్ఘాటిస్తున్నాను."

"రానివ్వరూ? సరే ... ఈ రోజే మీకు పోటీగా ఈ చెట్టుకిందే ఒక స్కూలు పెడతాను. నెలకి జీతం ఎంతో తెలుసా? రూపాయి ... మీ స్కూలు పిల్లలంతా మా స్కూలుకొచ్చి చేరిపోతారు. ఆ తరువాత మీకు జీతాలు రావు. జీతాల్రాకపోతే ఇల్లు గడవదు. మీకు రోగాలు రొచ్చులు వస్తాయి. మీ ఆవిడ మిమ్మల్ని వదిలి పుట్టింటికి పారిపోతుంది. తమరు బస్స్టాండులో మూటలు మోసి, పావలా డబ్బులు సంపాదించి, ఒక బన్నుతిని, సింగిల్ టీ తాగి బతకాల్సొస్తుంది."

కూర్మావతారం గుండె వేగంగా కొట్టుకో సాగింది. "వద్దు. భవిష్యత్తును అంత దారుణంగా చిత్రించవద్దని చెప్పేసని మనవి చేసుకుంటున్నాను ... ఒరేయ్, క్రూర రాక్షసులూ! రండి — రండని చెప్పేసని ఆహ్వానిస్తున్నాను. రండి!" అంటూ కూనిరాగాలు తీశాడు.

"పదండిరా!" అంది తాయారు.

కూర్మావతారం ముఖం కూష్మాండం మంత్రైంది.



'కదలివచ్చిన కనకదుర్గ'లో ప్రసాద్‌బాబు, కవిత

కె. శివలింగేశ్వరరావు సమర్పణగా విజయ బాపినీడు నేతృత్వంలో జి. రామమోహనరావు దర్శకత్వం వహించిన కె. జి. పి. ప్రొడక్షన్స్ "గూటిలోని రామచిలుక"లో మురళీమోహన్, మోహన్‌బాబు, నూతన్‌ప్రసాద్, సరిత, హలం, మమత, అనిత, నిర్మల పాల్గొన్నారు. జంధ్యాల మాటలు, వేటూరి, జాలాది పాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, గోపాల్‌రెడ్డి ఛాయ, కళాధర్ శిల్పం నిర్వహించారు.

సుప్రభాత ఆర్ట్ ప్రొడక్షన్స్

గోపి కథ, చిత్రానువాదం, మాటలు, పాటలు దర్శకత్వంలో పై సంస్థ నిర్మించే చిత్రానికి జూలై 14వ తేదీ పాట ధ్వనిముద్రిక చేయబడింది. శ్రీధర్, సంగీత, నరసింహరాజు, కవిత, గిరిబాబు, అనిత, ఈశ్వరరావు పాత్రధారులు. సంగీతాన్ని జె. వి. రాఘవులు, ఛాయను ఆర్. మధుసూదన్, శిల్పాన్ని అనంతరాం, కూర్పును వెంకటరత్నం, నిర్మాణ బాధ్యతలను పొట్టి నరసింహారావు నిర్వహిస్తారు. "ఆగస్టు 16 నుండి మద్రాసు పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ ప్రారంభమై, ఒకే షెడ్యూల్‌లో సెప్టెంబర్‌కల్లా ఫినిష్ అవుతుంది," అన్నారు నిర్మాతలు కె. సాంబశివరావు, ఎ. జగన్నాథరావు.



'పసుపు పారాణి'లో మురళీమోహన్, కవిత

సినిమా

పాపాల భైరవుడు

బీశెట్టి లక్ష్మణరావు కథతో కాళిదాస కళానికేతన్ నిర్మించే పై చిత్రానికి ఆగస్ట్‌లో నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో షూటింగ్ జరుగుతుందని చెప్పారు నిర్మాత గూడూరు ఎస్. గౌస్‌భాషా "కొత్త ఆర్టిస్టులతోపాటు పాత ఆర్టిస్టులు కూడా ఉంటారు," అన్నారు డైరెక్టర్ కె. లక్ష్మీనరసింహారావు.

దీపారాధన

"ఆగస్ట్ 1న సాంగ్స్ రికార్డింగ్, ఆగస్ట్ 21న షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో పై చిత్రాన్ని నిర్మించే భాగ్యలక్ష్మీ క్రియేషన్స్ అధినేత నన్నపనేని సుధాకర్. శోభన్‌బాబు, మురళీమోహన్, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, జయప్రద వగైరా నటవర్గం. చక్రవర్తి, కె. ఎస్. మణి, భాస్కరరాజా, డి. రాజగోపాల్ ప్రభృతి సాంకేతికవర్గం.

సంధ్యారాగం

"అక్టోబర్‌లో జరిగే చివరి షెడ్యూల్‌తో చిత్రం పూర్తవుతుంది. చాలాకాలం తర్వాత రోజారమణికి ఓ చక్కని పాత్ర లభించింది చిత్రంలో," అన్నారు నటుడు, కథకుడు గిరిబాబు. ఈయన సమర్పణలో యర్రా శ్రీదేవి నిర్మించే మాధవీ చిత్రవారి "సంధ్యారాగం"లో శరత్‌బాబు, సుమ్మడి, ప్రభ ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. అప్పలాచార్య సంభాషణలు, రమేష్‌నాయుడు సంగీతం, సాయిప్రసాద్ ఛాయ, రంగారావు శిల్పం, శ్రీనివాస్ నిర్వహణతో ఎస్. రామచంద్రరావు దర్శకుడు.

'తొలికోడి కూసింది'లో ఒక సన్నివేశం



బెబ్బులిలో విబ్భ్రమం

రాజా (కృష్ణంరాజా)ను చూసి పూజా (బాలయ్య) "రాజా, ఇన్నేళ్ళు పోయినా ఇంకా నీ దేవుడిమీద కోపం పోలేదా?" అన్నాడు.

"అసలు నమ్మకం ఉంటేగా — కోప ఉండటానికైనా, పోవటానికైనా?" అన్నాడ రాజా.


"అవును. ఇక్కడ ఉన్నది కూడా నా కాళ్ల కింద ఉన్న నల్లరాయిలాంటిదే. కాకపోతే... స్వార్థపరులు అవసరంతో, పిరికివాళ్ళు భయంతో అమాయకులు తెలియనితనంతో — దాన్ని దేవుడ దణ్ణం పెడుతున్నారు... నిజంగా మీ దేవుడ ఉంటే, ఇన్నాళ్ళుగా తిడుతున్న నన్ను ఏమి చెయ్యలేదేం? కొట్టి, తన్ని — నాకు కావలసి డబ్బును నలుగురి నుంచి లాక్కుంటే — నన్ను ఆపడేం?... లోకాన్ని దోచుకునే పెద్దలను నలుగుర్ని మోసం చేసే వంచకులను, అన్యాయం చేసే బలవంతులను ఏమీ అనడేం? అంతేకాదు ఇంత కాలం ఆయన్ని నమ్మి పూజించే మీకేం ఇచ్చాడు? పాత పంచె, చిరిగిన అంగోస్త్రం పూటకింత బియ్యం తప్ప — ఏమిచ్చాడు?"

"బాబూ, లోకంలో అన్నింటికంటే ముఖ్యంగా మనిషికి కావలసింది మనశ్శాంతి.. అది దొరికేది ఆలయంలో..."

"కాదు; డబ్బుంటే శాంతి, సుఖము ఏమైనా కొనుక్కోవచ్చు. ప్రాణాన్ని నిలబెట్టుకోవచ్చు పోగొట్టుకోవచ్చు. ఆ డబ్బు దమ్మున్నవాడు.. డబ్బున్నవాడు దేవుడు... అందర్నీ భయపెట్టి దణ్ణాలు పెట్టించుకోగలిగినవాడు దేవుడు అందుకే — నాకు నేనే దేవుణ్ణి," అంటూ రాజా విసురుగా వెళ్లిపోయాడు.

పూజారి జాలిగా నవ్వుకున్నాడు.

"ఆగస్ట్ 21న విడుదల చేస్తున్నాం," అన్నారు విజయమాధవీ పిక్చర్స్ "బెబ్బులి" సినిమాస్కోప్ వర్ణచిత్రాన్ని వి. మధుసూదనరావు దర్శకత్వంలో నిర్మించిన వడ్డే శోభనాద్రి. కృష్ణంరాజా, సుజాత, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, భానుచందర్, సారథి, మిక్కిలినేని, భీమరాజు, ఆనందమోహన్, జయమాలిని, జ్యోతిలక్ష్మి, రాజసులోచన పాల్గొన్నారు. సత్యానంద్ — జంధ్యాల కథకు సత్యానంద్ మాటలు రాశారు. వేటూరి గీతాలకు జె. వి. రాఘవులు బాణీలు కూర్చారు. ఎ. ఎస్. ఆర్. స్వామి ఛాయ, భాస్కరరాజు శిల్పం, జి. జి. కృష్ణారావు కూర్పు, ఆర్. శ్రీనివాసరావు సహదర్శకత్వం, వడ్డే రమేష్ నిర్వహణ ఇతర హంగులు. 'కటకటాల రుద్రయ్య, రంగూన్‌రౌడీ" చిత్రాల తర్వాత కృష్ణంరాజా మరొక సరికొత్త భూమికలో కనిపిస్తారని ఈ చిత్రాన్ని సమర్పించే వడ్డే కిశోర్ చెప్పారు.


వడ్డే కిషోర్ సమర్పించు
విజయమాధవి పిక్చర్స్
బెబ్బులి
స్కోప్ & కలర్
నిర్మాత: వడ్డే శోభనాద్రి
నిర్వహణ: వడ్డే రమేష్
దర్శకత్వం: వి.మధుసూదనరావు
అన్నపూర్ణ
నైజాం: శ్రీతారకరామ

సినిమా



'కేటుగాడు'లో సీమ

యుగధర్మం

ప్రముఖ నటీనటులు పాల్గొన్న పలు కన్నడ చిత్రాలకు దర్శకత్వం వహించిన వి. ఎల్. ఆచార్య తెలుగులో చేస్తున్న తొలి యత్నం ఆచార్య పిక్చర్స్ "యుగధర్మం". "విన్నటి యుగం అవశేషాలు వెర్రి తలలు వేసి, ఇంకా ఈ యుగాన్ని హింసిస్తున్నాయి. వాటిని రూపుమాపి, నేటి దేశకాలాలకు అనుగుణమైన ధర్మాన్ని సృష్టించడం ఎంతైనా అవసరం ఆ అవసరాన్ని వేలెత్తి చూపుతూ, విర్దుష్ట సామాజిక చైతన్యాన్ని ఉద్దేశిస్తూ రూపొందుతూన్న ఈ చిత్రానికి నూతన నటీనటుల పాత్రపోషణే తగు న్యాయం చేయగలదు. నగ్నసత్యం కృష్ణవేణి, శ్రీ ప్రమీల, గురుప్రసాద్, డాక్టర్ వై. సుందరం, ప్రసాద్, బి. ఎస్. రావ్, బి. వి. హెచ్. రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, వరకుమారి, ఆదిలక్ష్మి ఆదిగాగలవారు నటించారు. తొలి షెడ్యూల్ జూన్‌లో కదిరిలో జరిగింది. రెండవ షెడ్యూల్ జూలై 21 నుంచి 30 వరకు చిత్తూరు దగ్గర మొగిలిలో జరిగింది. ఆఖరి షెడ్యూల్ హైదరాబాద్‌లో ఆగస్టులో జరుగుతుంది," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే కూడా రాసిన ఆచార్య. ప్రసాద్, బి. శ్రీరాములు మాటలు రాశారు. హెచ్. రాజశేఖర్ ఛాయాగ్రాహకుడు. ఎం. రంగారావు సంగీత దర్శకుడు. వసంతకుమార్ నృత్య దర్శకుడు.

గీతాకృష్ణా క్రియేషన్స్

తమిళంలో విజయవంతమైన "సువరిల్లాద చిత్తంగళ్" ఆధారంగా వై. సత్యనారాయణ సమర్పించే చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు. జూలై 16 నుంచి 19 వరకు నాలుగు పాటలు రికార్డ్ చేశారు. ఆత్రేయ పాటలకు మహాదేవన్ సంగీతమిచ్చారు. తమిళ చిత్రంలో నాయకా నాయికలైన సుధాకర్, సుమతి ఈ తెలుగు వెర్షన్‌లోనూ ఆయా పాత్రలనే ధరిస్తున్నారు. వీరిద్దరూ తెలుగువారే! ఆగస్టు 1 నుంచి 15 వరకు తొలి షెడ్యూల్ తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో జరుగుతుంది. చలం, నారాయణరావు, రాళ్ళపల్లి, కాంచన, మూన్ని సహ నటవర్గం. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు జరిగే రెండవ షెడ్యూల్‌లో పాటలు, మిగిలిన పాచ్‌వర్క్ పూర్తి చేస్తారు. బొల్లిముంత శివరామకృష్ణ, వి. ఎస్. ఆర్. స్వామి, భాస్కరరాజా, డి. వెంకటరత్నం, డి. యోగానంద్, ఎం. రామారావు తెరవెనుక కృషిచేస్తారు. సి. హెచ్. వి. సూర్యనారాయణ, యు.చినవీరరాజు, కె.వెంకటేశ్వరరావు నిర్మాతలు. ★



'కిలాడి కృష్ణుడు'లో జయమాలిని

మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి



లేడా

చాగంటి శంకర్



కామాక్షమ్మగారి పెంకుటిల్లు నడుం వొంచి నిలబడి ఉంటుంది. ఆవిడ నుదుటిన వైధవ్యం, కళ్లని నైరాశ్యం కొట్టొచ్చినట్టు కనపడతాయి. ఆవిణ్ణీ, యిద్దరు పిల్లల్నీ వదిలేసి, ఆవిడ నుదుటిబొట్టు తీసుకున్నందుకుగాను, ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఆవిడ మొగుడు నెల నెలా నూటయాభై రూపాయలు ప్రభుత్వంచేత యిప్పిస్తున్నాడు. రామారావు, రాధలు—మొగుడితో కామాక్షమ్మగారి అనుభవాల ఆనందాల పంటలు. రామారావు పెద్దవాడే అయినా, వాడి దగ్గర పెద్దరికం లేదు! రాధ యవ్వనంలోనే ఉన్నా, రాధ దగ్గర మాత్రం యవ్వనం లేదు! ఇద్దరూ రెండు అస్థిపంజరాలకి తొడిగిన రెండు చర్మపు సంచులు, తిన్నగా తిండిలేని తనువులు!

వాళ్ల వీధిలో అన్నీ పెంకుటిళ్లే! ఇళ్లన్నీ నడుములు వంచుకునే ఉంటాయి. పెంకులు కాకులు పీకేయడం వల్ల చెల్లాచెదరై ఉన్న పెంకులతో, గారబట్టి నల్లగా, నాచుపట్టి ఆకుపచ్చగా, అసహ్యంగా ఉంటాయి. అదిగో, దాని ముందు వీధిన, రీయిన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటుతో కట్టిన ఇళ్లేమో, రొమ్ము విరుచుకొని నిలబడి ఉంటాయి. అవి సెల్యూట్ పుచ్చుకుంటున్న నియంతల్లా ఉంటాయి. ఆ వీధిలో విదేశాలనుండి దిగుమతి చేసిన మత్తు పారితే, ఈ పెంకుటిళ్ల వీధిలో చాలీ చాలని జీవితాల కన్నీళ్లు కారుతాయి. కామాక్షమ్మగారి పెంకుటిల్లు రాలిరాలని కన్నీళ్లతో చెమరుస్తూ కనపడుతుంది.

రామారావు నా క్లాసుమేటు. రాధ నాకు ఫ్రెండు. అదీ, నేనూ రోజూ ట్యూషన్‌కి వెళ్తూ ఉంటాం. నే వెళ్లేసరికి వాళ్లమ్మ చింకి విసనకర్రతో బొగ్గుల పొయ్యి విసురుతున్నాది. మసి అయిపోయిన కాగితం ముక్కలు గదిమూల ఎగురుతున్నాయి—ప్రాణాన్ని లాక్కుని కాలం బతుకుల్ని బుగ్గి చేస్తున్నట్టు!

"ఉండు బాబూ! రాధా వచ్చేస్తున్నాది. కాఫీ తాగి వెళ్లిపోదురుగాని—" అన్నది కామాక్షమ్మగారు.

"నేనిప్పుడే తాగానండి. నా కొద్దు!" అన్నాను నేను.

"కాఫీకేముంది? ఎన్నిసార్లైనా తాగొచ్చు!" అన్నది రాధ, జడకొసని రబ్బరు బాండు పెట్టుకుంటూ.

నిజమే! ఎన్నిసార్లయినా తాగొచ్చు కాఫీ! అయితే కామాక్షమ్మగారింటి కాఫీ తాగితే మాత్రం తాగిన గంటదాకా నాలికని పీకి పారేసుకోవాలని పిస్తుంది. అంతవరకూ నాలికని పట్టిన కాఫీ వదిలిపెట్టదు. ఏంచెయ్యడం? ఆవిడిచ్చిన కాఫీ విషంలా రెండు గుక్కలు వేసి వాళ్లెవరూ చూడకుండా కిటికీలోంచి విసిరేశాను. నా ప్రాణం చివుక్కుమంది. విషంలా ఉన్నా వాళ్లు అమృతంలా తాగుతున్నారు! ఆప్యాయతతో యిచ్చిన కాఫీ, వాళ్లకీకాక, నాకూకాక కిటికీ అవతల నేలపాలు అయింది.

రాధ ట్యూషను బాగానే చేస్తున్నది. చేతిలో విద్య లేకపోతే బతుక్కి అవకాశాలు ఉండవు. అందుకే పట్టుదల రాధలో కనపడుతున్నాది. వాళ్లన్నయ్య ఉద్యోగంలో చేరేదెప్పుడు, చేరి డబ్బు కూడబెట్టి పెళ్లి చేసేదెప్పుడు? అన్నయ్య తనకి పెళ్లి చేస్తానంటూ ఉండడం కలే కాని నిజం కాదు. వీళ్లతో వాళ్లతో రాసుకు పూసుకు తిరిగి చివరికి ఎవరినో ఒకరిని తనకి తాను కట్టుకునే చొరవా, సాహసం అంతకన్నా లేవు. రాధ తన మాటల్లో "నేను పెళ్లి చేసుకోను. ఉద్యోగం చేస్తాను." అని అంటూ ఉంటుంది. దాని మొహంలో అన్న పెళ్లిచేయలేడనీ, తానేదో ఉద్యోగం చేసుకుని తన బతుకు తాను బతక్క తప్పదనే భావం స్పష్టంగా కనపడుతుంది. అందుకే దైన్యంగా వంగిపోయి, ముడుచుకుపోయి, అచ్చుకుపోయి కనపడుతుంది. దాని మొహంలో ఉన్న అందాన్ని లోపల నిండిపోయిన విచారం గ్రహణంలా పట్టుకుని రోజూ రోజూ కాస్తంత తినేస్తోంది.

నేను రోజా అంత చనువుగా వాళ్ళింటికి వెళ్తూవుంటాను. రాధకి ఈడూ జోడూ అయిన కుర్రాణ్ణి. రాధని నేను చేసుకుంటానేమోనన్న ప్రయత్నం వాళ్ళు చెయ్యొచ్చు. కాని ఆ అభిప్రాయం కామాక్షమ్మగారిలోగాని, రామారావులోగాని ఏ కోశానా కనపడదు. రాధలో ఆ భావం ఉన్నట్టే లేదు. నేనున్నది వాళ్ళ వీధి కాదు. సిమెంటు కాంక్రీటు మేడల వీధి. ఆ గర్వం దర్పం నాలో లేకపోయినా నేను వాళ్ళకి అందనివాణ్ణి. అందుకే వాళ్ళలో ఆ ఊహ లేదు. వెలితిపడి మాట అనడమేగాని అది జరిగేది కాదని వాళ్ళ నిశ్చయంలా కనపడుతుంది.

రాధకు తనకున్నదాంట్లోనైనా షోకు చెయ్యడం రాదు. అందుకే అందమైనదైనా దాని జోలికి ఎవరూ రారు. దాన్ని అల్లరిచెయ్యరు. పకోడీ నోరూరించినట్లు రంగైనా లేని మిఠాయి వుండని చూస్తే నోరూరదు. మా అందరిమధ్యా రాధ అలాగే ఉంది. సన్నిహితత్వం ఎక్కువైన కారణంచేతో ఏమో నా మనస్సుకి మాత్రం రాధ రుచివంతంగానే కనపడుతుంది. ఇద్దరం రోజూ కలిసి క్లాసుకి వెళ్తాం. కలిసే క్లాసునుంచి వస్తున్నాం.

బతుకూ బాధ్యతలూ తెలిసినవాళ్ళైనా రామారావుకి పాపం సెకండ్ క్లాసే వచ్చింది. వాడు కష్టపడ్డంలో లోటు లేదు. వాళ్ళింటికి వెళ్ళి "ఒరేయ్! సెకండ్ క్లాసులో పాసయ్యావు! స్వీటు ఏదీ!" అని రామారావుని అడిగాను

"అన్నయ్య పాసయినందుకు బెల్లంముక్క పెడతాను. నీకు ఫస్టుక్లాసే వచ్చింది. నువ్వేం తెచ్చావు!" అన్నది రాధ.

"నేన్నీకు తియ్యటి మాట పట్టుకొచ్చాను." అని మనస్ఫూర్తిగా చెప్పాను. నా మనస్సులో ఉన్న తియ్యటి మాట వాళ్ళెవ్వరికీ తెలీలేదు. తెల్సుకోలేని స్థితిలోనే ఉన్నారు

'మాట ఎంత తియ్యటిదైనా బెల్లంముక్క పాటి చెయ్యదు' అన్నది రాధ.

మాట ఏబ్‌స్ట్రాక్టు. బెల్లంముక్క కాంక్రీటు. నా మాట యాబ్‌స్ట్రాక్టు అయినా కాంక్రీటు అయ్యే స్థితిలో ఉంది. అప్పుడు దాని విలువ ఎంతో బోధపర్చుకునే స్థితిలో రాధ లేదు. నా మాటల్లో ఏనాడూ అది ద్యోతకమూ కాలేదు. ఈ "తీపిమాట"లో ఒక్కటే నేను భావం స్ఫురింప చేశాను. వాళ్ళెవరికీ అది అందలేదు. నేను చెప్ప దల్చుకోలేదు. అప్పుడు చెప్పి ప్రయోజనంలేదు. నాకు నేను నిలబడ్డనాడు కాని రాధమీద నా అభిప్రాయం చెప్పి ప్రయోజనంలేదు.

"క్లాసుకి వస్తావా?" అన్నది రాధ.

"ఇవాళ వస్తాను కాని ఇంక రాను. మా అక్కా, బావగార్లదగ్గరికి పోతాను. అక్కడ పి. జి. సెంటర్లో చేరాలనుకుంటున్నాను." అని నా ముందు ప్లాను చెప్పాను.

'క్లాసూ, షర్టు హేండు నేర్చుకోటం నాకు మాత్రం తప్పవు" అన్నది రాధ.

రాధ క్లాసు షర్టుహేండు కూడా లోయరు పరీక్షలు పాసయింది. హయ్యరుకి కష్టపడి కృషి చేస్తున్నది. రామారావు చదువు అక్కడితో సరి. ఇహ వాడు ఉద్యోగ ప్రయత్నం చేస్తాడు.

మా అక్కయ్యగారి ఊరు వెళ్ళాను. రంగు రంగుల దృశ్య చిత్రాలు కొన్ని వందల కిలోమీటర్ల ప్రాంతం దాటితే మా అక్కయ్యగారి ఊరు. తోవ పొడుగునా రంగు రంగుల ఛాయల్లాగ ఊళ్ళు! తోవ పొడుగునా ఉన్న పొలాలన్నీ కలిగున్న వాళ్ళకి పంపకమై ఉన్నాయి. ఊళ్ళలో ధనికుల ఇళ్ళు నిఠారుగా కనపడుతున్నాయి, పేదల గూళ్ళు కూలి వాళ్ళ బతుకుల్ని చెపుతున్నాయి. పి.జి. సెంటర్లో నాతోపాటు చేరిన విద్యార్థులంతా నాకన్నా ధనికులే ఉన్నారు. పెంకుటిళ్ళ వాళ్ళెవరూ సి.జి. సెంటర్లో చదువుతున్న వాళ్ళలో లేరు. ఇక గుడిసెలవాళ్ళా? వాళ్ళ చదువులు గుణింతాల దగ్గిరే ఆగిపోతున్నాయి పి. జి. సెంటరుకి వెళ్తే ఇది స్పష్టంగా తెలుస్తున్నది.

కింద చదువుల్లో రాధ నన్ను కరుణతో ఆకర్షించింది. ఆ ఆకర్షణ నిలకడగా నిలిచిపోయే ఉంది. పి. జి. సెంటర్లో ఉన్న కుర్రాళ్ళందరి మీదా 'రాజ్యం' రాజ్యమేలేస్తున్నది. కోసుకుని పట్టుకుపోవాలనే కోరికల పువ్వులా వికసించి మా అందరి మధ్యా రాజ్యం పరిమళాలు వెదజల్లు తున్నది మమ్మల్ని ఆకర్షిస్తున్నది. రాజ్యం సులువుగా అందరితోటీ మాట్లాడుతుంది. నాతో మరీను! అందరూ దానికోసం ఆరాటపడితే అది నా కోసం ఆరాపడుతున్నది. క్లాసులో మాష్టారు వేసిన విట్కుకి అందరూ నవ్వుతూ ఉంటే రాజ్యం నా వేపు తిరిగి మరీ నవ్వుతుంది. దాని గురించి నాకేమీ తెలీదు. అదెవరో గట్రా నేనేం ఆరా తియ్యలేదు. దాంతో మాట్లాడ్డానికి నాకే బిడియం. నా బిడియాన్ని కప్పెట్టుకుని మాట్లాడ్డానికి ప్రయత్నించవల్సి వస్తూ ఉంటుంది. రాజ్యం నేనెవరో, మా నాన్నెవరో ఎలాగ తెలుసుకుందో, ఎవర్నడిగి తెలుసుకుందో కాని తెలుసుకుంది.

"గొప్ప బోరింగుగా ఉన్నాయి, దిక్కుమాలిన క్లాసులు!" అన్నది రాజ్యం.

"మానేసి యింటికి పొండి" అన్నాను.

"మా అన్న అమెరికాలో చాలా పెద్దవాడు. పోస్టుగ్రాడ్యుయేటు అయితే తీసుకెళ్తానన్నాడు. అందుకోసం పోస్టుగ్రాడ్యుయేటు అవక తప్పదు. వెధవ కర్మ!"

"మీ అన్నయ్య అమెరికాలో ఏం చేస్తున్నారు?"

"చెప్పను. చెపితే ప్రమాదం. ఇక్కడ ఫ్రెండ్సంతా నన్ను పట్టుకుంటారు. మనం పోస్టుగ్రాడ్యుయేట్లం అయితే మా అన్నయ్య వెంటనే అమెరికాలో మనకి 'పుట్టింగ్' ఇవ్వగలడు. ఈ విషయం కూడా ఎవరికీ చెప్పకండి." అన్నది రాజ్యం.

రాజ్యం తనతోపాటు నన్ను కూడా అమెరికా ఎత్తుకుపోవడానికి సిద్ధంగానే ఉన్నది. పి.జి. కోర్సు బాగానే సాగుతున్నది. రాజ్యం కాలేజీలో అందరి మీదా రాజ్యం చేస్తున్నా నాకు మాత్రం రోజు రోజుకీ అసహ్యమే ఎక్కువ అవుతున్నది. డబ్బున్నా వాళ్ళ విరగబాట్లన్నీ దానికున్నాయి. దాని కృత్రిమపు భావాలంటే నాకు ఒళ్ళుమంట. అదీ దాని గీర. ఇంట్లో మా బావకీ, అక్కకీ చెప్పుకోడానికే నాకు సరిపోతున్నది. మా బావకి ఆ పిల్లెవరో తెల్సు. దాని అన్నదమ్ములెవరో తెల్సు.

"దాన్ని బుట్టలో వేసేవా, నువ్వు చాలా పెద్దవాడివైపోతావు!" అన్నాడు మా బావ.

రాజ్యాన్ని నేను బుట్టలో వెయ్యడం ఏమిటి? పాలెపురుగు లాగ పట్టునేసి దాని గూట్లో నేనెప్పుడు పడతానా అని అది చూస్తున్నది. ఆ విషయం నేనింట్లో ఛస్తే చెప్పలేదు.

నా మనస్సు రాధమీద లగ్నమైపోయే ఉంది. రాధకి రాజ్యానికి ఇద్దరికీ తేడా తైపారు వేస్తే మొగ్గు ఎప్పుడూ రాధవేపే పోతున్నది. "రాధని నేనుద్ధరిస్తే ..." అని ఓ వాక్యం రాసుకుని దాని మీద పేజీలకి పేజీలు ఆలోచనలు అల్లడం అలవాటు చేసుకున్నా. మధ్య మధ్య మా ఊరు వెళ్తూనే ఉన్నాను. జారిపోయిన పెణకకింద బతుకుతున్న కామాక్షమ్మగారింటికి వెళ్తూనే ఉన్నాను. వాళ్ళు ఆప్యాయతతో మాట్లాడుతున్నారు. వాళ్ళ ఇబ్బందులూ చెప్తున్నారు. నేనుద్యోగం చేసి ఆ ఇంటిని ఉద్ధరించాలనే అనుకుంటున్నాను. ఆ పెంకుటింటిమీద సిమెంటు స్లాబ్ వేయిద్దామనే అనుకుంటున్నాను.



'ఇల్లే స్వర్గం'లో రోజారమణి

డాక్టర్ సలహాలు

వి. ఎస్. ఎమ్. — వనపర్తి

నాకు 3 నెలల క్రితం చిన్న యాక్సిడెంటువల్ల ఎడమకంటికి గట్టిదెబ్బ తగిలి చూపుపోయినది. డాక్టరు 'ఆప్టిక్‌నెర్వ్'కి గట్టిదెబ్బ తగలటం వల్ల ఆ నరం తెగిందని చెప్పినారు. తిరిగి చూపువచ్చే అవకాశం వున్నదా ?

★ 'ఆప్టిక్‌నెర్వ్' అనేది కంటికి మెదడు నుంచి వెళ్ళే కీలక నరం. తెర (రెటీనా) పై పడిన ప్రతిబింబాన్ని అన్వయించి, గ్రహించి, జ్ఞాపకశక్తులను ప్రేరేపించి చూడగలిగేటట్లు చేసి, ఒక రంగునుంచి ఇంకొక రంగుని వేరుగా చూసేటట్లు సహాయపడే నరం తెగిన తర్వాత తిరిగి చూపు వస్తుందనుకోవటం (ఆ కంటితో) అనవసరపు ఆశ, ఆతృత, వ్యాకులత అని తెలియజేయటానికి విచారిస్తున్నాను.

సి. ఆర్. — ?

నా వయస్సు 18 సంవత్సరములు. నాకు ఒక సంవత్సరము నుండి ఎడమకాలు దిక్కు అండము లావుగా వున్నది. నేను ఎక్కడైనా కూర్చుంటే అండము జారినట్లు వుంటుంది. ఎన్నో మందులు వాడాను. కాని నయముకాలేదు ?

★ పై లక్షణాలు "హెర్నియా" రోగాన్ని సూచిస్తున్నాయి. మామూలుగా హైడ్రోసీల్ అయితే కూర్చున్నప్పుడు అండము లావు అవటం జరగదు. ఎప్పుడూ ఒకే సైజులో ఉంటుంది. పైగా ఈ రోగం మందులతో నయమవదు. శస్త్రచికిత్స ద్వారా మాత్రమే ఈ రోగానికి చికిత్స సాధ్యమవుతుంది. ఇలా చేయటం ద్వారా రోగం తప్పక నయం అవుతుంది.

ఎస్. ఆర్. — బాపట్ల

నేను రెండు సంవత్సరముల క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ చేయించుకున్నాను. ఎడమ వైపు వృషణము అప్పుడప్పుడూ కొద్దిగా నెప్పిగా వుంటుంది. ఎడమవైపు వృషణముపైన వ్రేలాడు నరము పట్టుకుంటే కొద్దిగా లావుగా తగులుతున్నది.

★ మీకు ఆపరేషన్ చేసిన చోట కొద్దిగా లావుగా తగలటం సహజం. హైడ్రోసిల్ ఆపరేషన్ అంటే — బీజములపైన పొరలోని నీటిని తీసివేసి ఆ పొరలను త్రిప్పి కుడతారు అలా ఆ సంచిని తిరగవేసి కుట్టిన ప్రాంతంలో కొద్దిగా లావుగా ఉండే అవకాశం అందరిలోను ఉంటుంది. కాబట్టి మీరు బాధపడవలసిన అవసరం లేదు.

డి. సి. వి. ఎస్. పి. — నారాయణవరము

నా వయస్సు 24 సం॥లు. నాకు నత్తి వున్నది. నేను వేరొకరితో మాట్లాడుతున్నప్పుడు మనకు నత్తివుంది అని మనసులో ఎపుడు కలుగునో అపుడు మనస్సులో భయము వుండి మాటలు సరిగ్గా రావు. నాకు తెలిసిన మిత్రులతో సరిగ్గా మాట్లాడుతాను. దీనికి ఆపరేషన్ వగైరా వున్నవా ? వున్నచో ఆ స్థలముపేరు, రాష్ట్రము తెలియ చేయవలసినదిగా కోరుతున్నాను ?

★ కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ అనే సంస్థ ఉన్నది. అక్కడ ఈ రోగ లక్షణాలకు సంబంధించిన నిపుణులు ఉన్నారు. వారిని సంప్రదించి తగిన చికిత్స పొందండి.

వి. — కె. సి. పల్లి

నా వయస్సు 30 సంవత్సరములు. నాకు చిన్నతనము నుండి రేచీకటి వున్నది. ఎన్నియో మందులు వాడితిని. విటమిన్ — ఎ ఇంజక్షనులు వాడితిని. ఎలాంటి ప్రయోజనము కన్పించలేదు. రాత్రియందు బాగా వెలుతురులోగాని, టార్చి సహాయముతోగాని పోగలను. మబ్బుయందు ఏ మాత్రము కన్పించదు ?

★ మీరు మద్రాసులో మంగంబాకంలోని "విలేజ్ రోడ్"లో గల "శంకర్ నేత్రాలయం"లో డాక్టర్ ఎస్. బద్రీనాథ్‌గారిని సంప్రతించండి. వారు తప్పకుండా మీ రోగ లక్షణానికి గల కారణం కనుగొని చెపుతారు ముందుగా మీ ఊరి నుంచే ఉత్తరం వ్రాసి "అపాయింట్‌మెంట్" ఫిక్స్‌చేసుకొని ఆ రోజుకి వారిని సంప్రతించండి.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

నే పండగ సెలవలకి వెళ్తే వాళ్ళిల్లు కాస్త కలకలలాడుతూ కనపడ్డది. రామారావు తాలూకా ఆఫీసులో గుమాస్తాగా చేరాడు. దాంతో వాళ్ళింటి పరిస్థితి చాలా మారినట్టే ఉన్నది.

నే వేసంగి సెలవలకి యింటికెళ్తే వాళ్ల పెంకుటిల్లు చింతగింజలా ఉన్నది. ఎక్కగా వెల్లవేసిన ఆ యింటి గోడలమీద సూర్యకిరణాలు "బంగారం పూత" పూస్తున్నాయి. గదిలో వారగా ఓ స్టీలు టేబిల్, దానిమీద ఆకుపచ్చ రెక్సిన్ క్లాత్. దీర్ఘచతురస్రంగా ఉన్న రేడియో, పైన గోడమీద అందమైన బేటన్ వైరింగు. తలెత్తితే సీలింగు మించి వేళ్లాడుతూ "కూల్‌హోమ్" ఫేను. కొత్త చాపవేసి నేసిన పెనక కొత్త బట్టలు కట్టుకున్నట్లుంది.

రాధ కాలేజీలో చదువుకుంటున్నది. కామాక్షమ్మగారు చిక్కటి ఫిల్టరు కాఫీ యిచ్చారు. రాధకి పెళ్లి సంబంధం చూడమన్నారు. ఐదువేలు కట్నం యిస్తామనీ, తగినవాణ్ణి చూడమనీ !! రాధ మొహంలో పూర్వపు దైన్యం కనపడ్డంలేదు. ధీమాగా నాకేమనే ఉన్నది !

"రాధకి పెళ్లి చెయ్యడం ఇంక మీకేం కష్టం లేదు. అయితే పెళ్లికొడుకుని చూసే పూచీ తప్పకుండా నామీదే పెట్టండి" అని చెప్పాను.

వాళ్లందరూ నన్ను మిత్రుడిగా పూర్వపు గౌరవంతోనే చూస్తున్నారు. ఆ ఇంటికి వెళ్తే స్వంత ఇంట్లో ఉన్నట్లే నాకనిపిస్తూ ఉంటుంది.

నేను పి. జి. సెంటర్లో ఉండగా శ్రావణ మాసంలో రామారావు పెళ్లి శుభలేఖ వచ్చింది.

తేడా !

వాడి పెళ్లికి వెళ్లవల్సిందే! వెళ్లడానికి సావకాశం కాలేదు. గ్రీటింగ్సు మాత్రం పంపించాను. ఓ టెల్గ్రాం! అంతే! నేను మళ్లీ పండక్కికూడా మా ఊరు వెళ్లలేదు. మా అమ్మా, నాన్నా అంతా మా అక్కయ్యగారింటికే వచ్చారు.

నేను మా ఊరు వెళ్లడం మళ్లీ వేసంగికే! సంవత్సరంలో కామాక్షమ్మగారి ఇల్లు మరీ మారిపోయింది. నమ్మశక్యం కాదు. రామారావుకి పాతికవేలు కట్నం యిచ్చి, పిల్లనిచ్చి పెళ్లి చేసారు. చాలా పెద్దింటివాళ్లు. వాడికి పిల్లనిచ్చి పెళ్లి చెయ్యటమేకాదు, వాడి చెల్లెలు రాధకి కూడా తగిన సంబంధం చూస్తామని వాళ్లు పూచీపడ్డారు. చిన్న లోటు ఉంది. పెళ్లికూతురుకి ఓ కాలు బాగాలవుడ. పదో క్లాసుదాకా చదివిందిట. రామారావూ, కామాక్షమ్మగారూ సరిపెట్టుకున్నారు. ఒక్క అంగలో పెద్ద బతుక్కి చేరుకున్నారు. రాధకీ, కామాక్షమ్మగారికీ చెరి వెయ్యిన్నూట పదహార్లు ఆడబడుచు లాంఛనం, వియ్యపురాల కట్నం ఇచ్చారు. రాధకి పట్టుచీర పెట్టారు. అంపకం బట్టలు, రాధ చీర తీసుకువచ్చి చూపెట్టింది. రాధ మొహంలో గర్వం యింతా అంతాకాదు. ఆ గర్వం కామాక్షమ్మగారిలోనూ కనపడ్డది.

"పెళ్లికి నువ్వొచ్చేవు కాదు. నువ్వు తప్పకుండా వస్తావనుకున్నాం" అన్నది రాధ.

"తప్పకుండా వచ్చేవాణ్ణి. కాని ప్రాక్టికల్సు పోతాయని రాలేకపోయాను" అన్నాను.

"పెళ్లికి నువ్వు రావల్సింది. చాలా ఘనంగా చేశారు. నువ్వొస్తే చాలా సంతోషించే వాడివి!" అన్నది రాధ.

కామాక్షమ్మగారు "రాధకి పెళ్లి సంబంధం చూశావా ?" అని అడగడం అడిగారు. తప్పకుండా చూస్తానని నేననడమూ అన్నాను. అయితే రామారావు అడ్డంగావచ్చి వాడి చెల్లెలి పెళ్లి విషయం నేనేం చూడాలో కూడా చెప్పాడు. ఇంజనీరింగు చదువుతున్నవాడుకాని, యం. బి. బి. యస్. చదువుతున్నవాడుకాని కావాలని కోరాడు. వాడు చెప్పింది నాకు ఆశ్చర్యంగానే ఉంది.


"ఏం? కాలేజీలో పనిచేసే ఓ జూనియర్ లెక్చరర్ని చూస్తే చాలదా?" అని అడిగాను. కాలేజీ లెక్చరరు కావాలని నా జీవితాశయం.

"వాళ్ల పాపం ! యు. జి. సి. స్కేల్సు కావాలని కోరుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వాలు యివ్వలేమంటున్నాయి. ఇచ్చినా నా పాటి ఆదాయం కూడా వాళ్లకి ఉండదు. చూస్తున్నానుగా ఈ ఊరి లెక్చరర్లని, వాళ్ల బతుకుల్ని ! నా దగ్గర తీసికట్టే ఓ డాక్టరో ఇంజనీరో అన్నావు, కాస్త మంచిబతుకు బతుకుతారు" అన్నాడు రామారావు.

తాలూకా ఆఫీసులో రామారావు రెండు చేతులా గణిస్తున్నాడు. రెవెన్యూ వాడు. జలగలాగ రక్తం పీల్చేసి బతకడం నేర్చేసుకున్నాడు. అత్తవారి వంక కలిసివచ్చినవాడు. నా మీద వాళ్లెవరికీ కోరికలేదు. రాధకీ లేదు. రాధలో కూడా కావాల్సినంత గీర పెరిగే ఉంది. రాజ్యానికీ, రాధకీ గీరలో చిన్న విస్మృతి తేడా మాత్రమే ఉంది!

రామారావు వాడిపెళ్ళాన్ని మాత్రం చూపించలేదు. నేను చూడలేదు.

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యంనిచ్చే గట్టి పళ్ళు




కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోము కోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి!



సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ మైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి

1 పళ్ళ ఎనామిల్‌కి రక్షణ
2 పళ్ళ పొరబారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ

DC.G.74 TL



మధుర గాయకుడు

రఫీ అకాల మృతి

మహమ్మద్ రఫీ గొప్పతనం ఏమిటే అంటే – అన్ని రకాల బాణీలు పాడగలడు. అన్ని రకాల 'శైలి' అతనికి ఉగ్గులో పెట్టిన విద్యలాగ అలవడ్డది – భక్తిగీతాలు, అనురక్తి గీతాలు; శృంగార "కీర్తనలు" అతని కంఠం లోని 'జీర'లో ప్రాణం పోసుకున్నాయి. నలభై సంవత్సరాలు యించుమించు తన 'జాగా' తన 'హోదా' తనవే అన్న "రికార్డు"ను నిలా యించి – చాలా అనుకోకుండా గుండెపోటుతో జులై 31 రాత్రి బొంబాయిలో కన్ను మూసిన 'రఫీ" పొతికవేం దాకా పాటలు పాడాడు – ఏ పాటని ఎంపిక చేసి - యిది అద్భుతం అనగలం ? – వేలమీద అతని మధుర గీతాలు మరువరానివి వుంటాయి. "బైజు బావరా" చిత్రంతో అతని స్థాయి తారపథాన వడ్డది – తెనుగులో కూడా భక్తిగీతాలు, ప్రణయ గీతాలు పాడి "వాహా" అనిపించుకున్నాడు.

55 సం॥ల పిన్నవయస్సులోనే–మృత్యువు అతన్ని ఎత్తుకుపోయి మధురగాన ప్రియుల గుండెల్లో ఒక పోటు పొడించింది ! 'లతా' మంగేష్కర్‌తో "గినీస్" బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి "ఎక్కాల"ని పోటీ పడ్డ – తగాదా పడ్డ మహమ్మద్ రఫీ పాడినన్ని పాటలు – ప్రపంచంలో మరో "మగాడు" పాడివుండడు.

ఆయన మృతితో భార్య, 7 గురు సంతానంతోపాటు లక్షలాది అభిమానులు కూడా ఒక "ఆప్తమిత్రుణ్ణి" కోల్పోయారు. హిందీ ఫిలిం ఫీల్డ్ "చిన్నబోతుంది" చాలాకాలం దాకా ! [★★★]

వాసు, ప్రసాద్ -- అండలూరు

మగవాడి రక్షణ లేకుండా క్షణం బ్రతుక కలదా స్త్రీ యీ లోకంలో చెప్పండి మేడమ్?

★ కళ్లుండి చూడనివాళ్లకి చెప్తే అర్థం అవుతుందా ? మగాడి రక్షణలో కాదు, మగవాడికే రక్షణ కల్పిస్తూ జీవితాలు సాగిస్తున్న మహిళలు ఎందరెందరో – వున్నారు. కాస్త కళ్లు తెరిచి చుట్టూ చూడండి.

ఎన్. వి. ఆర్. -- సికింద్రాబాదు

ఎవరు శక్తివంతులు ?

★ తమపై తమకు శక్తి వున్నవాళ్లే నిజమైన శక్తివంతులు.

పి. ఎస్ బి. – హైదరాబాదు

పంట తినడానికి అంటూ మమ్మల్ని దెప్పారు. ఏం మీరు తిండి తినకుండా గాలికే బ్రతుకు తున్నారా ? మగవాడు సంపాదించకపోతే ఆడది నిజంగా తన సంపాదన కాస్మటిక్సు షాపులకే తగలేస్తుందిలెండి.

★ అలాగా చిట్టితండ్రీ, ఆంధ్రరాష్ట్ర రాజధానీ నగరం నడిబొడ్డున నిలబడి యీ మాట అంటూంటే – వినడానికే వింతగా వుంది. జీతాలనే కాదు – జీవితాలనే కుటుంబ పోషణకి అంకితం చేసుకు బ్రతుకుతున్నవాళ్లు కొల్లలుగా కన్పిస్తారు. వాళ్ల భర్తల బారు ఖర్చులకీ యీ పడుచుల కాస్మెటిక్సు ఖర్చులనీ – పోలికలొకసారి చూడండి.

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎన్. వై. డి. – కాకినాడ.

భారతదేశానికి బైబిలు ఎంతవరకు అవసరం?

★ ఏమో నాకు తెలియదు. నేనుమటుకు అప్పుడప్పుడు – చదువుతూ వుంటాను.

ఎమ్. ఎన్. ఆర్. బైపల్లి.

జీవితం అంటే విరక్తి పుడుతోంది. ఎందుకో తెలుసా ? నీలాంటి ఆడది నన్ను ప్రేమించి మోసం చేసింది ?

★ మీరు చేస్తారని భయపడి – నాలా తెలివైంది కనుక ముందే జాగ్రత్తపడి వుంటుంది.

జి. వి. ఆర్. బి. – విశాఖపట్నం.

లోగడ రెండు మూడు చిత్రాలలో ఒక చెడిపోయిన ఆడదాన్ని పెద్దల సమక్షంలో హీరో వివాహం చేసుకుంటాడు. నిజ జీవితంలో ఇది సాధ్యమా ?

★ కష్టం. ఎందుకంటే అక్కడ ప్రోత్సహించిన పెద్దలే కాకుల్లాగా పొడుస్తారు తరువాత.

ఎమ్. ఏ. ఎమ్ – కామారెడ్డి

జీవితం చాలా విలువైనది, తీయనైనది, అందమైనది. కాని చాలా చిన్నది. అలాంటి చిన్న జీవితంలో మీలో వున్న లోపమేమిటి ? నా పొరపాటు ఏమిటి ?

★ మీలో లోపం లేదనుకోవడం పెద్ద – పొరపాటుగా తోస్తుంది నాకు; జీవితం యింత చిన్నది కనుకే – యివన్నీ ఎంచుకుందుకు తీరికగా కూర్చుని టైము వేస్టు చేయాలంటే – మనసు ఒప్పడంలేదు నాకు.

యు. యు. – ఎమ్మిగనూరు

ఆత్మ సంయమనం అలవడడానికేంచెయ్యాలి?

★ ఏంచేయాలో అది చేయడం. ఏం అనాలో అది అనడం – ఒక మార్గం. రోజూ ౬ గంటసేపు ధ్యానం చేయడం రెండో మార్గం.

చంద్రిక; సువర్ణ – ఉండి

ఎంతోమంది ఆడవాళ్లు, మగవాళ్లు వేసే ప్రశ్నలను ధైర్యంగా సవాల్ చేస్తూ జవాబులిచ్చే మీరు రూపం గురించి అంత భయపడతారేమిటి ?

★ భయపడతానా ? పెడతానా ?! రూపానికి మా అప్పగార్లున్నారు. అంచేత వార్నింగు యిస్తూ వుంటాను ! అంతే. ఇక లావు అంటారా ? సుఖజీవనం నాకిచ్చిన వరం అదొక్కటే. అందుకే ఇప్పుడు సుఖపడలేను. కష్టం అనలే పడలేను.

ఎస్. ఎన్. ఎమ్. – ఖమ్మం

నేటి రాజకీయనాయకులపై మీ అభిప్రాయం?

★ ఎన్నికల ముందు వాళ్ల అసలు రంగులు ఎలా బయటపడ్డాయో చూశాకకూడా అభిప్రాయం అడుగుతారేమిటి ?

సంపాదిస్తున్న ఆడదాన్నే – అణాకీ బేడకీ కాళ్లా వేళ్లా పడి బ్రతిమాలించుకునే – మగవాళ్లున్నారు. ఇక అలాంటివాళ్లు సంపాదనలేని స్త్రీని ఎలా చూస్తారో – సులభంగానే వూహించవచ్చును. సంపాదన ఉండీ దరిద్రంగా బ్రతుకుతోంది ఆడది. సంపాదన లేకపోయినా దర్జాగా బ్రతికే ప్రయత్నాలు చేస్తున్నాడు మగవాడు.

కె. వి. కె. – సికిందరాబాదు

విమర్శను ఆదరిస్తారా మీరు ?

★ సద్విమర్శ అయితేసరి – తిట్టినవాళ్లని భరించి దాన్లోని నిజానిజాలు గ్రహించకల్గడం కూడా – తెలివితేటలే -- ననేవాడు మా పెద్ద మామయ్య !

కె. ఎమ్. కె. – నూజివీడు

నేను ఈమధ్య ఒక అమ్మాయితో "మీతో స్నేహం చేయాలని వుంది అంగీకరిస్తారా ?" అని అడిగాను. అందుకామె సంతోషంగా ఒప్పుకుంది...

★ చెప్పి స్నేహం చేయరు; స్నేహం అన్నది దానంతట అది ఏర్పడి పెరగవలసిన సున్నితమైన మొక్క. స్నేహం చేస్తారా ? అడగడం ఎంత బాగుందో–ఆఁ చేస్తా ! అన్నయ్యలాగ చూసుకుంటా ననడం అంతకంటే బాగుంది. ఇదొక ఆంధ్రా స్మాల్ టౌన్ మెంటాలిటీ.

సామెతల కథలు

యుక్తితో ముక్తి

తెలివితేటలతో, ఇతరులను నొప్పించకుండానే ఎవ్వరైనా, తప్పించుకుని, తన పనిని సాధించుకుంటే "యుక్తితో ముక్తిని సంపాదించావురా" అంటుంటాం.

ఒకానొకప్పుడు, ఒకఊళ్ళో ఒకకోమటి చీరల వ్యాపారం చేసుకుంటూ, నల్గురితో కలివిడిగా మెలుగుతూ, మంచిగా బ్రతుకుతున్నాడు.

అతడిదగ్గరకు ఒకనాడు యమభటులు వచ్చి "యమధర్మరాజు పంపాడు. వెంట బెట్టుకుని తీసుకురమ్మన్నాడ"ని చెప్పారు. కోమటికి గుండెలాగినంత పనైంది. ఈ గండం ఎలా తప్పించుకోవాలా అని ఆలోచించాడు ఆలోచించి, ఆలోచించి "ఎవరూ మిమ్మల్ని పంపించింది?... యమధర్మరాజా?... పాతయమధర్మరాజా?...కొత్త యమధర్మరాజా?..." అని ఏమీ తెలియని అమాయకుడిలా ప్రశ్నించాడు. అంతే! యమభటులు కాగితాలు చూశారు. అడిగినవాడ్ని, అక్కడవుంచి వెళ్ళారు.

యముడివద్దకెళ్ళి, జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పారు "కొత్త యముడు"నే మాట వినేటప్పటికి, యముడికి గుండెల్లో రాయి పడ్డది. భయంతో వణికిపోయాడు. బ్రహ్మకు ఏదైనా కోపం వచ్చి తనకు పోటీగా, నాలోకడి సృష్టి చేశాడేమోనని

బ్రహ్మ వద్దకు పరిగెత్తాడు బ్రహ్మ ఆశ్చర్యపోయాడు తనకేమీ తెలియదన్నాడు.

విష్ణువుకు, తన మీద గిట్టక ఎవరైనా ఫిర్యాదు చేసితే, విష్ణువు నమ్మి, మరో యముణ్ని సృష్టించి ఉంటాడని, విష్ణువు వద్దకు ప్రయాణమయ్యాడు బ్రహ్మకూడ, యముడితో విష్ణువు వద్దకెళ్ళారు. అంతా విని విష్ణువు, తనకేమీ తెలియదన్నాడు.

మరో సృష్టి [illegible] చేయించాడేమోనని. అందరూ ఒక్కొక్కరూ భయపడి, అసలు విషయం తెలుసుకోవాలని కోమటిదగ్గరకెళ్ళారు ముగ్గురూ. 'కొత్త యముడు ఎవడు?' అని అడిగారు గంభీరంగా. కోమటికి అంతా అయోమయంగా ఉంది. గుడ్లు మిటకరించాడు. బ్రహ్మనూ, విష్ణువునూ, యముడిని చూడగానే అతడి మతి పోయింది. వెంటనే కోమటి బ్రహ్మ, విష్ణువు కాళ్ళపై బడి, ఒకచేతితో బ్రహ్మకాళ్ళూ, మరొక చేతితో విష్ణువు కాళ్ళూ గట్టిగా పట్టుకుని శరణు వేడాడు

వాళ్ళ పాద ధూళి తగిలితే చాలుగా స్వర్గానికి వెళ్ళటానికి. కోమటికి పాదస్పర్శ దొరికింది కాబట్టి ముక్తిని పొందాడు.

అలా ఆ సామెత పుట్టుకొచ్చింది. 'కోమటి యుక్తి'ని గురించి చెప్పేటప్పుడు కూడా, ఈ కథను చెబుతూంటారు

— పద్మావతి గంగాధర్

జీవితగమ్యం

(14వ పేజీ తరువాయి)

కోమలి తూలి, పడకుండా చేతితో యాకూబ్ భుజం పట్టుకుని, మళ్ళీ సర్దుకుని నిల్చుంది. ఆ క్షణంలో అప్రయత్నంగా ప్రభాకరం వీళ్ళను చూశాడు! ఉగ్రుడై పోయాడు.

"కోమలి! ఇంటికి వస్తావా?"

"మావయ్య అన్నయ్యా! ఎక్కడనుంచి వస్తున్నావు? పద వస్తా! యాకూబ్, నేనింటికిపోతున్నా! రాధ వస్తే చెప్పు" అని ప్రభాకర్ని అనుసరించింది. ప్రభాకరంకి తన అక్క లేచిపోయిందగ్గర్నుంచి ఒక రకమైన యాలర్జి పెంపొందింది అంతరంగంలో. ప్రేమించుకోడమన్నా, ఆడపిల్లలు మొగపిల్లలతో నవ్వుతూ మాట్లాడితే చెప్పలేనంత వణుకు, ద్వేషం కల్గుతాయి.

"కోమలి! నీ సంగతి చూస్తూంటే నీకు లక్ష్మక్క బుద్ధులు అబ్బుతున్నట్లున్నాయి."

"ఏమిటన్నయ్యా అలా అంటున్నావు?"

"ఆ యాకూబ్ ఎవడు? వాడికి, నీకు పరిచయం ఎలా కల్గింది?"

"అతడు మా ఇన్‌స్టిట్యూట్‌లో నాలాగే షార్టుహాండు నేర్చుకుంటున్నాడు. అంతే! అంతకంటే మా యిద్దరి మధ్యా మరే సంబంధం లేదు."

"అయితే వాడితో ఆ షికార్లేమిటి? వాడితో ఆ నవ్వు లేమిటి? ఆ భుజం పట్టుకోడమేమిటి? సిగ్గు లేదూ! అదీ నలుగురి ముందర."

"నేనేం అంత సిగ్గుమాలిన పని చెయ్యలేదు. తోటి స్టూడెంట్లతో మాట్లాడడం తప్పా?"

"సరిగ్గా లక్ష్మక్కలా మాట్లాడుతున్నావు. లక్ష్మక్క గతి ఏలా కాలిందో తెల్సుగా"

"లక్ష్మక్క గతేం కాలలేదు, చక్కగా కాపురం చేసుకుంటూంది."

ఆ జవాబుతో ప్రభాకరం రెచ్చిపోయాడు.

"కోమలీ! వెర్రిమొర్రి వేషాలు నాదగ్గర వేయకు. లక్ష్మక్క చక్కగా నాయుడితో కాపురం చేసుకుంటున్నది కనుక నువ్వీ తురకవాడితో లేచిపోయి పెండ్లి చేసుకుని హాయిగా కాపురం చేద్దామనుకుంటున్నావా? అయితే నీకన్నా లక్ష్మక్కే నయం. అది కులాంతర వివాహం చేసుకుంది! నువ్వు మతాంతర వివాహమే చేసుకుందామనుకుంటున్నావు కాబోలు. అలాగైతే నా ఇంట్లో ఉండొద్దు. నీ ఇష్టమొచ్చిన చోటికి పో. నీ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తించు" అని కోపంగా ఆ గదిలో నుంచి వెళ్ళిపోయాడు.

కోమలి నిశ్చేష్టురాలైంది. "కాకతాళీయంగా జరిగిన ఓ చిన్న సంఘటన ఎంత తుఫాను లేవదీసింది. అన్నయ్య యెంతెంత మాటలన్నాడు! ఇకరికి ఇక్కడ కూడా నాకు నీడ లేకుండా పోయింది. ఏమిటి నా బ్రతుకు ఇలా దారి తెన్నూ లేకుండా పోతూంది! ఏమి చెయ్యాలి? ఎక్కడకు పోవాలి? ఆ కాకినాడకు పెట్టిన ఉద్యోగం వస్తే బాగుండును" అని ఆ రోజంతా యేడుస్తూ కూర్చుంది.

ఆ మరునాటి నుంచి మరి ఇన్‌స్టిట్యూట్‌కి పోలేదు. పదిహేను రోజుల క్రితం ఓ వార్తాపత్రికలో, "కాకినాడలో వున్న జూబిలీ ఎక్స్‌పోర్టర్స్ కంపెనీకి స్టెనో

పోయిన సర్టిఫికెట్లు కావలెను. స్త్రీలు మాత్రమే దరఖాస్తులు పెట్టవలెను. చిన్న సైజు ఫోటో కూడా పంపవలెను. వయస్సు 30 సంవత్సరాల లోపుండవలెను. షార్టుహాండు తెలిసిన అభ్యర్థినికి ప్రాముఖ్యత ఇవ్వబడును. జీతం మూడు వందలు" అన్న ప్రకటన పడింది. వెంటనే కోమలి తన అప్లికేషను పంపింది. ఇంత వరకూ ఏ కబురూ లేదు. ఈ పరిస్థితిలో ఆ ఉద్యోగం ఏలాగైనా వచ్చేటట్లు చెయ్యమని దేవుణ్ని ప్రార్థించడం మొదలెట్టింది. ఆ సంవత్సరమంతా నేర్చుకుని షార్టుహాండులో మంచి స్పీడు తెచ్చుకుంది. ఇంకా నెల్లాళ్లలో పరీక్షకు కట్టాలి. ఇంతలో ఈ అవాంతరం వచ్చింది. రోషం పుట్టి, అన్న ప్రభాకరంకు మరెట్టి అనుమానం కల్గకుండుకు ఏలివ్వకపోడానికి ఇన్‌స్టిట్యూటుకు మరి వెళ్ళడం మానుకుంది. ఏకంగ పరీక్షకే వెళ్దామనుకుంది. ఇంటిలోనే ప్రాక్టీసు చేస్తోంది.

పోనీ తిరిగి స్వంత అన్న భాస్కర్ దగ్గరకు పోతేనేమి? అన్న ఆలోచన కోమలికి కలుగకపోలేదు. దాని తిరిగిపోవడానికి వీలు లేకుండా భాస్కర్ అడ్డుగోడ నిర్మించాడు. కోమలి పార్వతీపురం వచ్చిన కొత్తలో పదిహేనురోజులకోమారు చెల్లెలు యోగక్షేమాలు కనుక్కొనేవాడు. మూడునెలలు గడిచేసరికి నెలకో ఉత్తరం వ్రాసేవాడు. అలా మరో నాలుగునెలలు వ్రాసేక పూర్తిగా వ్రాయడం మానుకున్నాడు. మొదట్లో వ్రాసిన ఉత్తరాలలో కోమలి లేకపోవడం వల్ల ఇల్లు చాల వెల్తిగా ఉందని, బాబు అత్తని తల్చుకుంటున్నాడని వ్రాసేవాడు. తరువాత ఉత్తరాలలో కోమలి తొందరపాటు పని చేసిందనీ, వింత ఆవేశం వచ్చినా వదినను కొట్టబోవడం ఏ విధంగా ఆలోచించినా సబబుగా లేదని, కోమలి ఆ ఇంట్లో కాలు పెడితే ఉరిపోసుకుని చచ్చిపోతానని శ్రీదేవి శపథం చేసిందని వ్రాసేవాడు. కోమలి కొంత ఆవేశం, తొందరపాటు మానుకుని ప్రవర్తించడం మంచిదని హితబోధ చేసేవాడు.

! ఆఖరి రెండు ఉత్తరాలలో స్వంత అన్నయ్య, వదినల మీద ఏమాత్రం గౌరవం, అనురాగమున్నా అలా ఇల్లు విడిచి, తెగించి పరులవంచన చేరదనీ, తన బాగోగులు చూసుకునేంత పెద్దది అయిపోయాననుకోవడం బాగోలేదని నిందిస్తూ వ్రాసాడు. అలా వ్రాయడానికి కారణం శ్రీదేవి బోధనా, కొంత కోమలి ఊహాజులు. కోమలి తన వ్యక్తిత్వం గురించి, తన స్వాతంత్ర్యంగురించి అంతగా నొక్కివ్రాయడం చెయ్యకపోవాల్సింది. ఏమయితేనేం భాస్కర్ ఇంటి తలుపులు కోమలి కోసం మరి తెరచిలేవని కోమలి తెల్సుకుందుకు ఎక్కువకాలం పట్టలేదు.

ఆఖరికి దేవుడు కరుణించాడు. మరో పదిరోజులకు కోమలికి ఉద్యోగం ఇచ్చినట్లు, వెంటనేవచ్చి జాయిన్ అవమని కాకినాడ నుండి ఆర్డరు కాగితం వచ్చింది. కోమలి ఆనందానికి అవధిలేదు. వెంటనే వెళ్ళి ఆ ఊరులోని ఈశ్వరుడికి అభిషేకం చేయించి వచ్చింది. అన్న ప్రభాకరంకి, పెళ్ళికి

జీవితగమ్యం

ఈ శుభవార్త చెప్పింది. ఒక విధంగ వాళ్ళు సంతోషించారు. ఈ రీతిగ కోమలి బ్రతుక్కి ఓదారి యేర్పడిందని, తమ మీద ఆధారపడవల్సిన అవసరం మరిలేదని.

కోమలి యెంతో ఉత్సాహంతో ఆ మరునాడు ఎక్స్‌ప్రెస్ ట్రెయినుకు …గ నాదకు బయలుదేరింది. ప్రభాకర్ స్టేషనుకు వచ్చి వీడ్కోలు చెప్పాడు.

25

కోమలి సూట్‌కేసును తీసుకుని సరాసరి ఆఫీసుకే వెళ్ళింది. అక్కడున్న హెడ్ గుమాస్తాకు తనకు వచ్చిన ఆర్డరు చూపించింది. హెడ్‌గుమాస్తా మేనేజరు గదిలోకి వెళ్ళి అయిదునిమిషాల తరువాత వచ్చి కోమలిని మేనేజరు గదిలోకి వెళ్ళమని చెప్పాడు. కోమలికి గుండెదడ పట్టుకుంది. మెల్లగ ఆ సగం తలుపుల్ని తోసుకుని లోపలికి వెళ్ళింది.

"నమస్కారం సార్!"

ఆ మేనేజరుకు ముప్ఫైయ్యేండ్లు వయస్సుంటుంది. పచ్చటి శరీరం, ఆరోగ్యంగా, అందంగా ఉన్నాడు. గంభీరమైన ముఖం. లోనికి వచ్చిన కోమలిని దీక్షగా చూశాడు. ఆ చూపుకు కాస్త వణికిపోయింది కోమలి.

"ఇలా వచ్చి కూర్చోండి."

కోమలి టేబిలు దగ్గరగా వచ్చి ఓ కుర్చీలో జాగ్రత్తగ కూర్చుంది. "థాంక్స్ సార్!"

"మీ సర్టిఫికెట్లన్నీ తెచ్చారా?"

"తెచ్చాను సార్! ఇవిగో"— సర్టిఫికెట్లన్నీ అందించింది.

సర్టిఫికెట్లన్నీ చూసి, "మరి మీరు షార్ట్‌హాండ్ పాసవలేదా?"

"లేదుసార్! అసలు పరీక్షకు వెళ్ళలేదు. వచ్చే పరీక్షకు కూర్చుందామనుకుంటున్నాను. మంచి ప్రాక్టీసుంది. నిముషానికి 80 మాటలు వ్రాయగలను సార్."

"మీ టైపు స్పీడెంత?"

"హైయ్యరు పాసయ్యాను సార్! నిముషానికి 40 మాటలు కొట్టగలను."

"సరే ఈ లెటరు తీసుకోండి చెప్తాను. తరువాత టైపుచేసి చూపండి— ఆ ప్రక్క గదిలో టైపు మిషనుంది. స్పీడుకన్నా ముఖ్యం, వీలైనంతగా తప్పులు లేకుండా టైపు

చేయడం. ఒక ఒరిజినల్, రెండు కాపీలు కావాలి."

మొదటేటు సీటులో ఒక పెద్ద ఉత్తరం చెప్పాడు మేనేజర్ మోహనరావు. కోమలి డిక్టేషను తీసుకుని ప్రక్కనున్న గదిలోకి వెళ్ళింది. అది మేనేజరు గారి పెర్సనల్ స్టెనో టైపిస్టు గది. ఆ ఉద్యోగాన్నే కోమలికిచ్చారు. నేలమీద అందమైన లినోలియమ్ షీటు పరచుంది. గదికి మధ్యన గోద్రెజ్ టేబిలు, టేబిలు ముందర రివాల్వింగ్ కుర్చీ, టేబిలుమీద అందమైన టైపు మెషిన్. టేబిలు డ్రాయరులో తెల్లకాగితాలు, కార్బన్ పేపర్లున్నాయి. టేబిలుకి ఎడం ప్రక్కన ఫైల్సు పెట్టుకుందుకు నాలుగు అరల షెల్ఫు ఉంది. ఆ గదికి ఎదురుగా ఆఫీసు వరండాలోకి పోవడానికి ద్వారముంది. గోడకు అమర్చిన చిన్న గ్లాసు తలుపులు, అల్మయిరాలో ఓ అరడజను [illegible] సౌవర్లు, ఫారిన్ హాఫ్ సెట్టు, స్టేప్లర్లు పెద్దది ఒకటి, చిన్న దొకటి, [illegible] గమ్ సీసాలు అన్నీ ఉన్నాయి. అన్నీచాలా అందమైన [illegible] వి. ఆ గది చూస్తే కోమలికి సంతోషం వేసింది.

త్వరగా, జాగ్రత్తగా టైపు చేసి తీసుకుని వచ్చింది. మేనేజరు ఆ ఉత్తరాన్ని చదివి తృప్తి చెందాడు.

"వెరీ గుడ్! ఇక్కడ మాత్రం ఒక తప్పు పడింది. రిసీవ్ ఆర్. సి. ఇ. బి. బదులు ఆర్. సి. గా ఇ పడింది. పరవాలేదు. స్పేసింగ్, నీట్‌నెస్ బాగుంది. మీది ఊరు ఎప్పుడు వచ్చారు?"

"ఇప్పుడే సార్! వరాసరి స్టేషను నుంచి ఇక్కడికే వచ్చాను."

"మీకీ ఊరులో ఎవరైనా బంధువులు కాని, స్నేహితులు కాని వున్నారా?"

"ఎవ్వరూ లేరండి."

"అయితే ఇబ్బందే! సరే హెడ్ క్లర్కు జగన్నాధంగారు ఏమైన సహాయం చెయ్య గలరేమో చూద్దాం" అని బెల్ నొక్కి ప్యూన్ చేత జగన్నాధంను పిలిపించాడు.

"జగన్నాధంగారూ! ఈ అమ్మాయి స్టేషను నుంచి ఇక్కడికే వచ్చింది. ఈ ఊరులో ఎవ్వరు తెలియదు. ఈ అమ్మాయి ఉండడానికి ఎక్కడైనా ఏర్పాటు చేయ గలరా? మన ఆఫీసులో ఉన్న లేడీ క్లర్కు లంతా కుటుంబాలతో ఉంటున్నారను కుంటా!"

"అవునుసార్! కాని మాలిని ఉంటున్న ఇంట్లో చాలా వాటా లున్నాయి. అందులో ఏదైనాభాగం ఖాళీగా ఉందేమో కనుక్కుంటా సార్. అంతగా ఎక్కడా కుదరకపోతే మా ఇంట్లో అంతవరకూ ఉంచుతాను సార్."

"చాలా థాంక్స్! ఆ అమ్మాయి బాధ్యత మీదే. మిస్. కోమలి మీరివాళ పని చెయ్య నక్కరలేదు. ఉద్యోగంలో ఈ రోజే చేరి నట్టు రిపోర్టివ్వి, మీ బస గురించి జగ న్నాధం గారితో వెళ్ళండి."

ఇంతకు పూర్వం స్టెనో టైపిస్టుగా ఓ యువకుడు పని చేసేవాడు. అతడికి స్పీడు కాస్త తక్కువ. దానివల్ల అతడికీ, మేనేజరుకీ అప్పుడప్పుడు చిన్న చిన్న ఘర్షణలు జరుగుతుండేవి. ఆ కుర్రాడికి హైదరాబాదులో మరో మంచి ఉద్యోగం రావడం వల్ల ఇక్కడ రాజీనామా ఇచ్చేసి వెళ్ళిపోయాడు. తరువాత మేనేజరు ఆ ఉద్యోగాన్ని ఏ అమ్మాయికైనా ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అందమైన అమ్మాయి ఉంటే ఆఫీసుకు నిండుతనం వస్తుందని అతడి ఊహ. అందుకే దరఖాస్తు లతో పాటు ఫోటోలను కూడా కోరాడు. దరఖాస్తుదారు లందరిలోకి కోమలి అంద మైంది— పైగా కోమలి వాళ్ళ [illegible] చేతానికే ఉపకరిస్తుంది. అందుకే కోమలికి ఆ స్టెనో టైపిస్టు ఉద్యోగం ఇచ్చారు.


జగన్నాధంగారి వెనకే ఆఫీసులోకి వెళ్ళింది. కోమలి ఆ మేనేజరుగారి మంచితనానికి మనసులోనే ఎన్నో ధన్యవాదాలు చెప్పుకుంది. జగన్నాధం ఆఫీసులోకి తీసుకుని వెళ్ళి అక్కడున్న గుమాస్తా లందరికీ కోమలిని పరిచయం చేశాడు. తరువాత మాలినిని పిలిచి అడిగాడు—

"మా ఇంట్లో ఖాళీలేదు కాని, మా వెనక వీధిలో సుబ్బమ్మగారి ఇంటిలో ఓ చిన్న పోర్షను ఖాళీ అయింది. ఆ ఇంట్లో ఓ గది, వెనక వరండా, వంటకుండుకు ఉన్నాయి. ఆ వాటా అద్దె ముప్పయి రూపాయలు. కావాలంటే కోమలిగారు చూడొచ్చు."

"మాలినీ! నీకు కావలిస్తే రెండు గంటలు సెలవిస్తాను. ఈ అమ్మాయిని తీసుకుని వెళ్ళి ఆ ఇంటిని చూపించు. నచ్చితే ఇప్పుడే తీసుకోడం మంచిది. ఈ అమ్మాయికి ఈ ఊరులో ఎవ్వరూ తెలియదట. ప్లీజ్! ఈ కోమలికి కాస్త సాయం చేసి పెట్టు."

"అలాగేనండి! రండి కోమలిగారు"

కోమలి తన పెట్టెను తీసుకుని జగన్నాధంకు నమస్కారం పెట్టి మాలిని వెంట బయలుదేరింది. మాలినికి ఇరవై అయిదు సంవత్సరాల వయస్సుంది. కోమలి కన్న వయస్సులో ఓ సంవత్సరం పెద్దది. చాల సరదామనిషి. [illegible] గా ఉంటుంది. [illegible] కామగోలు సెక్షనులో సీనియర్ గుమాస్తా.





జీవితగమ్యం

స్కూల్ ఫైనల్ పాసయింది. అది దేవయి ఆ కంపెనీలో పని చేస్తోంది. ఒకప్పుడు మేనేజరు మోహనరావుకి కుడిభుజంగ ఉండేది, గాని మాలినికి టైపు గాని షార్టు హాండు గాని రాకపోవడంచే ఆ ఉద్యోగం ఖాళీ అయినప్పుడు ఆమెకు మేనేజరు ఇవ్వలేకపోయాడు.

సుబ్బమ్మగారింట్లో నాలుగు వాటాలున్నాయి. అందులో ఇదో చిన్నవాట. మిగత మూడు వాటాల్లో భార్యా పిల్లలతో ఉన్న ఉద్యోగులే ఉన్నారు. కోమలి తనకు రక్షణకు ఫరవాలేదనుకుంది. వెంటనే ముప్పై రూపాయలు అడ్వాన్సు ఇచ్చేసి ఆ గదిని తీసుకుంది. మాలిని తిరిగి ఆఫీసుకు పోయింది.

కోమలికి చాల ఆనందంగా ఉంది. ఉద్యోగం దొరికింది. ఇల్లు దొరికింది. స్నానంచేసి, బట్టలు మార్చుకొని, హోటలుకి వెళ్ళి భోజనంచేసి అలా బజారుకు వెళ్ళి ఓ జనతా స్టౌ, వంటకు కావల్సిన గిన్నెలు, ఇతర సామగ్రి, పప్పులు అన్నీ కొనుక్కొని ఒక రిక్షాలో తీసుకుని వచ్చింది. సాయంత్రం మాలిని ఆఫీసు నుండి రాగానే ఆమెను తీసుకుని బజారుకు వెళ్ళి, రెండు ప్లాస్టిక్ బకెట్లు, మగ్గులు, టాయిలెట్ సామాన్లు, రెండు మంచి చీరలు, [illegible] చెప్పులు కొనితెచ్చుకుంది. ఆ రోజంతా చాల ఉత్సాహంగా ఉంది. పార్వతీపురం నుండి వచ్చేటప్పుడు ఆ ఊరులోనే పోస్టాఫీసు నుండి ఓ మూడువందలు తీసి తన వెంట తెచ్చుకుంది, అవసరం వస్తుందని.

26

కోమలి ప్రొద్దున్నేలేచి కాలకృత్యాల్ని పూర్తిచేసి, కాఫీ పెట్టుకొని త్రాగి, స్నానం చేసేక ఆ గదిలోనే గోడకున్న శివపార్వతుల పటానికి నమస్కారం పెట్టేది. ఒక అగరు వత్తి వెలిగించేది. తరువాత వెనుకున్న వరండాలో వండుకొని తొమ్మిదింపావుకల్లా భోజనం చేసేది. ముప్పావు తొమ్మిదిన్నరకు ఇంటి నుంచి బయలుదేరి మాలిని ఇంటికి వెళ్ళేది. ఆ సరికి మాలిని సంసిద్ధంగా ఉండేది. ఇద్దరుకలిసి సరదాగా మాట్లాడుకుంటూ అలా నడచి ఆఫీసుకు ఓ అయిదు నిముషాలు ముందుగానే వెళ్ళేవారు.

ఆ మరునాడు జగన్నాధం వచ్చి ఆమె ఉద్యోగాన్ని వివరించి చెప్పాడు. ఆఫీసుకొచ్చే రొటీన్ ఉత్తరాలు ఆఫీసులోనే వ్రాసి టైపు చేస్తారు. ఆ పర్యవేక్షణ తను చేస్తాడు. సంతకాలు మాత్రం మేనేజరు పెడ్తాడు. ముఖ్యమైన ఉత్తరాలు మేనేజరే స్వయంగా చూడవల్సినవి, మేనేజరు చూసి వాటికి జవాబులు మేనేజరు స్వయంగ డిక్టేటు చేస్తాడు. ఇదిగాక కంపెనీలోని ఉద్యోగులకు సంబంధించిన విషయాలన్నీ మేనేజర్ స్వయంగ చూసుకుంటాడు. అట్లాంటి ఉత్తరాలన్నీ స్టెనో టైపిస్టు స్వయంగ డిక్టేషను తీసుకుని టైపు చేసి, మేనేజరు సంతకాల తరువాత ఉత్తరాల బట్వాడా సెక్షనుకు పంపాలి. ఇదిగాక స్టెనో టైపిస్టుకి మరికొన్ని విధులున్నాయి.

సరిగ్గా పదకొండు గంటలకు నాలుగు బిస్కట్లు, ఒక కప్పు కాఫీ ట్రేలో సర్ది మేనేజరుగారికి ఇవ్వాలి. ఆ సమయమప్పుడు స్టెనో కూడ తీసుకోవచ్చు. ఒంటి గంటకు మేనేజరు తన ఇంటికి భోజనానికి వెళ్ళి తిరిగి రెండు గంటలకు వస్తాడు. సరిగ్గా మూడుగంటల ముప్పై నిముషాలకు మేనేజరుగారింటి నుండి పంపిన ఫలహారాన్ని ట్రేలోసర్ది, ఒకకప్పుటీతో మేనేజరుగారి టేబిలుమీద పెట్టాలి. కాఫీ, టీలు మాత్రం స్టెనో గదిలోనే ఓ మూలనున్న బల్లపైన ఎలక్ట్రిక్ హీటర్ మీద కాచి ఇవ్వాలి. ఈ పనులన్నింటికీ మేనేజరుగారి ప్యూన్ సహాయపడ్తాడు. బాధ్యత మాత్రం స్టెనోది.

అప్పుడప్పుడు వ్యాపార విషయాలు మాట్లాడుకుందుకు అతిథులు వస్తుంటారు. వాళ్ళకు ఎప్పుడు ఏ విధమైన ఫలహారాదులు కావాలో మేనేజరుగారే చెప్తారు, స్టెనో అడుగనవసరం లేకుండానే. అప్పుడు వాటిని ఆఫీసు ప్యూను చేత బజారు నుండి తెప్పించి, ట్రేల్లో సర్ది ప్యూనుచేత లోనికి తీసుకునివెళ్ళి, తనే స్వయంగా మేనేజరు గదిలో ఉన్న టేబిలు పైన ముచ్చటగ అమర్చి పెట్టాలి. ఒక విధంగా స్టెనో టైపిస్టు ఆ ఆఫీసుకు హోస్టెస్‌గా పని చెయ్యాలి.

నెల మొదటి తారీఖున హెడ్‌క్లర్కు జగన్నాధం నూరు రూపాయలు ఇంప్రెస్టు డబ్బు ఇస్తాడు ఈ ఖర్చులన్నింటికీ. ఆ

డబ్బు అయిపోగానే మళ్లీ అతడిని అడగగానే ఇస్తాడు. రోజువారీఖర్చు వివరంగా వ్రాయ నవసరంలేదుగాని, రోజుకు మొత్తం ఖర్చు యెంతైందో వ్రాస్తే చాలు. రెండు పూటల మేనేజరుగారితో బాటు స్టాఫ్‌కి సైతం కాఫీ ఫలహారాలు చెయ్యొచ్చు. ఈ ఖర్చంతా ఆఫీసే భరిస్తుంది.

"ఏమమ్మా! ఈ పనుల్ని చెయ్యడంలో నీకేమీ నామోషీ లేదుకదా. ఒక్క విషయం తెల్సుకో - మనింటికి ఎవరైనా అతిథులు వస్తే వాళ్ల నాదరించడం మనవిధి గనుక, ఆఫీసుకు మన ఖాతాదారు వచ్చినప్పుడు వాళ్లకు ఆతిథ్యం ఇవ్వడం మన కర్తవ్యం. ఈ చిన్న పనుల్ని నువ్వే చూసుకోవాలి. ప్యూను రామయ్య ఏ సహాయం చెయ్యమన్నా చేస్తాడు. ఫలహారం అయిపోయాక వాడే ప్లేట్లన్నీ తీసేసి శుభ్రం చేస్తాడు. మేనేజరు తనకు గాని, అతిథులకు గాని ఏం కావల్సివచ్చినా నీకే చెప్తారు. అక్కడ డబ్బు ప్రస్తావన రాకూడదు. నీ దగ్గరున్న ఇంప్రెస్టు డబ్బు చాలకపోతే నన్నడుగు, నేను వెంటనే ఇస్తా. అలా వ్యవహారం మర్యాదగా పోవాలి. ఏమమ్మా చేస్తావా?"

"తప్పకుండా చేస్తాను, సార్! ఇందులో నామోషీ నాకేం కనిపించడంలేదు. అది నా ఉద్యోగ ధర్మంగానే తీసుకుంటా. విమానాలలో పని చేస్తున్న ఎయిర్‌హోస్టెస్సులు చేస్తున్న పని ఇదే కదా! ఫరవాలేదు లెండి, నేచేస్తా."

కోమలి ఆ మరునాటి నుంచీ చాలా ఉత్సాహంగానే పనిచేసేది. కోమలి తయారు చేసిచ్చిన కాఫీ, టీలు బాగున్నాయని మేనేజరు మోహనరావు మెచ్చుకున్నాడు. కోమలి కూడా ఈ విధంగా కాఫీ ఫలహారాల సమస్య లేకుండా పోయింది. మేనేజరుగారి ప్యూను రామయ్య చాల మంచివాడు. కోమలికి అన్ని విధాల సహాయపడేవాడు. ఏ విషయంలోనూ చికాకుపడేవాడు కాడు. ఏ పని చెప్పినా వెంటనే చేసేవాడు.

కోమలికి ఆఫీసుపని చేయడం చాలా ఉత్సాహంగా ఉండేది. మేనేజరు మోహనరావు మర్యాదగానే ప్రవర్తించేవాడు. చిన్నదైనా కోమలి టైపు చెయ్యడంలో ఒకటి రెండుతప్పులు పడ్డా ఏమీ చికాకు పడేవాడు కాడు. సరిదిద్దమనేవాడు. అంతే! ఆఫీసులోని మిగతాక్లర్కులు కోమలితో చాల సౌహార్దంగ మాట్లాడేవారు. హెడ్ క్లర్కు జగన్నాథం చాలా సహాయం చేసేవాడు. కలుసుకొన్న రోజే విశేషం కోమలి, మాలిని మంచి స్నేహితులయ్యారు.

ఆఫీసుకు కలిసి వచ్చేవాళ్లు. ఆఫీసు అయిపోగానే కబుర్లు చెప్పుకుంటూ అలా బజారులోంచి బట్టలషాపులోని షోకేసులన్నీ చూసుకుంటూ ఇంటికి పోయేవారు. అప్పుడప్పుడు కోమలి మాలినిని హోటలుకి తీసుకువెళ్ళి కాఫీ ఇప్పించేది. ఓ ఆదివారం మాలిని కోమలిని భోజనానికి పిలిచింది. ఎప్పుడు కోమలి, మాలినిని పిలవడానికి వెళ్ళినా అసరికి మాలిని ముస్తాబై ఆఫీసుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉండేది. అందుచేత ఆ ఇంట్లోకి వెళ్ళే అవసరం కోమలికి కలుగలేదు. కోమలి మాలిని వివరాలు అడుగలేదు. ఓ నెల్లాళ్లయేసరికి ఇద్దరు చాల సన్నిహితులయ్యారు.

ఆనాడు మాలిని పిలుపుపై ఆమె ఇంటికి భోజనానికి కోమలి వెళ్ళింది. మాలి నింట్లో మాలిని తల్లి, చెల్లెలు, తమ్ముడు ఉన్నారు. మాలిని తండ్రి అయిదేళ్ళ క్రిందట పోయాడట. అతడు ఓ రోడ్డు రవాణా సంస్థలో గుమాస్తాగా ఉండే వాడట. అతడు పోయినంతరువాత ఆ ఇంటికి మాలినే దిక్కు అయింది. తమ్ముడూ, చెల్లెలు స్కూలులో చదువుతున్నారు. అతడు పోయిన నాటికి కోమలి స్కూలు ఫైనలు పాసయి ఇంట్లో ఉండేది. తల్లి [illegible] రెండు రోజులు మంచం యెక్కేది. ఇంట్లో పైసాలేని స్థితి. అతడి స్నేహితులు పలుగురు కలిసి మాలినికి ఆ తండ్రి ఉద్యోగం ఆ కంపెనీ వాళ్ళను అభ్యర్థించి ఇప్పించారు. అక్కడ ఓ ఆరు నెలలు చేసిన తరువాత రెండు వందల జీతంపై ఈ జ్యూబిలీ ఎక్స్‌పోర్టర్స్‌లో ఉద్యోగం దొరికింది. ఆ కంపెనీకి మేనేజరు మోహనరావు తండ్రి, మరిద్దరు వ్యక్తులు మొత్తం ముగ్గురు యజమానులు.

మాలిని ఉద్యోగంలో చేరిననాటికి మోహనరావు తండ్రి రామరాజుగారు మేనేజింగు డైరెక్టరుగా వుండేవారు ఆ ఆఫీసులో. ఆయన ఆరోగ్యం చెడిపోవడంవల్ల ఆ స్థానంలో తన కొడుకునుంచి, తను హైదరాబాదు వెళ్ళిపోయారు. మిగతా ఇద్దరు యజమానులు హైదరాబాదు వాస్తవ్యులే. మాలిని సంవత్సరానికి ఇరవై రూపాయల ఇంక్రిమెంటు పుచ్చుకుంటూ మెల్లగా ఈ అయిదేళ్లలో మూడు వందల రూపాయల జీతంకి వచ్చింది.

మెల్లగా ఆ కుటుంబాన్ని నడుపుతోంది. ఆమెకు ఆధారం ఆ ఉద్యోగమే! అందుకే ఆ ఉద్యోగాన్ని సంరక్షించుకుందుకు ఎంతో వినయంగా ప్రవర్తించేది. ఎంతో నమ్మకంగా, శ్రద్ధగా పని చేసేది.

(ఇంకా వుంది)



ఫాలాక్షుని డైరీ

దైవలీల!

బ్రిటనుకు చెందిన లాంగ్ ఐలాండ్ నంట్ వుడ్ అనే చోటులో నివసిస్తున్న ఒక వ్యాపారి దారుని కూతురు 10 ఏళ్ళ జెస్సిమెక్ అనేది ఓ మొక్క ఆకు తుంపి తీసుకొచ్చి జీవిత చరిత్ర పుస్తకంలో ఓ పేజీలో పెట్టి ఆనక ఆ విషయం మరచిపోయిందట. ఒక సంవత్సరం గడిచాక యధాలాపంగా ఆ పుస్తకం తెరచి చూసేసరికి ఆ ఆకు అలాగే పెట్టినట్టు పచపచలాడుతూ ఉందట. అంతేగాక ఆ ఆకుమీద ఏసుక్రీస్తు బొమ్మ ఉన్నదట. ఈ బొమ్మ ఆకు మీదకు ఎలా వచ్చిందో వారికేగాక, ఆ వింత చూడవచ్చిన వేలాది జనులకు, క్రైస్తవ మత ప్రచారకులకు కూడా అర్థం కాలేదట— ఓ గాడ్ ఆహా గాడ్.

మనిషికి కోతిరక్తం?


రెంజూజా అనే ఓ జాతి కోతి మనుష్య జాతికి చాలా దగ్గర సంబంధం కలిగి ఉన్నదట. ఈ జాతి కోతి రక్తం దాదాపు మనిషి రక్తాన్ని పోలిన ధర్మం కలిగి ఉంటుందట. మనిషి రక్తం కావాలంటే ఈ జాతికోతి రక్తం ఎక్కించవచ్చునా, అని విజ్ఞానులు పరిశోధిస్తున్నారట.

రోగాల్ని కనిపెట్టే యంత్రం!

ఇజ్రాయెలుకు చెందిన టెల్అవీవ్ విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు విజ్ఞానులు ఓ కొత్త రకం యంత్రం కనిపెట్టారు. ఈ యంత్రం మామూలుగా బరువు చూసుకునే యంత్రంలా ఉంటుందట. దానిమీద ఎక్కి కాసేపు నిలబడితే మన శరీరంలో ఉన్న అనేక లోపాలను, వైద్య సహాయం వెంటనే కావాల్సిన రోగాలను పసిగట్టి ఆ విషయం బయట పెడుతుందట. ఎలక్ట్రో విధానం, కంప్యూటరు విధానం జతచేసిన ఈ యంత్ర సహాయంతో ఒక మనిషి శరీరమంతా ఓ సారి పరిశీలించి ఏమేమి రోగాలున్నాయో కనిపెట్టవచ్చునట— హమ్మయ్యా! ఈ విషయం వినటానికే ఉంటే పోదూ!

నకిలీ కందిపప్పు!

కందిపప్పు ఆకారంలో ఉండి అదేరంగులో ఉండే పప్పు [ఆ పప్పు "మేరసెటో" పప్పు] ఎక్కువగా వాడితే పక్షవాతం వచ్చే ప్రమాదమున్నదని వైద్య విజ్ఞానం గోల పెడ్తోందట. ఇది కందిపప్పుకు బదులుకూడా ఉపయోగిస్తారట చాలా చోట్ల. ఈ పప్పులో "బెటా ఆక్సలైట్ అమినో" అనే ఆమ్లం ఉంటుందనీ, అది పక్షవాతం తెచ్చే స్వభావం కలదని వారు అభిప్రాయపడ్డారట.



థాయిలాండ్‌లో ఆడపెత్తనం!

మన దేశంలో కుటుంబానికి పెద్ద "మగవాడు" అతని ఆదేశానుసారమే [సామాన్యంగా] కుటుంబం నడుస్తుంది. అతను సంపాదిస్తాడూ, ఖర్చూ నిర్వహిస్తాడు. కానీ థాయిలాండ్‌లో కుటుంబానికి స్త్రీ పెద్దట. సంపాదించినా, లేకపోయినా ఆ కుటుంబాన్ని నిర్వహించేది, ఖర్చు పెట్టేది అక్కడ స్త్రీయేనట. బజారులకు వెళ్ళటం, కొనుగోలు చేయడం, చివరికి భర్తకు కావల్సిన కొనుగోలు కూడా స్త్రీయేనట. అంతేగాక ఆ దేశంలో స్త్రీలను ఎవరి పిల్లలు మీరంటే, వారు తల్లి పేరు చెప్తారట— ఇది బాగుంది.

హత్యకి పురికొల్పిన వ్యసనాలు!

సింగపురం అనే వూరికి చెందిన 32 ఏళ్ళ సత్యనారాయణ్ కల్లు గీసేవాడట. అతను తనకు సొంతమైన పొలాన్ని అమ్మి, వచ్చిన సొమ్ము మూటలు పెట్టి తాగి, జూదాలు ఆడి, వ్యభిచరించి ఖర్చు చేసి పారేశాడట. దాంతో అతని భార్య 30 ఏళ్ళ మంగాయమ్మ భర్తతో పోట్లాడి తన ఐదుగురు పిల్లలనూ తీసుకుని తన అన్నగారింటికి వెళ్ళిపోయిందట. డబ్బంతా అయిపోయిన సత్యనారాయణ్ మరో స్థలం కూడా అమ్మేసేద్దామని ప్రయత్నిస్తే నీ భార్య సంతకం తేవాలి కొనం అన్నారట. దాంతో అతను భార్యను సంతకం చెయ్యమని బలవంతం చేస్తే ఆమె ఒప్పుకోనందట. ఆమె మాటలకి నిర్లక్ష్యంగా చూసేసరికి ఆవేశం వచ్చి, ఆ సత్యనారాయణ దారి కాచి, ఆమె తాటితోపులో ఒంటరిగా పోతూండగా కొబ్బరి బొండాలు కొట్టే కొడవలితో ఆమెను ఖండ ఖండాలుగా నరికేశాడట.

రాహుకాలం–యమగండం!

నటుడు జయగణేశ్‌కు సినిమాల్లో అనుకున్నంత ప్రోత్సాహం లభించక బాధపడుతూ దేవుణ్ణి నిందిస్తుండగా ఆ రోజుల్లో రాహుకాలంలో కూతురు పుట్టిందట. అసలే రోజులు బాగా లేవనుకుంటే ఈ రాహుకాలంలో కూతురు పుట్టిందేమిటని బెంగగా ఉన్నాడట. కానీ ఆ పిల్ల పుట్టిన వేళ తిరిగే రోగానికి మంచి ఛాన్సులు ఆరంభించాయట. ఆనక యమగండంలో ఓ కొడుకు పుట్టాడట. కొడుకు పుట్టాక నటుడు శివాజీగణేశన్ తన సినిమా ప్రతిదాంట్లోనూ జయగణేశన్‌ను సహాయ నటుడిగా ఎన్నుకోనారంభించాడట. ఇప్పుడు తనకని ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న

జయగనేశన తాను ఏ పని ప్రారంభించాల్సినా రాహు కాలంలోగానీ, యమ గండంలోగానీ ప్రారంభిస్తా డట.

[illegible] !

[illegible] 28 [illegible] ... [illegible] !! . . [illegible]

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం :

ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘం కీర్తిశేషులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డి పేర తమ ప్రధాన కార్యాలయమైన దేశోద్ధారక భవనంలో ఆధునిక సౌకర్యాలుగల ఆడిటోరియంను నెలకొల్పి పత్రికా రచనలో కురువృద్ధులైన వారిపట్ల గౌరవం ప్రదర్శించి ప్రజల మెప్పు పొందారు.

ఆడిటోరియంకు ఆర్థిక మంత్రి శ్రీ జి. రాజారాం జులై 20న ప్రారంభోత్సవం జరిపారు. పత్రికా రచయితలు విశ్వమైక దృష్టితో వార్తలు ప్రచురించాలని, నిర్మాణాత్మక విమర్శలు చేయాలని శ్రీ రాజారాం సలహా యిచ్చారు. శ్రీ ప్రతాపరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త అని, పూర్వపు నిజాం రాష్ట్రంలో ఆయన సంపాదకత్వంలో ఉన్న గోలకొండ పత్రిక ఒక్కటే జాతీయోద్యమ వార్తలు యథాతథంగా ప్రచురించేదని ఆయన అన్నారు. శ్రీసురవరం ప్రతాపరెడ్డి రెండవ కుమారుడు శ్రీ హరిశ్చంద్రారెడ్డి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ, తమ తండ్రి పేర ఆడిటోరియంను నెలకొల్పినందుకు పత్రికా రచయితల సంఘాన్ని అభినందించారు. నగరంలో తమ తండ్రికి తగిన స్మారకం ఏర్పాటు చేయదలిస్తే, తమ సేవ కూడా వుండగలదని ఆయన హామీ యిచ్చారు. శ్రీ హరిశ్చంద్రారెడ్డి ఆవిష్కరించిన ప్రత్యేకసంచిక తొలి ప్రతిని సుప్రసిద్ధ పాత్రికేయుడు శ్రీ తిరుమల రామచంద్ర స్వీకరించారు. తనకు ఆకస్మికంగా కలిగిన ఈ గౌరవానికి ఆయన కృతజ్ఞత తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పత్రికా రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. వరదాచార్యులు, ఆడిటోరియం నిర్మాణం ఉద్దేశాలను వివరిస్తూ, స్వర్గీయ దేశోద్ధారక నాగేశ్వరరావు పేర నిర్మించిన ప్రెస్ క్లబ్బుకు ఎనిమిది లక్షలు ఖర్చయిందని, రాష్ట్ర ప్రభుత్వం మూడులక్షలు సహాయం చేసిందని, అన్నారు. ఆడిటోరియం వల్ల కలిగే రాబడి ఆపన్నులయిన జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఆదుకొనడానికి ఒక నిధిని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అఖిలభారత పత్రికారచయితల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు ఆడిటోరియం స్థాపనోద్దేశాలను, దానికి జరిగిన కృషిని వివరించారు. ప్రారంభంలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామారావు స్వాగతం చెబుతూ, ఆడిటోరియం నిర్మాణంలో తోడ్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి, వివిధసంస్థలకు కృతజ్ఞత తెలిపారు. సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కపిల పార్థసారథి చివరన ధన్యవాదాలు సమర్పించారు. ఈ ఆడిటోరియంలో 200 మంది కూర్చోవచ్చు.

శ్రీ నార్ల గారి సలహా :

ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు జులై 16న ఉస్మానియా కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ కాలేజి దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఉన్న సందర్భంలో ప్రసంగిస్తూ, దేశం ఆర్థిక రంగంలో కొంత ముందంజ వేసినా, నైతిక మూల్యాలు కూలిపోయే విధానం వేగంతో పడిపోతున్నాయని, నైతిక మూల్యాలు ఉండవని హెచ్చరించారు. అధ్యాపకులు పత్రికా రచయితలు, న్యాయమూర్తులు రాజకీయాల ఒత్తిడికి లొంగరాదని ఆయన అన్నారు. అధ్యక్షత వహించిన డాక్టరు సి. నారాయణరెడ్డి తమ ప్రసంగంలో అధ్యాపకులు విద్యార్థులలో హేతువాద దృష్టిని కలిగించాలని కోరారు.

రోహిణి జైత్రయాత్రకు హర్షం :

భారత అంతరిక్ష శాస్త్రజ్ఞులు 35 కిలోల బరువుగల 'రోహిణి' అనే కృత్రిమ ఉపగ్రహాన్ని జులై 18 ఉదయం కృత్రిమ ఉపగ్రహ ప్రయోగ శకటం ఎస్. ఎల్. వి. 3తో భూమి కక్ష్యలోకి శ్రీహరికోటనుండి విజయవంతంగా ప్రయోగించారు భారత విజ్ఞానవేత్తల ఘన విజయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హర్షం ప్రకటిం

కలం మంట

గీకాతే గాని
అగ్గిపుల్లే కాదు,
కలమూ మండుతుంది-

వ్యత్యాసమల్లా
ప్రయోజనంలో
ఫలితంలో—
ఔను !

అగ్గిపుల్లమంట వత్తిని, పొడుకొత్తనో
కాల్చితే
'కలం మంట' మనసుల్ని వెలిగిస్తుంది;
అది తరగని వెలుగౌతుంది !

- ఖ్రమొద్దీన్


...రు. దీనితో భారతదేశం ఉపగ్రహ ప్రయోగశాల సరసన చేరి, ఆరవ స్థానం ఆక్రమించుకుందని ఆయన అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ధావన్‌ను ఆయన సహాయకులను అభినందిస్తూ ఆయన సందేశం పంపారు.


విద్యార్థులపై లాఠీ చార్జి:

రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా జులై 22న నగరంలోని అనేక విద్యా సంస్థల విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. కొందరు విద్యార్థులు సచివాలయం ముందు బైఠాయింపు సమ్మె చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు లాఠీ చార్జీ చేశారు. సచివాలయం ముందు పోలీసు బందోబస్తు బలంగా జరిగింది. నాంపల్లి నుంచి కోఠీ వరకు జరిగిన ఊరేగింపుకు విద్యార్థి నాయకులు శ్రీయుతులు సాజిద్‌పాషా, కె. జగన్మోహన్, టి. ఎస్. రవికుమార్, నిత్యానంద రావు, అబ్బాస్, ప్రమోద్ నాయకత్వం వహించారు. పి. డి. ఎస్. యు., ఆర్. ఎస్. యు. విద్యార్థుల కార్యాచరణ సంఘం నాయకత్వాన కోఠీ నుంచి ఆర్. టి. సి. క్రాస్ రోడ్స్ వరకు ఊరేగింపు జరిగిన పిదప, విద్యార్థి ప్రతినిధులు కొందరు ఆర్. టి. సి. జనరల్ మేనేజరు కార్యాలయానికి వెళ్ళి విజ్ఞాపనపత్రం అందజేశారు. బస్సు ఛార్జీలు పెంచాలని నిర్ణయించడం పట్ల అన్ని వర్గాలలోను నిరసన పెరుగుతోంది. ఈ విషయంలో ఆందోళన కొనసాగించడానికి అఖిలపక్ష సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జనతా, భారతీయ జనతా సి.పి.ఎం, సి.పి.ఐ. [ఎం.ఎల్.], ముస్లిమ్ లీగ్, లోక్‌దళ్, కాంగ్రెస్ [అర్స్] ప్రతినిధులు జులై 23న నిర్ణయించారు. సిబ్బంది వేతనాలు పెంచడం, పెట్రోలు ధర పెరుగుదల మొదలయిన వాటి ఖర్చు ఎనిమిది కోట్ల రూపాయలు మించనప్పుడు, ప్రయాణికుల వద్ద 20 కోట్లు అదనంగా వసూలు చేయవలసిన అవసరమేమిటని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖాధ్యక్షుడు శ్రీ సూర్య ప్రకాశరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్డు రవాణా సంస్థ నిర్వహణలో లోపాలు దర్యాప్తు చేయడానికి ఒక కమిషన్‌ను వేయాలని ఆయన సూచిస్తూ, ఛార్జీలు పెంచితే ఆందోళన తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉపశ్రుతి:

రాష్ట్ర నాయకత్వం మారడం ఎందుకండీ! చెప్పే నాయకుడు తాగి నిద్రపోయి మధ్యాహ్నం మేల్కొనే వాడయితే ఎట్లా? అన్నారొకరు. మేల్కొన్న తర్వాత సవ్యంగా పనిచేస్తే చాలు అని చలోక్తి విసిరారు మిత్రులు శ్రీ బి. బి. రామకృష్ణారావు [ఆంధ్ర ఎస్. జి. పో. సంఘం మాజీ నాయకులు]







ఉ త్త రా లు

(5 వ పేజీ తరువాయి)

కా ర్టూ న్స్

మా అభిమాన నటుడు అక్కినేని నాగేశ్వరరావు ముఖచిత్రం అత్యద్భుత ఆకర్షణీయంగా ఉంది. ముఖ్యంగా ఈ వారం, పత్రికలో చివరి పేజీ ఒక్క రంగతి పండరిగారి కార్టూను తప్పితే మిగతా కార్టూనులన్నీ యువ కార్టూనిస్టులవి ప్రచురించారు. ఇది హర్షించదగ్గ విషయం. కొత్తవారిని ప్రోత్సహిస్తున్న పత్రికా సంపాదకవర్గానికి నా కృతజ్ఞతాభి నందనలు. ఈ వారం ప్రచురించిన రెండు కథలు చాలా బాగున్నాయి. ధర్మపథం శీర్షిక సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారు బులుసు వెంకట రమణయ్యగారు. 'మనవడి కోసం' కథకు వేసిన బొమ్మ చాలా బాగుంది.

సి. వి. రామనాథరావు [మధిర]

ఆ క్ష రా లు

త్రివిక్రమ్ బాప్టిస్టు పుత్రుని సెగల పవిత్రమైన అగ్రజుని ముఖచిత్రంతో విడుదలైన ఈ వారం సంచికలో సిరిదాయక, విజ్ఞానదాయకమైన కథలు ప్రచురించినందుకు ఇవే నా ధన్యవాదాలు. సీరియల్స్ బహు చక్కగా ఉన్నాయి. బులుసుగారి ధర్మపథం చాలా బాగుంది. పేజీలు ఎక్కువగా ఉన్నా అవి బ్రౌన్ కలరులో ఉండడాన అంత నచ్చలేదు. అక్షరాలు కనపడడం కష్టంగా ఉంది.

చోడవరపు నాగేశ్వరరావు [సికింద్రాబాద్]

క థ లు

25—7—80 నాటి పత్రిక వారపత్రిక సీరియల్ మువ్వల మురళి ప్రారంభం సస్పెన్స్‌తో ఆకట్టుకుంది. కలువపువ్వులు, అటుగు పడిపోని దోవ కథలు ఆసక్తికరంగా ఉన్నాయి. రాను రాను పత్రికలో కార్టూన్ల సంఖ్య దిగజారిపోతున్నది.

వై. సోమసుందరరావు, [డోర్నకల్]

వ్యా సా లు

ఈవారం 18—7—80 శ్రీదేవి ముఖచిత్రంతో ఆంధ్రపత్రిక వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది. దేశ దేశాల్లో తెలుగువారిని గురించిన వ్యాసం మనమాకర్షించింది. ఇలాంటి విజ్ఞానాత్మకమైన వ్యాసాలు ప్రచురిస్తున్న సంపాదక వర్గం ఎంతైనా అభినందనీయులు!

ఎల్. వి. చంద్ర, సుధారాణి, కె. జి. హేమలత

ప్రఫుల్ల [ధర్మవరం]

ము ఖ చి త్రం


అట్టమీద బొమ్మలు వ్యాపార సరళిలో వుంటున్నవి. ఎప్పుడూ స్త్రీల బొమ్మలే కాకుండా పురుషుల బొమ్మలు కూడా వేస్తుండాలి. పత్రిక లోపల బాగానే ఉంటుంది గాని, కవర్ పేజీలు కూడా బాగుండాలి.

ఎస్. కిశోర్, శ్రీను, సతీష్‌కుమార్, మహాలక్ష్మి, వెంకటరత్నం [సత్తెనపల్లి]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



* "బెబ్బులి" లో కృష్ణంరాజు, జయమాలిని *


అమ్మో! మళ్ళీవచ్చాడమ్మా
వెన్నదొంగ
ER SHOP
Vijaya
విజయ
పాస్టురైజ్డ్ చేయబడిన
వెన్న
చూస్తే ఊరుకోరు!
భోజన సమయంలో వెన్న వాడేవారంతా ఇప్పుడు విజయ వెన్ననే మరీ మరీ కోరుకుంటున్నారు. ఇది పాస్ట్యురైజ్ చేయబడింది. రుచిలో సాటి లేనిది. కమ్మని వాసనగలది. ఆరోగ్య పద్ధతులలో ప్యాక్ చేయబడింది. చూచినంతనే నోరూరించే విజయ వెన్నను ఒకసారి రుచి చూడండి.
నోరూర్చే రుచులరాశి
తయారు చేయువారు:
గుంటూరుజిల్లా
పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం
లిమిటెడ్, వడ్లమూడి
Vijaya
PASTURISED
BUTTER
amc/apddc/80b